గురువారం 30, జూలై 2026

https://www.telugudesam.org

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## ఆర్ఈ హబ్‌గా రాయలసీమ

- లోకేష్ రెండేళ్ల నిరంతర కృషికి దక్కుతున్న ఫలితం

- 800 ఎండబ్ల్యు టాటా పవర్ ప్రాజెక్టులకు నేడు శంకుస్థాపన

5

# జగన్‌కు.. మళ్లీ ఛాలెంజ్!



- మైడియర్ జగన్ డిబేట్‌కి డేట్, టైమ్ ఫిక్స్ చెయ్
- నేను టెన్త్ తప్పిన బ్యాచ్ కాదు... స్టాన్ ఫోర్డ్ గ్రాడ్యుయేట్‌ని
- సీబీఐ విచారణ కోరుతున్న మీరు స్టే ఎందుకు తెచ్చుకున్నారు?
- ఆదోనిలో టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు లోకేష్ సవాల్
- సీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్ అని వ్యాఖ్య
- త్వరలో కర్నూలుకు హైకోర్టు బెంచ్ తెచ్చే బాధ్యత నాది
- ఆదోని కార్యకర్తల సమావేశంలో నారా లోకేష్ భరోసా

3

*సైకోకు టీచర్లంటే కోపం... అందుకే పారదర్శకంగా నిర్వహించిన మెగా డిఎస్సీపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. నేను టెన్త్ తప్పిన బ్యాచ్ కాదు, స్టాన్ ఫోర్డ్ గ్రాడ్యుయేట్‌ని. మైడియర్ జగన్.. మూడోసారి ఛాలెంజ్ చేస్తున్నా. టైమ్, డేట్ ఫిక్స్ చెయ్. మెగా డిఎస్సీపై చర్చకు నేను సిద్ధం, నువ్వు సిద్ధమా? అని తెలుగుదేశం జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ సవాల్ విసిరారు. ఆదోని నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశంలో నారా లోకేష్ మాట్లాడుతూ... "దొంగ సొమ్ముతో టీవీ, పేపర్లు పెట్టింది ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. గ్రూప్-1 పేపర్లు లీకేజీ, మద్యం కుంభకోణంపై కూడా చర్చిద్దాం. మొన్న నేను జగన్‌కు చాలెంజ్ చేస్తే చెంచాలు బయటకు వచ్చారు. సీబీఐ ఎంక్వయిరీ కావాలని అంటున్నారు. అంత ప్రేమవుంటే బాబాయి హత్యలో ఎందుకు స్టే తెచ్చుకున్నారు? అక్రమాస్తుల కేసులో విచారణకు హాజరుకాకుండా ఎందుకు వాయిదాలపై వాయిదాలు కోరుతున్నారు" అని వైఎస్ జగన్‌ను లోకేష్ నిలదీశారు.*



విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్‌ను ఆదోనిలో టీడీపీ శ్రేణులు ఘనంగా స్వాగతించారు. టీడీపీ ఇన్‌ఛార్జి మీనాక్షి నాయుడు, మారుతి నాయుడు నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలుకుతున్న దృశ్యం.

6

# ఏపీపై తైవాన్ ఆసక్తి

ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ల తయారీకి ఆసక్తి చూపుతోన్న కంపెనీలు

సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లతో తైవాన్ బృందం భేటీ

2



## సాక్ష్యాలు తారుమారు చేసిన వ్యక్తిని పరామర్శించి ఏం సందేశమిస్తారు?

*- జగన్ వైఖరిపై ముఖ్యమంత్రి అసహనం*

2

## పక్కాగా ఉద్యోగ భర్తీ నోటిఫికేషన్

- జాబ్ కేలండర్-2026 భాగంగా రెండో దశలో 3,168 ఉద్యోగాల భర్తీ
- సెప్టెంబర్ 15న నోటిఫికేషన్ విడుదల
- జాబ్ కేలండర్-2026పై సమీక్షలో మంత్రుల బృందం దిశానిర్దేశం

5



## పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలి

- ఉల్లంగిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవు
- వైసీపీ నేతలతో వేదికలు పంచుకోవద్దు
- అధినేత ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్

12




## సాయం చేసిన చేతుల్ని మరువకండి

*- వసనాడు జెడ్పీ విద్యార్థులతో నారా భువనేశ్వరి -*

7




లోపలి పేజీల్లో..

### కేంద్ర మంత్రులను కలిసిన కొల్లు

- కృష్ణా జిల్లా అభివృద్ధిపై మంత్రి వినతిపత్రాలు

- నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి

### భోగాపురం విమానాశ్రయ ప్రారంభానికి సర్వం సిద్ధం

- మూడు లక్షల మందితో విజయవంతమే లక్ష్యం

- విజయనగరంలో అభివృద్ధికి మరిన్ని నిధులు

- మంత్రులు నారాయణ, గొట్టిపాటి

### ఉత్తరాంధ్రను నాశనం చేసిన జగన్‌రెడ్డి

- భూములు దోచేశారు.. పరిశ్రమలు వెళ్లగొట్టారు

- ఆ ప్రాంతం గురించి మాట్లాడే అర్హత లేదు

- కూటమి ప్రభుత్వంలోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి: మంత్రి కొలుసు




# ఏపీలో ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ల తయారీ

- **ఆసక్తి చూపుతోన్న తైవాన్ కంపెనీలు**
- **సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లతో తైవాన్ బృందం భేటీ**



అమరావతి (చైతన్య రథం): ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు సహా అధునాత తయారీ, సాంకేతిక రంగాల్లో ఏపీతో భాగస్వామ్యాన్ని మరింత పెంచుకునే దిశగా తైవాన్ పారిశ్రామిక ప్రతినిధుల బృందం సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యింది. తైవాన్ కంపెనీలు, పరిశ్రమలకు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రితో వివిధ అంశాలపై చర్చలు జరిపింది. తైవాన్‌కు చెందిన డెల్టా ఎలక్ట్రానిక్స్, బెన్ క్యూ, సీబీటీసీ బ్యాంక్, డైమెర్కో, మాస్టర్ హిల్, నాన్ పావోరెసిన్స్, ఎవర్ క్లియర్ ఎన్విరానమెంటల్ ఇంజనీరింగ్, షెంగ్ హుయ్ టెక్, టెక్ టాప్ ఇంజనీరింగ్, కేఎస్ టెర్మినల్స్, శాండ్ సన్, జిలీ కనస్ట్రక్షన్స్ అండ్ ఇంజనీరింగ్, కపెల్లా స్టోర్స్‌వంటి అంతర్జాతీయస్థాయి దిగ్గజ సంస్థల కంపెనీల ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. ఏపీ అనుసరిస్తోన్న పారిశ్రామిక అనుకూల విధానాలు, ప్రపంచస్థాయి మౌలిక వసతులు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైలు, రోడ్డు మార్గాలవంటి పటిష్టమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్ సహా ఏపీలోని తయారీ రంగ ఎకోసిస్టమ్ గురించి సీఎం చంద్రబాబు తైవాన్ ప్రతినిధుల బృందానికి వివరించారు. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ఐటీ, అడ్వాన్స్ మాన్యుఫాక్చరింగ్ సహా ఎగుమతి ఆధారిత పరిశ్రమలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడిదారులకు విధానపరమైన స్థిరత్వం, వేగంగా అనుమతులు జారీ చేయటంతోపాటు పూర్తిస్థాయి ప్రోత్సాహాన్ని అందించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం స్పష్టం చేశారు. భారత్‌లో తమ దేశానికి చెందిన సంస్థలు ఇప్పటికే తయారీ రంగంలో కీలకంగా ఉన్నాయని తైవాన్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏపీలో తమ కార్యకలాపాలను విస్తరించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించారు. తయారీ రంగం, సాంకేతికత, పారిశ్రామికాభివృద్ధిలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని చర్చల సందర్భంగా ఏకగ్రీవంగా అంగీకారం కుదిరింది.

### ఐటీ మంత్రితో తైవాన్ బృందం చర్చలు

అనంతరం మంత్రి లోకేష్‌తో తైవాన్ ప్రతినిధుల బృందం ప్రత్యేకంగా భేటీ అయ్యింది. ఏపీలో మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్యాల కల్పన విద్యాపరమైన సహకారంపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. తైవాన్‌కు చెందిన మాన్యుఫ్యాక్చరింగ్, టెక్నాలజీ రంగాలలోని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా ఏపీకి చెందిన యువతకు తగిన నైపుణ్యం, టెక్నికల్ ట్రైనింగ్ సహా ఉన్నత విద్య భాగస్వామ్యాలపై తైవాన్ ప్రతినిధుల బృందంతో చర్చలు జరిగాయి. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ల తయారీ, ప్రిసిషన్ ఇంజనీరింగ్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్, హెల్త్‌కేర్, ఇతర హై-స్కిల్ రంగాలలో పరస్పర సహకారం అందించుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రపంచస్థాయి నైపుణ్య గ్రిడ్‌ను నిర్మించడంతోపాటు మాండరిన్ భాషలో శిక్షణ, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా సర్టిఫికేషన్, ఇంటర్న్‌షిప్‌లు, విద్యార్థి-ఫ్యాకల్టీ మార్పిడి కార్యక్రమాలు, సంయుక్త పరిశోధనలు, ఉద్యోగ-సన్నద్ధత కార్యక్రమాలపై కూడా చర్చలు జరిగాయి. తైవాన్-ఏపీ మధ్య సమావేశం కీలక మైలురాయిగా నిలవనుంది.

## సాక్ష్యాలు తారుమారు చేసిన వ్యక్తిని

# పరామర్శించి ఏం సందేశమిస్తారు?

*- జగన్ వైఖరిపై ముఖ్యమంత్రి అసహనం*




అమరావతి (చైతన్య రథం): వ్యవస్థల నిర్మాణం చేసేవాళ్లు చట్టాలకు లోబడి నడుచుకుంటారని.. గొడ్డలి పార్టీ నేతలకు వాటిపై గౌరవం లేదని సీఎం చంద్రబాబు అన్నారు. సచివాలయంలో అందుబాటులో ఉన్న నేతలో సీఎం సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. జైలులో ఉన్న వైకాపా నేత సీదిరి అప్పలరాజును పరామర్శించేందుకు ఆ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌రెడ్డి వెళున్న విషయాన్ని నేతలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. వ్యవస్థలను నాశనం చేయడాన్ని గొడ్డలి పార్టీ అధినేత లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. రోడ్డు ప్రమాదంలో గొర్రెల కాపరి చనిపోతే సాక్ష్యాలను తారుమారు చేసి మరొకరి జీవితాన్ని బలిచేద్దాం అనుకున్నవారిని జగన్ పరామర్శించి సమాజానికి ఏం సందేశం ఇస్తారని ప్రశ్నించారు.

“గతంలో కారు చక్రాల కింద వ్యక్తి నలిగిపోతే కనీసం ఆస్పత్రికి తీసుకెళ్దామనే మానవత్వం కూడా గొడ్డలి పార్టీ అధినేతకు లేదు. పుట్టినరోజులకు జంతు బలులతో రాక్షసానందం పొందే హింసా ప్రవృత్తి ఆ పార్టీది. నేరాల నియంత్రణకు 2014-19 మధ్య రాష్ట్రవ్యాప్తంగా 15వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. 2019-24 మధ్య నిర్వహణ లేక వాటన్నింటినీ నిర్వీర్యం చేశారు. కూటమి ప్రభుత్వం రాగానే వాటిని పునరుద్ధరించడంతో నేరస్థుల్ని సాక్ష్యాలతో సహా పట్టుకోగలుగుతున్నాం. రోడ్డు ప్రమాదంలో పాస్టర్ ప్రవీణ్ చనిపోతే హత్యగా చిత్రీకరించి బురదచల్లాలని చూశారు. సీసీటీవీ ఫుటేజ్‌లతో ఆధారాలు బయటపెట్టేసరికి తోక ముడిచారు. నేరప్రవృత్తి కలిగిన వారు తాము నేరం చేసి ఎదుటివారిపై రుద్దాలని చూస్తారు. అలాంటి వారంతా గొడ్డలి పార్టీలోనే ఉన్నారు. గంజాయి బ్యాచ్‌లను వెంటేసుకుని నేరస్థుల్ని పరామర్శించడమే గొడ్డలి పార్టీ పనిగా పెట్టుకుంది” అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# మాజీ ప్రధాని దేవెగౌడకు సీఎం చంద్రబాబు పరామర్శ

**దేవెగౌడ సతీమణి మృతిపై సీఎం విచారం**

**ఫోన్‌లో మాజీ ప్రధానితో మాట్లాడిన చంద్రబాబు**



*అమరావతి (చైతన్య రథం): మాజీ ప్రధాని హెచ్‌డి దేవెగౌడ సతీమణి చెన్నమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆయన్ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోనులో పరామర్శించారు. చెన్నమ్మ మృతిపట్ల సీఎం సంతాపం వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. చెన్నమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమె కుటుంబ సభ్యులు ఈ విషాదాన్ని తట్టుకుని మనోధైర్యంతో ఉండాలన్నారు. ఈ సందర్భంగా దేవెగౌడ సహా ఆయన కుటుంబంతో మూడు దశాబ్దాలుగా తనకున్న అనుబంధాన్ని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.*

# జగన్‌కు.. మళ్లీ ఛాలెంజ్!

- మైడియర్ జగన్ డిబేట్‌కి డేట్, టైమ్ ఫిక్స్ చెయ్
- నేను టెన్త్ తప్పిన బ్యాచ్ కాదు... స్టాన్ ఫోర్డ్ గ్రాడ్యుయేట్‌ని
- సీబీఐ విచారణ కోరుతున్న మీరు స్టే ఎందుకు తెచ్చుకున్నారు?
- ఆదోనిలో టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు లోకేష్ సవాల్
- సీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్ అని వ్యాఖ్య
- త్వరలో కర్నూలుకు హైకోర్టు బెంచ్ తెచ్చే బాధ్యత నాది
- ఆదోని కార్యకర్తల సమావేశంలో నారా లోకేష్ భరోసా





ఆదోని (చైతన్య రథం): సైకోకు టీచర్లంటే కోపం... అందుకే పారదర్శకంగా నిర్వహించిన మెగా డిఎస్సీపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. నేను టెన్త్ తప్పిన బ్యాచ్ కాదు, స్టాన్ ఫోర్డ్ గ్రాడ్యుయేట్‌ని. మైడియర్ జగన్.. మూడోసారి ఛాలెంజ్ చేస్తున్నా. టైమ్, డేట్ ఫిక్స్ చెయ్. మెగా డిఎస్సీపై చర్చకు నేను సిద్ధం, నువ్వు సిద్ధమా? అని తెలుగుదేశం జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు, విద్య, ఐటి మంత్రి నారా లోకేష్ సవాల్ విసిరారు. ఆదోని నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశంలో నారా లోకేష్ మాట్లాడుతూ... దొంగ సొమ్ముతో టీవీ, పేపర్లు పెట్టింది ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. గ్రూప్-1 పేపర్లు లీకేజీ, మద్యం కుంభకోణంపై కూడా చర్చిద్దాం. మొన్న నేను జగన్‌కు చాలెంజ్ చేస్తే చెంచాలు బయటకు వచ్చారు. సీబీఐ ఎంక్వయిరీ కావాలని అంటున్నారు. అంత ప్రేమవుంటే బాబాయి హత్యలో ఎందుకు స్టే తెచ్చుకున్నారు? అక్రమాస్తుల కేసులో విచారణకు హాజరుకాకుండా ఎందుకు వాయిదాలపై వాయిదాలు కోరుతున్నారని వైఎస్ జగన్‌ను లోకేష్ నిలదీశారు. డిఎస్సీ అంటే టీడీపీ, టీడీపీ అంటే డిఎస్సీ. 2 లక్షలమంది ఉపాధ్యాయులను నియమించిన ఘనత తెలుగుదేశానిది. 150రోజుల్లో 250 కేసులు వేసినా 16వేల టీచర్ పోస్టులను విజయవంతంగా భర్తీచేశాం. మెగా డిఎస్సీ ద్వారా ఎంపికైన 16వేలమందిని తీసేయాలని పిల్ వేశారు. అందులో అధికంగా నష్టపోయేది కర్నూలు జిల్లా యువతే. ఇదంతా ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంది" అని శ్రేణులకు లోకేష్ పిలుపునిచ్చారు.

### ఐదేళ్లు భోగాపురం ముఖం చూశారా?

"అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్కసారి కూడా జగన్ భోగాపురం వైపు తొంగి చూడలేదు. భోగాపురం ఎయిర్ పోర్టు పనులను నాడు గాలికొదిలేసిన జగన్.. ఇప్పుడు నేనే తెచ్చానని అంటున్నాడు. ప్రధాని ప్రారంభోత్సవానికి వస్తుంటే ఇప్పుడు నేనే తెచ్చానంటూ బయలుదేరాడు. లండన్ మందులు సరిగా పనిచేయనట్టుగా ఉంది. గొడ్డలి పార్టీ అధినేతకు క్రెడిట్ చోరీ డిజార్డర్ అనే జబ్బుంది. గూగుల్ మనం తెస్తే దావోస్‌లో కలిసి తెచ్చా అంటున్నాడు. అదే నిజమైతే ఐదేళ్లు ఏంచేశారు? ఆర్సెలర్ మిట్టల్ తెస్తే అది రాదు, పక్కరాష్ట్రానికి వెళ్లింది అంటాడు. తీరా వచ్చాక నేనే తెచ్చా అంటాడు. మరికొద్దిరోజులు పోతే ఆగస్టు 15రోజున మా తాత స్వాతంత్రం తెచ్చాడని కూడా అంటాడు. ఇది క్రెడిట్ చోరీ డిజార్డర్ జబ్బు లక్షణం. కష్టపడి పనిచేయడంతోపాటు చేసింది ప్రజలకు చెప్పడం కూడా ముఖ్యం. ప్రజలను చైతన్యవంతం చేసే బాధ్యత కార్యకర్తలు తీసుకోవాలి. మనకు తెలుగు యువత, తెలుగు మహిళ, తెలుగు విద్యార్థి, తెలుగురైతు, ఐటీడీపీ వంటి అనుబంధ విభాగాలున్నాయి. వైసీపీకి కూడా గొడ్డలి, విధ్వంసం, బూతుల విభాగాలున్నాయి. అక్కడ హిట్ అండ్ రన్, భార్యను వేధించే సైకోలు, ల్యాండ్ డాక్యుమెంట్ల ఫోర్జరీ, కిడ్నాప్ బ్యాచ్‌లున్నారు. రెండు పార్టీలకు మధ్య తేడాను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంది. గొడ్డలి పార్టీకి ఫేక్ ప్రచారం చేసే అద్భుతమైన విభాగం ఉంది. లేనిది ఉన్నట్లుగా ప్రచారం చేయడం వారికి వెన్నతో పెట్టిన విద్య. పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి" అని లోకేష్ దిశానిర్దేశం చేశారు.

### వారు ఫ్యాక్షన్ తెస్తే... మనం ఫైటర్ జెట్లు తెస్తున్నాం

"సైకో హయాంలో రాయలసీమలో గొడ్డలి రాజ్యమేలింది. అంతకుముందు సొంత బాబాయిని లేపేసి నెపం మనపై వేశారు. ఫలితంగా ఓటమి పాలయ్యాం. మన హయాంలో జొన్నగిరి గోల్డ్ పరిశ్రమ తెచ్చాం. వారి హయాంలో బ్రహ్మణి స్టీల్స్ కుంభకోణానికి పాల్పడ్డారు. ఇప్పుడు మళ్లీ కడప స్టీల్ ప్లాంట్ పనులను వేగంగా పరుగెత్తిస్తున్నాం. వారి హయాంలో సీమలో రక్తం పారిస్తే, మనం మిషన్ రాయలసీమ ద్వారా సస్యశ్యామలం చేస్తున్నాం. వారి హయాంలో ఫ్యాక్షన్ తెస్తే, మన హయాంలో ఫ్యాక్టరీలు, ఫైటర్ జెట్‌లు, రాయల్ ఎన్‌ఫీల్డ్ తెస్తున్నాం. రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్. రాయలసీమ ప్రజలు ఎక్కువగా బిందుసేద్యంపై ఆధారపడ్డారు. దీనిని గమనించి 90శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ ఇస్తే, సైకో హయాంలో సబ్సిడీలు రద్దుచేశారు. అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోతే ఆ కుటుంబాలను కనీసం పరామర్శించలేదు, నష్టపరిహారం అందించలేదు. అమర్ రాజా, జాకీలాంటి పరిశ్రమలను తరిమేశారు. ప్రజాప్రభుత్వం వచ్చాక ఇప్పుడు మళ్లీ పరిశ్రమలు వస్తున్నాయి. గతంలో జరిగిన విధ్వంసాన్ని, ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కారకర్తలపై ఉంది. డోర్ టు డోర్ కార్యక్రమానికి మెటీరియల్ ఇచ్చాం. ప్రతిరోజు 30 ఇళ్లకు వెళ్లండి. మనం చేసిన మంచి పనిని ప్రజలకు చెప్పండి. వాళ్లు అడిగింది రాసుకోండి. మైటీడీపీ యాప్ ద్వారా ప్రజలు ఏం చెప్పారో తెలియజేయండి" అని మంత్రి లోకేష్ సూచించారు.

### కర్నూలు జిల్లా ప్రజాభిమానం మరువలేను

"ఉమ్మడి కర్నూలు జిల్లాలో 14 నియోజకవర్గాల్లో 45 రోజులపాటు యువగళంలో భాగంగా పాదయాత్ర చేశా. ఆనాడు మీరు చూపిన ప్రేమ, అభిమానం ఇప్పటికీ గుర్తుంది. ఆనాడు పోలీసులు, రోప్ పార్టీ లేదు, నా వెనుక నిలబడింది పసుపు సైన్యమే. మేం ఈరోజు వేదికపైన కూర్చోవడానికి టీడీపీ కార్యకర్తల త్యాగమే కారణం. ఆనాడు ఇక్కడకు వచ్చినపుడు ఆదోని ప్రజలు పనుల కోసం పొరుగుజిల్లాలకు వెళ్తున్నారు. తాగు, సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేయాలని కోరారు. గత డిఎస్సీలో ఎంపికైన టీచర్లలో 3 వేలమందిని ఒక్క కర్నూలు జిల్లాకే కేటాయించాం. పరిశ్రమల్లో కూడా పెద్దపీట వేస్తున్నాం. కర్నూలు జిల్లాకు చెందిన టీజీ భరత్‌ను పరిశ్రమల మంత్రిని చేశాం. ఆయన ఆధ్వర్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా కర్నూలు జిల్లాకు పెద్దఎత్తున పరిశ్రమలు తెస్తున్నాం. టాటా సోలార్, డ్రోన్ సిటీ వంటివాటిని కర్నూలుకు తెచ్చాం" అని లోకేష్ పేర్కొన్నారు.

### కార్యకర్తే అధినేత...ఆచరణలో పాటిస్తున్నాం

"2025 మహానాడులో నా గుండెకు దగ్గరైన శాసనం కార్యకర్తే అధినేత. దానిని ఆచరణలో అమలు చేస్తున్నాం. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన చంద్రబాబు పక్కన సాధారణ కార్యకర్తలే కూర్చున్నారు. కేంద్ర, రాష్ట్రమంత్రులు వేదిక ముందు కూర్చున్నారు. అది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఇచ్చే గౌరవం. కార్యకర్త అధికారుల వద్దకు వెళ్లినపుడు సమస్య పరిష్కరించే బాధ్యత తీసుకోవాలని జోనల్ కోఆర్డినేటర్లకు ఆదేశాలిచ్చాం" అని లోకేష్ వివరించారు.

### ఆర్థిక ఇబ్బందులున్నా హామీలను నెరవేరుస్తున్నాం

"ఆర్థిక ఇబ్బందులున్నా పట్టుదలతో గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తున్నాం. సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల బండి. సంక్షేమం ఒక్కదానివల్లే రాష్ట్రం అభివృద్ధి చెందదు. గోతులు పూడ్చడానికి 2 వేలకోట్లు ఖర్చుచేశాం. చేసిన మంచి పనులు ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంది. పథకాలు ఇస్తున్నామని అహంకారంతో మాట్లాడితే ప్రజలు సహించరు. ప్రజలవద్దకు వెళ్లి, వారితో మమేకం కావాలి. మనం చేసిన సంక్షేమం, అభివృద్ధి తెలియజేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంది. దేశంలో మరే పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం. కార్యకర్తలకు ఇన్సూరెన్స్, 5 లక్షల ప్రమాద బీమా తెచ్చాం. కార్యకర్తల సంక్షేమం కోసం 160 కోట్లు ఖర్చుపెట్టిన ఏకైక పార్టీ తెలుగుదేశం. గత ప్రభుత్వంలో టిడిపి కేడర్‌పై పెట్టిన దొంగకేసులన్నీ పద్ధతిప్రకారం తీసేస్తున్నాం. నీరుచెట్టు, ఉపాధి హామీ బిల్లులు క్లియర్ చేశాం. ఎక్కడైనా మిస్ అయితే పార్టీ ఆఫీసుకు రండి, పరిష్కరించే బాధ్యత మేం తీసుకుంటాం.

(తరువాయి 4లో..)







# జగన్‌కు.. మళ్లీ ఛాలెంజ్!



(3వ పేజీ తరువాయి..)

కార్యకర్తల ఆరోగ్యం కాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీ తీసుకుంది" అని లోకేష్ ప్రకటించారు.

### రాష్ట్రం గాడిలో పడాలంటే మరో 3సార్లు కూటమి గెలవాలి

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. అందరం కలసికట్టుగా పనిచేయాలి. కనీసం మూడుసార్లు కూటమి ప్రభుత్వం గెలిస్తేనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలం. దీర్ఘకాలం ఒకేపార్టీ అధికారంలో ఉండటం వల్లే గుజరాత్, ఒరిస్సా అభివృద్ధి చెందాయి. గొడ్డలిపార్టీ ఎన్ని కుట్రలు పన్నినా కూటమి పార్టీలం కలిసే ముందుకు సాగుతాం. రాష్ట్రం కోసం ప్రధాని మోదీ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ అహర్నిశలు శ్రమిస్తున్నారు. యువగళం పాదయాత్ర సమయంలో ఈ ప్రాంత న్యాయవాదులు నన్ను కలిసి కర్నూలుకు హైకోర్టు కావాలని కోరారు. ఆచరణ సాధ్యం కాని హామీని ఇవ్వనని చెప్పా. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చా. రాబోయే రోజుల్లో హైకోర్టు బెంచ్ తెచ్చే బాధ్యత నేను తీసుకుంటా" అని లోకేష్ తన హామీ పునరుద్ఘాటించారు.

### కష్టపడి పనిచేసేవారిని వెదికి మరీ పదవులిస్తాం

"తెలుగుదేశం పార్టీ ఒక పెద్ద కుటుంబం. కుటుంబం అన్నాక సమస్యలుంటాయి. నాలుగుగోడల మధ్య పరిష్కరించుకోవాలి. ఇప్పుడు 'నా తెలుగుదేశం –నా బాధ్యత కార్యక్రమం' చేపట్టాం. నాయకులంతా బూత్ నుంచి రాష్ట్రస్థాయి వరకు సమస్యలు పరిష్కరించే బాధ్యత తీసుకోవాలి. వ్యవస్థను పనిచేయించే బాధ్యత మేం తీసుకుంటాం. మీ స్థాయిలో కాకపోతే పైస్థాయి నాయకుల దృష్టికి తీసుకెళ్లండి. ఏ పనిని మేం వదలిపెట్టడం లేదు. మై టీడీపీలో వివరాలు పొందుపర్చాలని చెప్పాం. ప్రతి ఫీడ్ బ్యాక్ సీరియస్‌గా తీసుకుంటున్నా. పాదయాత్రలో కార్యకర్తలు పనిచేసేవారిని గుర్తించాలని అడిగారు. నామినేటెడ్ పదవులు కార్యకర్తలను వెదుక్కుంటూ వెళ్లి ఇచ్చాం. మీరు చేసిన ప్రతి కార్యక్రమం మై టీడీపీ ద్వారా తెలియజేయండి. డోర్ టు డోర్ ద్వారా ఏ బూత్‌లో ఎవరిని కలిశారో వివరాలు తెలుస్తాయి. పట్టుదల, క్రమశిక్షణతో పనిచేస్తే వెదుక్కుంటూ వచ్చి పదవులిస్తాం" అని లోకేష్ పేర్కొన్నారు.

### ఆదోనికి త్వరలో మైనారిటీ రెసిడెన్షియల్ స్కూలు

"నియోజకవర్గ ఇన్చార్జి మీనాక్షి నాయుడు చాలా కోరికలు కోరారు. నా శాఖకు సంబంధించిన మైనారిటీ రెసిడెన్షియల్ స్కూలు, ఐటిఐ మంజూరుకు కృషి చేస్తాను. ఉర్దూ జూనియర్ కళాశాలను కోరారు. రాబోయే డిఎస్సీలో ఉర్దూ టీచర్ రిక్రూట్‌మెంట్ చేస్తున్నాం. త్వరలో ప్రారంభించే బాధ్యత తీసుకుంటాం. ఆదోనికి పరిశ్రమలు తెచ్చే బాధ్యత తీసుకుంటాం. ఇప్పుడు నేను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను. పనిచేసే వారిని ప్రోత్సహిస్తా. పనిచేయనివారిని దండం పెట్టి మార్చేస్తా. మన జాతీయ నాయుకుడికి ఉన్న జాలి, మొహమానం నాకుండదు. మనసులో ఉన్నదే చెబుతా. అధికారంలో ఉన్నపుడు ప్రతిపక్షంలో ఉన్నట్టే పనిచేయాలి. కలసికట్టుగా పనిచేసి పార్టీని బలోపేతం చేసుకుందాం" అని లోకేష్ పిలుపునిచ్చారు. సమావేశంలో భారీ పరిశ్రమల మంత్రి టీజీ భరత్, నియోజకవర్గ ఇన్చార్జి మీనాక్షి నాయుడు, కర్నూలు పార్లమెంటు అధ్యక్షురాలు గుడిసె కిష్టమ్మ, నియోజకవర్గ పరిశీలకులు కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.













# పక్కాగా ఉద్యోగ భర్తీ నోటిఫికేషన్

- **జాబ్ కేలండర్-2026 భాగంగా రెండో దశలో 3,168 ఉద్యోగాల భర్తీ**
- **సెప్టెంబర్ 15న నోటిఫికేషన్ విడుదల**
- **జాబ్ కేలండర్-2026పై సమీక్షలో మంత్రుల బృందం దిశానిర్దేశం**



ఉండవల్లి (చైతన్య రథం): ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ నోటిఫికేషన్ విడుదలకు చర్యలు తీసుకోవాలని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. జాబ్ కేలండర్-2026పై మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఉద్యోగాల కల్పనకు ఏర్పాటైన మంత్రుల బృందం ఉండవల్లి నివాసంలో సమీక్ష నిర్వహించింది. సమావేశానికి మంత్రులు ఆన్ లైన్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ శాఖల్లో భర్తీ చేయాల్సిన పోస్టుల గురించి అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జాబ్ కేలండర్-26లో విడుదల చేసిన 10,060 ఉద్యోగాలను నాలుగు దశల్లో భర్తీ చేయనున్నారు. ఇప్పటికే మొదటి దశ కింద వివిధ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 1,523 అధ్యాపక పోస్టుల భర్తీకి ఈ ఏడాది మే 15న నోటిఫికేషన్ విడుదల చేశారు. రెండో దశ కింద 3,168 పోస్టుల భర్తీకి ఆగష్టు 15 నోటిఫికేషన్ విడుదల చేయాలని మొదట నిర్ణయించినప్పటికీ.. రాష్ట్రపతి ఉత్తర్వుల అమలులో వివిధ సాంకేతిక కారణాలు, ఉద్యోగ సంఘాల వినతి మేరకు జాప్యం జరిగింది. దీంతో సెప్టెంబర్ 15న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.

**అక్టోబర్ 15న 3, 4 దశల నోటిఫికేషన్**

జాబ్ కేలండర్‌లో భాగంగా ఒకేసారి మూడు, నాలుగు దశల్లో ఉద్యోగాల భర్తీకి అక్టోబర్ 15న నోటిఫికేషన్ విడుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. మూడో దశలో 2,388, నాలుగో దశలో 2,981 పోస్టులను భర్తీ చేయనున్నారు. వివిధ విభాగాల్లోని ఖాళీలను డిపార్ట్‌మెంట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని భర్తీ చేయాలని సీఎం నిర్దేశించారని, ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. రెండో దశలోని 2,388 ఉద్యోగాల్లో 2,225 పోస్టులు హోంశాఖలో భర్తీ చేయనున్నారు. గ్రూప్-1లో ఇప్పటికే సూచించిన ఉద్యోగాలకంటే మరికొన్ని ఉద్యోగాలు పెంచాల్సిన ఆవశ్యకత ఉందని మంత్రుల బృందం అభిప్రాయపడింది. మొత్తంగా 10,060 పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా సకాలంలో పోస్టులు భర్తీ చేసి ప్రతి ఏడాది జాబ్ కేలండర్ విడుదల చేయాలని ఆదేశించారు. జాబ్ కేలండర్-2026 పూర్తి ఖాళీల వివరాలను 6న జరిగే కేబినెట్ ముందు ప్రవేశపెట్టనున్నారు. సమావేశంలో మంత్రులు వంగలపూడి అనిత, పి నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, కందుల దుర్గేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి సాయిప్రసాద్, సాధారణ పరిపాలనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్, స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ రాజీవ్ కుమార్ మీనా, ఆర్థికశాఖ కార్యదర్శి వి వినయ్ చంద్, ఏపీపీఎస్సీ కార్యదర్శి పి రవిసుభాష్, ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి గౌతమ్ అల్లాడ పాల్గొన్నారు.

# ఆర్ఈ హబ్‌గా రాయలసీమ

- **లోకేష్ రెండేళ్ల నిరంతర కృషికి దక్కుతున్న ఫలితం**
- **800 ఎండబ్ల్యు టాటా పవర్ ప్రాజెక్టులకు నేడు శంకుస్థాపన**
- **భారీ పరిశ్రమల విద్యుత్ అవసరాలు తీర్చడమే లక్ష్యం**



అమరావతి (చైతన్య రథం): జాతీయ పునరుత్పాదక ఇంధన లక్ష్యంలో భాగంగా ఏపీని రెన్యువబుల్ ఎనర్జీ కేంద్రంగా మార్చేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోంది. ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ -2024ని ప్రకటించి, అందుకు అనుగుణంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా రాయలసీమను రెన్యూవబుల్ ఎనర్జీ హబ్‌గా మార్చేందుకు గత రెండేళ్లుగా విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ చేస్తోన్న కృషి సత్ఫలితాలనిస్తోంది. ఇప్పటికే రాయలసీమలో రెన్యూపవర్, ఎస్ఏఈఎల్ మెగా సోలార్ వంటి భారీ ప్రాజెక్టులను ప్రారంభించిన మంత్రి లోకేష్... నేడు మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు భూమిపూజ చేయబోతున్నారు. టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ ఆధ్వర్యాన రూ.5,350కోట్లతో అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఏర్పాటు చేయబోయే 800 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు పత్తికొండలో మంత్రి లోకేష్ శంకుస్థాపన చేస్తారు.

టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ (టీపీఆర్ఈఎల్) ఆంధ్రప్రదేశ్‌లో రెండు పెద్ద పునరుత్పాదక (రెన్యూవబుల్) ప్రాజెక్టులను అభివృద్ధి చేయబోతోంది. వీటి మొత్తం సామర్థ్యం 800 మెగావాట్లు. ఇందులో 400 ఎండబ్ల్యు విండ్ (కనేకల్లు, అనంతపురం), 400 ఎండబ్ల్యు సౌరశక్తి (పత్తికొండ, కర్నూలు) ప్రాజెక్టులున్నాయి. రాష్ట్రానికి పెద్దఎత్తున వస్తున్న భారీ పరిశ్రమలకు అవసరమైన పునరుత్పాదక ఇంధన అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రంలో యుటిలిటీలు, డిస్కమ్స్, వాణిజ్య-పరిశ్రమలు (సీ అండ్ ఐ), ఇతర విభాగాలకు అధిక-నాణ్యత గల రెన్యూవబుల్ ఎనర్జీ డిమాండ్‌ను తీర్చేందుకు ఈ ప్రాజెక్టులు ఉపకరిస్తాయి. కర్నూలు జిల్లా పత్తికొండలో 2,700 ఎకరాల్లో రూ. 2,250కోట్లతో సోలార్, అనంతపురం జిల్లా కనేకల్లులో 760 ఎకరాల్లో రూ. 3,500కోట్లతో విండ్ ప్రాజెక్టులను టాటా పవర్ ఎనర్జీ సంస్థ అభివృద్ధి చేయబోతోంది. ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణ దశలో సుమారు 4వేలమందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

ఈ ప్రాజెక్టు అనంతపురం 2, కర్నూల్-4 సీటీయుఐఎల్ సబ్‌స్టేషన్‌లలో 800 ఎండబ్ల్యు ఇంటర్-స్టేట్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ (ఐఎస్‌టీఎస్) కనెక్టివిటీని సాధించింది. దీంతో జాతీయ ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ ద్వారా పునరుత్పాదక విద్యుత్ సమర్థవంతమైన ఎవాక్యుయేషన్ సాధ్యమవుతుంది. 1100కి పైగా వ్యవసాయ కుటుంబాలకు ప్రయోజనం కలిగించడమేగాక దీర్ఘకాలిక ఆర్థిక భద్రత, స్థిర ఆదాయాన్ని కల్పిస్తుంది. అనంతపురం జిల్లా కనేకల్లు విండ్ ప్రాజెక్టును సుజలాన్ సంస్థ సాంకేతిక సహకారంతో టాటాపవర్ రెన్యూవబుల్ ఎనర్జీ అభివృద్ధి చేయనుంది. రాష్ట్రంలో 160 గిగావాట్ల క్లీన్ ఎనర్జీ సాధించాలన్న కృతనిశ్చయంతో ఉన్న ప్రభుత్వ ఆశయానికి టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టు ఊతమివ్వనుంది.

## 3 రోజులు.. 6.2 లక్షల ఇళ్లు

**ఇంటింటికి తెలుగుదేశం మూడో రోజూ విజయవంతం**

**గడపగడపనా టీడీపీ శ్రేణుల అభివృద్ధి ప్రచారం**

**సాంకేతిక పరిజ్ఞానంతో కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న యువనేత**

అమరావతి (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "ఇంటింటికి తెలుగుదేశం-2026" కార్యక్రమం మూడోరోజూ రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగింది. పెద్దఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొని, ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ, రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మూడో రోజు రాష్ట్రవ్యాప్తంగా 2.6 లక్షల ఇళ్లను సందర్శించగా మొత్తం మూడు రోజుల్లో 6.2 లక్షల ఇళ్లను టీడీపీ శ్రేణులు సందర్శించారు. మూడు రోజుల్లో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, రైతు సంక్షేమం తదితర రంగాల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. మూడో రోజు రాష్ట్రంలోని 98.5 శాతం క్లస్టర్లు, అన్ని మండలాల్లో, 81.6 శాతం యూనిట్లలో ఈ కార్యక్రమాన్ని టీడీపీ శ్రేణులు విజయవంతంగా నిర్వహించారు. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తూ అత్యధిక స్థాయిలో ఇంటింటి సందర్శనలు నమోదయ్యాయి. నియోజకవర్గాల వారీగా కార్యక్రమ పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ నారా లోకేష్ గారు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

**కుప్పంలో మూడో రోజూ భువనమ్మ పర్యటన**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి మూడో రోజూ కుప్పంలో నిర్వహించిన "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో పాల్గొన్నారు. వసనాడు, వేపూరు గ్రామాల్లో మహిళలతో ప్రత్యేకంగా సమావేశమై సమస్యలను తెలుసుకున్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత సాధికారత సాధించేలా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించడంతోపాటు, మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వివరించారు.



చైతన్యరథం



# లోకేష్‌కు ఘనస్వాగతం



ఆదోని (చైతన్య రథం): కర్నూలులో గురువారం పర్యటించనున్న నేపథ్యంలో బుధవారమే కర్నూలుకు చేరుకున్న విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్‌ను ఆదోనిలో టీడీపీ శ్రేణులు ఘనంగా స్వాగతించారు. ఆదోని టీడీపీ ఇన్‌ఛార్జి మీనాక్షి నాయుడు, మారుతి నాయుడు నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. యువనేత లోకేష్‌కు స్వాగతం పలికిన వారిలో మంత్రి టీజీ వెంకటేష్, ఎమ్మెల్యేలు పార్థసారధి, జయనాగేశ్వర రెడ్డి, దస్తగిరి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ, ఆలూరు ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి, తిక్కారెడ్డి, రజక కార్పోరేషన్ ఛైర్మన్ సావిత్రి, బోయ కార్పోరేషన్ డైరెక్టర్ మురళీ బోయ, బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, జనసేన జిల్లా ప్రెసిడెంట్ సురేష్, ఆదోని ఇన్‌ఛార్జి మల్లప్ప, మంత్రాలయం ఇన్‌ఛార్జి రాఘవేంద్ర, మాజీ ఎంపీ సంజీవ్ కుమార్, బోజమ్మ, ఇతర కూటమి నేతలు, కార్యకర్తలు ఉన్నారు. బుధవారం రాత్రికి ఆదోనిలోనే బస చేయనున్న లోకేష్.. గురువారం పత్తికొండ సమీపంలోని హోసూరువద్ద టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ ఆధ్వర్యాన 800 మెగావాట్ల విండ్, సోలార్ ప్రాజెక్టులకు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరవుతారు.



















# తెలుగుదేశమే.. నా కుటుంబం

- **కార్యకర్తలకు ఎప్పటికీ రుణపతి ఉంటాం..**
- **ఎత్తిన జెండాను దించకుండా పనిచేసేది మీరే**
- **కుప్పం పర్యటనలో నారా భువనేశ్వరి భావోద్వేగం**

కుప్పం (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీయే తన కుటుంబమని, కార్యకర్తలకు నారా కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుందని ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి భావోద్వేగంతో ప్రకటించారు. కుప్పం పర్యటనలో భాగంగా వేపూరు గ్రామ మహిళలతో భువనమ్మ ముఖాముఖి మాట్లాడారు. "తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం. ఎత్తిన జెండా దించకుండా పని చేసేది టీడీపీ శ్రేణులే. టీడీపీ కార్యకర్తలకు మా కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుంది. గత ప్రభుత్వం చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేస్తే మహిళలు బయటకొచ్చి నిరసన తెలిపారు. నేను నిజం గెలవాలి యాత్ర చేసినప్పుడు కార్యకర్తలు నాకు ధైర్యాన్నిచ్చి ముందుకు నడిపారు. తన కుటుంబమైన కార్యకర్తలకు ప్రమాద బీమా తీసుకొచ్చిన ఘనత లోకేష్‌దే. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ప్రభుత్వ ఖజానాలో ఒక్క రూపాయి కూడా మిగల్చకుండా ఖాళీ చేసి వెళ్లారు గత పాలకులు. అయినా ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసింది. అన్న క్యాంటీన్ల ద్వారా పేదల ఆకలి తీరుస్తోంది. వేపూరు పంచాయతీలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.52 లక్షలు, 15 గోకులం షెడ్లు నిర్మించడంతోపాటు, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద 150 ఇళ్లు మంజూరయ్యాయి. ఎన్టీఆర్ సుజల స్రవంతి కింద వాటర్ ట్యాంక్‌లు, జడ్పీ స్కూల్లో భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. గ్రామంలో 700 మందికి తల్లికి వందనం, 527 మందికి పింఛను అందుతోంది. రాములవారి ఆలయ నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరయ్యాయి. గత ప్రభుత్వంలో హిందూ దేవాలయాలపై జరిగిన దాడులను విస్మరించకూడదు. అన్ని మతాలను సమానంగా గౌరవించే కూటమి ప్రభుత్వాన్ని సంరక్షించుకోవాలి" అని భువనేశ్వరి పిలుపునిచ్చారు.







# సాయం చేసిన చేతుల్ని మరువకండి

- **వసనాడు జెడ్పీ విద్యార్థులతో నారా భువనేశ్వరి**
- **గంగమ్మ ఆలయంలో పూజలు నిర్వహణ**
- **3వ రోజూ కుప్పంలో విస్తృతంగా పర్యటన**





కుప్పం (చైతన్య రథం): సాయం చేసిన చేతుల్ని ఎప్పటికీ మరువకూడదని ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి విద్యార్థి లోకానికి సూచించారు. కుప్పంలో 3వ రోజు పర్యటనలో భాగంగా వసనాడులో గంగమ్మ ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించిన భువనేశ్వరి.. వసనాడు జెడ్పీ స్కూలులో విద్యార్థులను కలిసి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. "జీవితంలో సాయం చేసిన వారిని విద్యార్థులు ఎప్పటికీ మర్చిపోకూడదు" అని పిలుపునిచ్చారు. "చెట్లు నాటడం విద్యార్థులు అలవాటు చేసుకోవాలి. ఇవాళ నాటిన చెట్టు రేపు వృక్షమై పదిమందికీ నీడనిస్తుంది. అలాగే, గురువులను గౌరవించాలి. వారిని హేళన చేయకూడదు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారనే విషయాన్ని మరువకండి. నా జీవితంలో స్ఫూర్తినిచ్చిన వ్యక్తులు నా తల్లి... నా భర్తే. మా నాన్న సినిమా షూటింగులతో బిజీగా ఉండటంతో అమ్మే మా బాధ్యత చూసుకునేవారు. చంద్రబాబు ఇచ్చిన ప్రోత్సాహం వల్లే హెరిటేజ్ బాధ్యతలు తీసుకుని ధైర్యంగా ముందడుగు వేశాను. చదువుకునే రోజుల్లో నాకు ఇంగ్లీష్, సోషల్ ఇష్టమైన సబ్జెక్టులు. అన్ని సబ్జెక్టులకు ప్రాధాన్యత ఇస్తూనే.. ఇష్టమైన సబ్జెక్టులపై ఎక్కువ ఫోకస్ పెట్టండి. దూసుకొస్తున్న అత్యాధునిక టెక్నాలజీ ఏఐని అవసరం మేరకే ఉపయోగించుకోవాలి" అని విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తూ.. పాఠశాలకు కావాల్సిన టాయిలెట్ సౌకర్యం, ఆర్‌వో ప్లాంట్, మరికొంత స్థలంసహా పలు సౌకర్యాలకు నా వంతు సాయం అందిస్తానని భువనేశ్వరి హామీ ఇచ్చారు.



# విద్యా సంస్కరణలపై కూటమి ప్రత్యేక దృష్టి

## అందులో భాగమే ప్రభుత్వ పాఠశాలలకు క్రేజ్: భువనేశ్వరి

కుప్పం (చైతన్య రథం): విద్యారంగంలో సంస్కరణపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారని, ప్రభత్వ పాఠశాలల పట్ల విపరీతమైన ఆదరణ పెరగడానికి విద్యా మంత్రి నారా లోకేష్ కృషి ఫలితమేనని సీఎం సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. కుప్పం పర్యటనలో భాగంగా గరిగచ్చినపల్లి గ్రామంలోని జడ్పీ హైస్కూల్ విద్యార్థులతో నారా భువనేశ్వరి సమావేశమై.. విద్యార్థులలో చైతన్యం నింపారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ... "విద్యారంగంలో సంస్కరణలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకదృష్టి పెట్టారు. విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా అనేక పథకాలను అమలు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి ఫలితాలు రావడానికి ఇదొక కారణం. దీనికితోడు విద్యా మంత్రి నారా లోకేష్ చూపుతున్న చొరవ, కృషి ఫలితమూ ఉంది. ప్రైవేటు నుంచి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు రావడం శుభ పరిణామం. ఆసక్తి ఉన్న రంగంలో విద్యార్థులు ప్రతిభ కనబరచాలి. సమయం వృథా చేయకూడదు. క్రమశిక్షణతో మెలగాలి. తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకుని ఉన్నతంగా చదువుకోవాలి" అని భువనేశ్వరి విద్యార్థులకు పిలుపునిచ్చారు.







కుప్పం మండలం పెద్ద బంగారునతం సమీపంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హార్టికల్చర్ హబ్‌ను బుధవారం సందర్శించిన నారా భువనేశ్వరి. మొక్కల పెంపకంపై మహిళా రైతులనుంచి తెలుసుకున్న భువనేశ్వరి.. హార్టికల్చర్ హబ్ ఆవరణలో మొక్కలు నాటారు.











కుప్పం మండలం బాబునగర్‌లోని దశమేశ్వరి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న నారా భువనేశ్వరి. ఆలయ నిర్మాణానికి భూమిని విరాళంగా ఇచ్చిన బాబునగర్ గ్రామ సర్పంచ్ కృష్ణమూర్తిని అభినందించిన భువనేశ్వరి.

చైతన్యరథం

# కేంద్ర మంత్రులను కలిసిన మంత్రి కొల్లు రవీంద్ర

- కృష్ణా జిల్లా అభివృద్ధిపై వినతిపత్రాలు
- నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి



న్యూఢిల్లీ: కృష్ణా జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర రెండు రోజుల పాటు ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. కృష్ణా జిల్లా చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడంతో పాటుగా.. భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించేలా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు కావాలని విన్నవించారు. మచిలీపట్నం-బంటుమిల్లి మధ్య 20 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి అవసరమైన పరిపాలనా అనుమతులు మంజూ రు చేయాలని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి వినతిపత్రం అందించారు. రోడ్డు నిర్మాణంతో మచిలీపట్నం పోర్టు, మంగినపూడి బీచ్‌కు రోడ్డు కనెక్టివిటీ పెరుగుతుంది. ఈ ప్రాంతంలో పర్యాటకం, పారిశ్రామిక అభివృద్ధి వేగవంతం అవు తాయి. ప్రధానంగా మచిలీపట్నం పోర్టు అనుసంధానంగా వచ్చే ఇండస్ట్రియల్ కారిడార్స్, లాజిస్టిక్స్ పార్క్స్, ఎంఎస్ఎంఈ క్లస్టర్స్ కు సానుకూల వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నారు.

### మైనింగ్ రంగం బలోపేతానికి సహకరించండి

రాష్ట్రంలో అపారమైన ఖనిజ వనరులు, క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మినరల్స్ అందుబాటులో ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా దేశ మైనింగ్ అవసరాలు తీర్చేలా రాష్ట్ర మైనింగ్ రంగాన్ని బలోపేతం చేసేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డిని కలిసి విన్నవించారు. రాష్ట్రంలో క్రిటికల్ మినరల్స్ ప్రాసెసింగ్ పార్క్ ఏర్పాటు, ఆంధ్రా యూనివర్సిటీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ కెమికల్ ఇంజనీరింగ్ ఏర్పాటు, ఏపీ రేర్ ఎర్త్ కారిడార్ అభివృద్ధిపై వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో కీలక మైన ఖనిజాలు, స్ట్రాటజిక్ మినరల్స్‌కు ప్రపంచ స్థాయి వేల్యూ యాడెడ్ పరిశ్రమ ఏర్పాటు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ కెమికల్ ఇంజనీరింగ్ ఏర్పాటు ద్వారా సాంకేతిక నైపుణ్యం కలిగిన మానవ వనరుల అభివృద్ధికి కేంద్రం సహకరించాలని కోరారు.

### క్రీడా సదుపాయాలు మెరుగుపరచండి

కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో క్రీడా సదుపాయాలు మెరుగు పర్చాలని, ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి ఖేలో ఇండియా నుంచి ఆర్థిక తోడ్పాటు అందించా లని కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల శాఖ సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సేని కలిసి వినతిపత్రం అందజేశారు. మచిలీ పట్నంలోని గో సంఘం వద్ద రూ.17 కోట్ల వ్యయంతో ఇండోర్ స్టేడియం, రూ.9 కోట్ల వ్యయంతో స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి ఖేలో ఇండియా ద్వారా సహకరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో మచిలీపట్నంలో జిల్లా, రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌ల నిర్వహణకు అవకాశాలు మెరుగు పడతాయని, కృష్ణా జిల్లాను క్రీడల కేంద్రంగా మలచేందుకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు.

### పర్యాటకాభివృద్ధిపై వినతిపత్రం

మచిలీపట్నంలో పర్యాటక అభివృద్ధికి అపారమైన అవకాశా లున్నాయని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ని కలిసి వినతి పత్రం అందించారు. స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద రూ.120 కోట్ల ఆర్థిక సాయం అందించాలని, తద్వారా పీపీపీ పద్ధతిలో రూ.643కోట్లు పెట్టుబడులు సిద్ధంగా ఉన్నాయని ప్రతిపాదించారు. మచిలీపట్నం తీరప్రాంతంలోని మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్రం దృష్టి సారించాలని కేంద్ర జల్ శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్‌భూషణ్ చౌదరిని కలిసి విన్నవించారు. కృష్ణా నది సముద్రంలో కలిసే ప్రాంతంలో తాగునీటి సమస్యలను వివరించారు. తీర ప్రాంతంలో మంచినీటి సరఫరా నిరంతరం అందేలా చూడాలని, మత్స్యకా రుల జీవనోపాధిని కాపాడటానికి తోడ్పాటు అందించాలని విన్నవించారు.

### విదేశాంగ సహాయమంత్రికి వినతి

కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గరీటాను కలిసి రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి కూలంకషంగా చర్చించారు. బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్‌తో సమావేశమై కోస్టల్ హైవే ప్రాజెక్ట్, ఆంధ్రప్రదేశ్ తీరప్రాంత రూపురేఖలను మార్చడంలో ప్రాముఖ్యతపై చర్చించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు పర్యాటకరంగం బలోపేతమవుతుందని తెలిపారు. మత్స్య పరిశ్ర మకు ప్రోత్సాహం లభిస్తుందని, బందరు పోర్టు ద్వారా వ్యాపారం విస్తరిస్తుందని వివరించారు.






# ఏపీలో హాకీ, ఫుట్‌బాల్ స్టేడియాలు

## కేంద్రమంత్రికి మంత్రి మండిపల్లి లేఖ



అమరావతి(చైతన్యరథం): ఢిల్లీలో కేంద్ర యువజన, క్రీడల శాఖ సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సేతో మంత్రి మండిపల్లి రాంప్ర సాద్ రెడ్డి భేటీ అయ్యారు. రాయచోటిలో రూ.25 కోట్లతో అంతర్జాతీయ క్రీడా సముదాయం ఏర్పాటు చేయాలని కోరారు. 24.90 ఎకరాల్లో హాకీ, ఫుట్‌బాల్ క్రీడా మైదానాల ఏర్పాటుకు కేంద్ర సహకారం కోరారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో అంతర్జాతీయ ప్రమాణాలతో హాకీ మైదానం, ఫుట్‌బాల్ మైదానం, ఫ్లడ్‌లైట్లు, ప్రేక్షకుల గ్యాలరీతో కూడిన అత్యాధునిక క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని విజ్ఞప్తిచేశారు. ఈ మేరకు కేంద్ర మంత్రికి లేఖ కూడా రాశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో పూర్తిస్థాయి అంతర్జాతీయ ప్రమాణాల ఫుట్‌బాల్ మైదానం లేదని పేర్కొన్నారు. రాయచోటిలో ఇందు కోసం 24.90 ఎకరాల భూమి అందుబాటులో ఉందని, సుమారు రూ.25 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టవచ్చని వివరించారు. రాయచోటి, పరిసర ప్రాంతాల్లో ఫుట్‌బాల్, హాకీ క్రీడల్లో విశేష ప్రతిభ కలిగిన యువతకు ఈ క్రీడా సముదాయం ఎంతో ఉపయోగపడు తుందని తెలిపారు. జాతీయ స్థాయి పోటీల నిర్వహణకు కూడా ఇది అనుకూలంగా ఉంటుందని వివరిం చారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు కీలక మైలురా యిగా నిలుస్తుందని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన పరిపాలనా అనుమతి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఉత్తర ఒడిశాపై తీవ్ర వాయుగుండం ప్రభావం

## నేడు కోస్తాంధ్ర, రాయలసీమకు వర్షసూచనలు

అమరావతి(చైతన్యరథం): ఛత్తీస్‌గఢ్, దానిని ఆనుకుని ఉన్న ఉత్తర ఒడిశాపై తీవ్ర వాయుగుండం కదులు తుందని, ఇది రాబోయే 24 గంటల్లో ఛత్తీస్‌గఢ్-మధ్యప్రదేశ్ మీదుగా ప్రయా ణించే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. వీటి ప్రభావంతో గురువారం మేఘా వృతమైన వాతా వరణంతో పాటు కొన్నిచోట్ల పిడుగుల తో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. వర్షం పడే సమయంలో కోస్తాంధ్ర, రాయ లసీమ ప్రాంతాల్లో గంటకు 40-50కిమీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని ప్రజలు అప్రమత్తం గా ఉండాలని సూచించారు. ముఖ్యంగా పోలవరం, తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. శ్రీకాకుళం, మన్యం, అల్లూరి, కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా ,ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు.

మార్కాపురం, నెల్లూరు, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప జిల్లాల్లో చెదురుమదురుగా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరిం చారు. ఈదురుగాలులు, ఉరుములతో వర్షం పడే సమయంలో ప్రజలు చెట్ల కింద, భారీ హోర్డింగ్స్ వద్ద నిలబ డొద్దని సూచించారు. వర్షపు గాలుల వల్ల ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపడి ఉంటే వాటిని గమనిస్తూ వీలైనంత దూరంగా ఉం డాలన్నారు. అలలు ఉధృతంగా ఉన్నప్పుడు చిన్న బోట్లు వినియో గించే మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

చైతన్యరథం

# భోగాపురం విమానాశ్రయ ప్రారంభానికి సర్వం సిద్ధం

- మూడు లక్షల మందితో విజయవంతమే లక్ష్యం
- విజయనగరంలో అభివృద్ధికి మరిన్ని నిధులు
- మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్



విజయనగరం(చైతన్యరథం): ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఆగస్టు 1న ప్రారంభం కానున్న భోగాపురం అంతర్జాతీ య విమానాశ్రయ ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైందని మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. విజయనగరం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. ముందుగా నారాయణ మాట్లా డుతూ భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవం విజయవంతం కోసం మంత్రులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. ఉత్తరాంధ్రలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తూ స్థానిక నాయ కులను సమన్వయం చేస్తున్నామని చెప్పారు.



సుమారు మూడు లక్షల మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉన్నం దున రవాణా, భద్రత, ఇతర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించా మని పేర్కొన్నారు. విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ అభివృ ద్ధి పనులపై సమీక్ష నిర్వహించినట్లు చెప్పారు. వీఎంఆర్‌డీఏ నిధులతో రూ.21 కోట్ల వ్యయంతో రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపడుతున్నామని వెల్లడించారు. అదనంగా నగర అభివృద్ధి కోసం మరో రూ.20 కోట్ల నిధులు మంజూరు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజును భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవానికి ఆహ్వానించినట్లు తెలిపారు. ఆయన కేంద్ర మంత్రిగా ఉన్న కాలంలోనే భోగాపురం విమానాశ్రయానికి పునా ది పడిందని గుర్తు చేశారు.

### విద్యుత్ సమస్య పరిష్కారానికి చర్యలు

గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవంలో ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కోసం ఇప్పటికే ప్రాంతంలో విస్తృతంగా పర్యటిస్తున్నామని చెప్పారు. భారీ సంఖ్యలో ప్రజలు తరలిరానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రవాణా, ట్రాఫిక్, ఇతర సౌకర్యాలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో సమావేశమై ప్రాంతీయ సమస్యలపై చర్చించినట్లు చెప్పారు. విజయనగరంలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కా రానికి అవసరమైన చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు.

# పొగాకు రైతులను ఆదుకుంది కూటమి ప్రభుత్వమే

- అన్నదాతలను ముంచే స్టేట్‌మెంట్లు మానుకో..
- జగన్‌కు వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు హితవు



అమరావతి(చైతన్యరథం): రైతుల శ్రేయస్సు కోరుకోవడమే రాజకీయ నాయకుడి లక్షణమని మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు పేర్కొన్నారు. బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే నిర్మాణాత్మక సలహాలు ఇస్తే ఆహ్వానిస్తామని.. రైతులను ప్రభుత్వం ఆదుకుంటున్న సమయంలో నెగిటివ్ స్టేట్‌మెంట్లతో మరింత నష్టం చేయొద్దని జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. 'నీ స్టేట్‌మెంట్ల వల్ల రైతులు మరింత ఒత్తిడిలోకి వెళ్లే అవకాశం ఉంది.. కనీసం అదైనా ఆలోచించు జగన్‌రెడ్డి' అంటూ హితవుపలికారు. పొగాకు రైతుల ను గతంలో.. ఇప్పుడూ ఆదుకుంటున్న ప్రభుత్వం తమదే అని స్పష్టం చేశారు. 2014-15లో ఎఫ్‌సీవీ పొగాకు ధరలు పడిపో యినప్పుడు కిలోకు రూ.20 ఇచ్చి రైతులను ఆదుకున్నామని మంత్రి గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో 11 మిలియన్ కిలోల పొగాకు మాత్రమే కొనుగోలు చేసి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. గత ఏడాది 25 మిలియన్ కేజీల హెచ్‌డీ బర్లీ పొగాకును రూ.270 కోట్లతో కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నామని తెలిపారు. కేంద్రంతో సంప్రదింపులు జరిపి, పొగాకు కంపెనీలపై ఒత్తిడి తెచ్చి రైతుల నుంచి కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. రైతులకు కిలోకు రూ.20 సాయం అందించేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 94 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలుకు చర్యలు చేపట్టామని తెలిపారు. పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు రూ.188 కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధం చేశామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిరోజూ పొగాకు రైతుల సమస్యలపై సమీక్షిస్తూ తగిన ఆదేశాలు ఇస్తున్నారని వెల్లడించారు. పొగాకు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న చర్యలు జగన్‌రెడ్డికి కనిపిం చడం లేదా అని ప్రశ్నించారు. రైతులను మరింత ముంచేలా చేసే నీ స్టేట్‌మెంట్లు మానుకోవాలని హితవుపలికారు.

## పేద విద్యార్థుల కోసం
# ఎక్సలెన్సీ సెంటర్లు



- ఇంటర్‌తో పాటు జేఈఈ, నీట్‌కి ఉచిత శిక్షణ
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- విశాఖ మధురవాడ సెంటర్ ఆకస్మిక తనిఖీ

విశాఖపట్నం(చైతన్యరథం): పేద విద్యార్థులకు కార్పొరేట్‌విద్యను అందిం చేందుకు ఎక్సలెన్సీ సెంటర్లు ఏర్పాటు చేశామనిసాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి తెలిపారు. బుధవారం విశాఖ మధురవాడ కొమ్మాదిలోని అంబేద్కర్ గురుకులం ఎక్సలెన్సీసెంటర్‌ను మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. వంట గది, మరుగు దొడ్లను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి సౌకర్యాలు, సమస్యలు అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులు నీటి సమస్యను మంత్రి దృష్టికి తీసుకురాగా మంత్రి వెంటనే జీవీఎంసీ కమిషనర్‌తో మాట్లాడి నీటి సమస్యను పరిష్కరిం చారు. ఎక్సలెన్సీ సెంటర్లో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుంచి కొత్తగా మరో మూడు కో ఎడ్యుకేషన్ ఎక్సలెన్సీ సెంటర్లు (విశాఖ జిల్లా మేఘాద్రి గడ్డ, గుంటూరుజిల్లా తాడికొండ, తిరుపతి జిల్లా కోట) ఏర్పాటుచేశామని తెలిపారు. ఎక్సలెన్సీ సెంటర్లలో విద్యార్థులకు ఇంటర్‌తోపాటు జేఈఈ, నీట్‌కి ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ అందిస్తున్నామని వివరించారు. అంబేద్కర్ గురుకులాలు, సంక్షేమ వసతిగృహాల విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, సౌకర్యాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని తెలిపారు. బాలికల భద్రత కోసం అన్ని హాస్టళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. గతంలో ఎన్నడూ లేని విధంగా వసతిగృహాల్లో అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా శానిటేషన్ సిబ్బందిని నియమించాం. అంబేద్కర్ గురుకులాలు,సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. పేద పిల్లలు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే సీఎం చంద్రబాబు సంకల్పమని స్పష్టం చేశారు.

# భోగాపురంలో ఫుడ్ కమిటీ పర్యవేక్షణ

## ప్రధాని సభకు ఏర్పాట్లపై సూచనలు

భోగాపురం/ విజయనగరం(చైతన్యరథం): భోగాపురంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఫుడ్ కమిటీ క్షేత్రస్థాయి పర్య వేక్షణ జరిగింది. నెల్లిమర్ల, విజయనగరం, సాలూరు పార్వతీపురం నియోజకవర్గాల ఫుడ్ పాయింట్‌లను మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్ పరిశీ లించారు. భోగాపురంలోని నెల్లిమర్ల ఫుడ్ పాయింట్‌ను, జొన్నాడ టోల్ గేట్ ఇరు వైపులాఉన్న ఫుడ్ పాయింట్‌లను, పార్వతీ పురం ఫుడ్ పాయింట్‌ను సందర్శించారు. సభకు వచ్చే ప్రజానీకం కోసం ఏర్పాటు చేస్తున్న భోజనం ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్లు, ఆహార పంపిణీపై పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులతో ఎమ్మెల్యేలు అదితి గజపతిరాజు, ఇంటూరి నాగేశ్వరావు, ఎమ్మెల్సీ లు బీద రవిచంద్ర, మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య, ఫుడ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# పార్టీ లైన్ దాటితే ఉపేక్షించేది లేదు

- నాయకులు క్రమశిక్షణతో వ్యవహరించాలి
- రెండేళ్ల విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- మంత్రి నిమ్మల రామానాయుడు

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ సిద్ధాంతానికి, క్రమశిక్షణకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కట్టుబడి పని చేయాలి..పార్టీ లైన్ దాటితే ఒకటి రెండు సార్లు హెచ్చరిస్తాం.. తీరు మారకపోతే వేటు తప్పదని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. ప్రజలందరూ అపారమైన విశ్వాసంతో కూటమికి మద్దతు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో 94 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమిని గెలిపించారు. ఈ విజయానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీల నాయ కత్వం కారణమని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలి. ప్రజలు మనపై ఉంచిన ఈ విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే రాష్ట్ర పునర్నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలనను అందిస్తున్నాం. గత ఐదేళ్ల పాలనలో విధ్వంసం, విద్వేషమే కనిపిం చాయి. ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా చేశారు. దెబ్బతిన్న వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టి, అన్ని రంగాలను పునరుద్ధరిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్నాం. గత ఐదేళ్లలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభించాం. అమరావతి రాజధాని నిర్మాణాన్ని వేగవంతం చేశాం. పోలవరం ప్రాజెక్టు పనులను పరుగులు పెట్టిస్తున్నాం. రాష్ట్రాన్ని విడిచి వెళ్లిన పరిశ్రమలను తిరిగి తీసుకువస్తూ, కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాం. గుంతల రహదా రులను సరిచేస్తూ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళు తున్నాం. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారం, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ నాయక త్వం వల్లే ఈ స్థాయిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయగలుగుతున్నామని వివరించారు.

**ప్రతిఒక్కరూ ఆచరించాల్సిందే**

ఈ సమయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణతో వ్యవహరించాలి. పార్టీ సిద్ధాంతాలు, పార్టీ లైన్ ప్రతిఒక్కరికీ సమానంగా వర్తిస్తాయి. మనకు వచ్చిన గుర్తింపు, గౌరవం పార్టీ ద్వారానే వచ్చిందని ఎప్పుడూ గుర్తుంచుకోవాలి. ప్రజలు



మనకు ఇచ్చే గౌరవం పార్టీ జెండా, పార్టీ గుర్తు వల్లే వస్తుంది. కాబట్టి వ్యక్తిగత ప్రయోజనాలు, వ్యక్తిగత అభిప్రాయాల కంటే రాష్ట్ర ప్రయోజనాలు, రాష్ట్ర అభివృద్ధికే ప్రాధాన్యం ఇవ్వాలి. పార్టీ సిద్ధాం తాలకు కట్టుబడి, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త పనిచేయాలి. ఎంతటి నాయకుడైనా, ఎంతటి ప్రజాప్రతినిధైనా పార్టీ క్రమశిక్షణకు లోబడాల్సిందే. రాష్ట్ర ప్రయోజనాలకు, పార్టీ ప్రయోజనాలకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించం. 94 శాతం ప్రజా మద్దతుతో అధికారంలోకి వచ్చిన మనం మరింత బాధ్యతగా వ్యవహరించాలి. ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తెలియక చేసినా, అత్యుత్సాహంతో చేసినా పార్టీకి నష్టం కలిగించే చర్యలు జరగకుండా జాగ్రత్త పడాలి. పార్టీకి లాభం చేకూర్చే విధంగానే ప్రతిఒక్కరి ప్రవర్తన ఉండాలి. పార్టీకి విఘాతం కలిగించే వారిపై క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లే బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉంది. పార్టీ బలోపేతం, ప్రజాసేవ, క్రమశిక్షణ మనందరికీ మార్గదర్శక సూత్రాలుగా ఉండాలి. కార్యకర్తలకు అత్యధిక స్వేచ్ఛ ఇచ్చే పార్టీ తెలుగుదేశం పార్టీ. అయితే ఆ స్వేచ్ఛను ఎట్టి పరిస్థితుల్లోనూ దుర్వినియోగం చేయ కూడదు. పార్టీపై నమ్మకం, నాయకత్వంపై విశ్వాసంతో పనిచేయాలి. పార్టీ గీత దాటితే ముందుగా ఒకటి, రెండు సార్లు హెచ్చరిస్తాం. అయినా తీరు మార్చుకోకపోతే పార్టీ క్రమశిక్షణ ప్రకారం చర్యల ప్రకారం చర్యలు తీసుకుంటాం. రాష్ట్ర ప్రయో జనాలు, పార్టీ ప్రయోజనాలే మన అందరి లక్ష్యంగా ఉండాలి. అందుకు అనుగుణంగానే ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

## జీవ వైవిధ్య పరిరక్షణలో పులుల పాత్ర అమోఘం


- పులుల సంరక్షణలో దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్
- నల్లమలలో పులి గర్జన శాశ్వతం చేయడమే లక్ష్యం
- అంతర్జాతీయ పులుల దినోత్సవాన పవన్‌కళ్యాణ్ సందేశం



అమరావతి(చైతన్యరథం): పులి కేవలం మన జాతీయ జంతువు మాత్రమే కాదు..మన దేశ అటవీ సంపదకు, జీవ వైవిధ్యానికి, పర్యావరణ సమతుల్యతకు ప్రతీక. పులులను సంరక్షించడం అంటే మన అడవులను, జల వనరులను, వన్యప్రాణులను, భావి తరాలకు అందిం చాల్సిన సహజ వారసత్వాన్ని కాపాడు కోవడ మేనని ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ సందేశమిచ్చారు. దేశంలోనే అతి పెద్ద పులుల సంరక్షణ ప్రాంతమైన నాగార్జున సాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఆంధ్రప్రదేశ్‌లో ఉండటం మనదరికీ గర్వకారణం. నల్లమల అటవీ ప్రాంతంలో 5,442.83 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ రిజర్వ్ ఫారెస్ట్ పులులతో పాటు చిరుతలు, ఎలుగుబంట్లు, అడవి కుక్కలు, శాకాహార జంతువులు, వందలాది వన్యప్రాణులకు సురక్షిత ఆవాసంగా నిలుస్తోంది. తాజా అంచనాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్ఎస్‌టీఆర్-శేషాచలం పరిధిలో 68 పులులు, 11 పులి పిల్లలు నమోదు కావడం సంతోషకర విషయం. ఇది రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంరక్షణ చర్యలకు నిదర్శనం. టైగర్ కన్జర్వేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 11 చెక్‌పోస్టులు నెలకు రూ.కోటికి పైగా ఆదాయం సమకూరుస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. తూర్పు కనుమల ప్రాంతంలో పులుల జన్యు వైవిధ్యాన్ని, జనాభాను పెంపొందించేందుకు మహారాష్ట్రలోని చంద్రపూర్ అటవీ పరిధి నుంచి రెండు ఆడ పులులను, మధ్యప్ర దేశ్ నుంచి మరో రెండు ఆడ పులులను తీసుకురావడానికి సూత్రప్రాయ అంగీకారం లభించడానికి సహకరించిన కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రి భూపేందర్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ పులుల సంరక్షణ చరిత్రలో ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుంది. అలాగే నాగార్జున సాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్‌లో వేట నిరోధక శిబిరాల సంఖ్యను 89 నుంచి 150కు పెంచుతున్నాము. దీనివల్ల భద్రత, నిఘా, సమాచార సేకరణ, అత్యవసర స్పందన సామర్థ్యాలు మరింత బలోపేతం అవుతాయి. అదే సమయంలో సుమారు 800 మంది గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. నల్లమల అడవుల్లో గౌర్ జంతువుల పునఃప్రవేశం, పాపికొండ అటవీ ప్రాంతంలో ఆడ పులుల ప్రవేశం, వన్యప్రాణి కారిడార్ల పరిరక్షణ వంటి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నాం. నల్లమల అడవుల్లో పులి గర్జన శాశ్వతంగా వినిపించే లక్ష్యంతో మనమందరం కృషి చేయాలని పిలుపునిస్తూ అంతర్జా తీయ పులుల దినోత్సవం సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు.

## వడ్డేశ్వరంలో సీఈడీఎం కార్యాలయం

- మైనార్టీ యువతకు నైపుణ్య శిక్షణ
- న్యాయ శాఖ మంత్రి ఫరూక్



మంగళగిరి(చైతన్యరథం): వడ్డేశ్వరంలో సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సీఈడీఎం) నూతన కార్యాలయాన్ని మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డి.ఫరూక్ ప్రారంభించి చారు. రాష్ట్రంలోని మైనారిటీ యువతకు విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో శాశ్వత మార్పు సాధ్య మని ప్రభుత్వం మైనారిటీల విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు సీఈడీఎం ద్వారా ఉచిత కోచింగ్ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రత్యక్ష తరగతులకు హాజరుకాలేని విద్యార్థుల కోసం ఉచిత ఆన్‌లైన్‌తోపాటు ఆఫ్‌లైన్ కోచింగ్ ఇవ్వనున్నట్లు వివరించారు. పోటీ పరీక్షలు, నైపుణ్యాభివృద్ధి, కెరీర్ మార్గదర్శ కత్వంపై ప్రత్యేక దృష్టిసారిం చినట్లు చెప్పారు. గత ప్రభుత్వం మైనారిటీల విద్య, ఉద్యోగ శిక్షణను నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. డీఎస్సీ ఫలితాల్లో 11.5శాతం మంది మైనా రిటీ అభ్యర్థులు ఉత్తీర్ణత సాధిం చడం ప్రభుత్వ కృషికి నిదర్శనమన్నా రు. ఉద్యోగాలు సాధించిన వారిలో 48 శాతం మంది మైనారిటీ మహి ళలు ఉండటం మహిళా సాధికారతకు నిదర్శనం. ఉర్దూ ఉపా ధ్యా య అభ్యర్థులకు వక్ఫ్‌బోర్డు నిధులతో 7,000 మందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ప్రతిభ కనబరిచిన 250 మంది టాపర్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందజేసినట్లు వివరించారు. ఎన్టీఆర్ స్థాపించిన మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను సీఎం చంద్ర బాబు నాయకత్వంలో మరింత బలోపేతం చేశామని వివరించారు. పీపీపీ విధానంలో స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, ఆధునిక శిక్షణ, ఆర్థిక సహాయ కార్యక్రమాల అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సీఈ డీఎం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది మైనారిటీ విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఉన్నత విద్య, పోటీ పరీక్షలు, ఉపాధి అవకాశాల్లో మేలు జరుగుతుందని చెప్పారు.

## జూలై 31తో పంటల బీమా గడువు ముగింపు

- రైతులందరూ తప్పనిసరిగా నమోదుచేసుకోవాలి
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని రైతులందరూ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన పంటల బీమా నమోదును జూలై 31వ తేదీలోగా తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు, వరదలు, కరువు వంటి అనూహ్య పరిస్థితుల వల్ల పంటలు దెబ్బతిన్నప్పుడు రైతు కుటుంబానికి ఆర్థిక అండగా నిలిచేది పంటల బీమా మాత్రమేనని స్పష్టం చేశారు. ఖరీఫ్ పంటలకు బీమా నమోదు చేసుకునేందుకు ఈ నెల 31వ తేదీ వరకు మాత్రమే గడువు ఉన్నందున ఒక్క రైతు కూడా ఈ అవకాశాన్ని కోల్పోవద్దని పిలుపునిచ్చారు. గడువు ముగిసిన అనంతరం నమోదు అవకాశం ఉండకపోవచ్చని, అందువల్ల ప్రతి రైతు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. PMFBY Crop Insurance Farmer App ద్వారా రైతులు స్వయంగా బీమా నమోదు చేసుకోవచ్చని, అలాగే కామన్ సర్వీస్ సెంటర్లు, సంబంధిత బ్యాంకులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, గ్రామ, మండల వ్యవసాయ శాఖ అధికా రుల సహాయంతో కూడా నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చని వివరించారు. బీమా నమోదు సమయంలో అవసరమైన పత్రాలు, భూమి వివరాలు, బ్యాంకు ఖాతా, ఆధార్ తదితర సమాచారాన్ని ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. నమోదు పూర్తయిన తర్వాత రసీదు లేదా ధ్రువీకరణ వివరాలను తప్పని సరిగా భద్రపరచుకోవాలని తెలిపారు.

# అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారు?

- ఉత్తరాంధ్ర అభివృద్ధిపై మాట్లాడే
- నైతిక హక్కు బొత్స, ధర్మానలకు లేదు
- మీ పాలనలో ఏం తీసుకొచ్చారో చెప్పగలరా
- రాజకీయాలతో ప్రజలను మభ్యపెట్టలేరు
- ధర్మాన, బొత్సపై మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజం
- డీపీస్సీపై తప్పుడు ప్రచారాలకు కౌంటర్
- వాస్తవాలపై చర్చకు రావాలని సవాల్



భోగాపురం(చైతన్యరథం): ఉత్తరాంధ్ర అభివృద్ధిపై వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవని, అధికా రంలో ఉన్న ఐదేళ్లలో ఈ ప్రాంత అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిన వారికి ఇప్పుడు ప్రజలకు నీతులు చెప్పే హక్కు లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రాంగణంలో ఎమ్మెల్యే కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉత్తరాంధ్రలో వలసల నివారణ, సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాల కల్పన వంటి కీలక అంశాల్లో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మాజీ మంత్రులు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణదాస్‌లు అధికారంలో ఉన్న సమయంలో ఉత్తరాంధ్రకు తీసుకొచ్చిన ప్రాజెక్టులు ఏమిటో, కల్పించిన పెట్టుబడులు, ఉద్యోగాలు ఎక్కడున్నాయో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అమరావతి అభివృద్ధిని ఉత్తరాంధ్ర అభివృద్ధికి వ్యతిరేకంగా చిత్రీకరించడం ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టే రాజకీయమేనని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని భోగాపురం అంతర్జాతీయ విమా నాశ్రయం, నేరడి బ్యారేజీ, పారిశ్రామికాభివృద్ధి, మౌలిక సదు పాయాల కల్పన వంటి కీలక ప్రాజెక్టులను వేగంగా అమలు చేస్తోందని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజల ఎన్నో ఏళ్ల కల అయిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి సిద్ధమవడం చారిత్రక ఘట్టమని తెలిపారు. ఆగస్టు 16న సింగ పూర్ నుంచి తొలి అంతర్జాతీయ విమానం రానుండగా, ఆగస్టు 17 నుంచి సాధారణ విమాన సర్వీసులు ప్రారంభం కానున్నా యని చెప్పారు.

జగన్ సీదిరి బాధిత కుటుంబాన్ని పరామర్శించాలి శ్రీకాకుళం పర్యటనకు వస్తున్న జగన్ జైలులో ఉన్న మాజీ మంత్రిని పరామర్శించడం కంటే రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన యాదవ దానయ్య కుటుంబాన్ని పరామర్శించి వారికి న్యాయం జరిగేలా అండగా నిలవాలని సూచించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి అంశాలపై సమాధానం చెప్పకుండా ప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొట్టే రాజకీయాలకు వైసీపీ స్వస్తి చెప్పాలని హితవు పలికారు.

**డీఎస్సీపై ఆధారాలతో ముందుకురావాలి**

డీఎస్సీ నియామకాలపై తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండించారు. రాజకీయ లబ్ధి కోసం నిరుద్యోగ యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయడం సరికాదని మండిపడ్డారు. డీఎస్సీపై వైసీపీ అధ్యక్షుడు చేస్తున్న ఆరోపణల్లో నిజం ఉంటే ఆధా రాలతో ప్రజల ముందుకు రావాలని, తాను కూడా వాస్తవాలతో సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులను పట్టించుకోని వైసీపీ నేతలు ఇప్పుడు ఉద్యోగాల పేరుతో రాజకీయాలు చేయడం విడ్డూ రంగా ఉందని మండిపడ్డారు.

## అరుదైన వృక్ష జాతి మొక్కకు నామకరణం

- పేరు పెట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్
- తూర్పు కనుమల్లో గుర్తించిన కొత్త వృక్ష జాతి



అమరావతి(చైతన్యరథం): తిరుపతి జిల్లా పరిధిలోని తూర్పు కనుమల్లో కొత్తగా గుర్తించిన అరుదైన వృక్ష జాతికి చెందిన మొక్కకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ నామకరణం చేశారు. యూఫోర్బియేసీ కుటుంబానికి చెందిన ఈ కొత్త జాతికి "క్రోటన్ ఉబ్బల మడుగె న్సిస్" అని పేరు పెట్టారు. ఉబ్బలమడుగు జలపాతానికి సమీపంలోని కంబకం కొండల ప్రాంతం ఈ మొక్కకు సహజ ఆవాసంగా ఉండటంతో, ఆ ప్రాంత పర్యావరణ ప్రాధాన్యాన్ని ప్రతిబింబించేలా ఈ పేరును ఖరారు చేశారు. అద్భుతమైన సుగంధ పరిమళాలను వెదజల్లే ఆకులు కలిగిన ఈమొక్క ప్రత్యేకతలు పవన్ కళ్యాణ్‌ని ఆకట్టుకున్నాయి. ప్రధాన అటవీ సంరక్షణాధికారి పి.వి. చలపతిరావు తన పరిశోధనా సహచరులతో కలిసి తూర్పు కనుమల్లో నిర్వహించిన విస్తృత వృక్షశాస్త్ర పరిశోధనల సందర్భంగా ఈ కొత్త జాతి మొక్కను గుర్తించారు. శాస్త్రీయ పరిశీల నల్లో, సమీప సంబంధిత జాతి అయిన క్రోటన్ అరోమాటికస్‌తో పోలిస్తే ఈ మొక్క ప్రత్యేకమైన నిర్మాణం, పునరుత్పత్తి లక్షణాలను కలిగి ఉన్నట్లు నిర్ధారించారు. ఈ ఆవిష్కరణ తూర్పు కనుమల అపార జీవ వైవిధ్య సంపదను ప్రతి బింబించడమే కాకుండా ఆ ప్రాంతంలో మరింత లోతైన శాస్త్రీయ పరిశోధనల ఆవశ్యకతను చాటింది. అత్యంత పరిమిత ప్రాంతంలో మాత్రమే కనిపించడం, సహజ ఆవాసాలపై పెరుగుతున్న ముప్పు క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్ జాతిని అంతరించిపోయే ప్రమాదంలో ఉన్న జాతిగా పరిశోధకులు గుర్తించారు. ఈ శాస్త్రీయ ఆవిష్కరణలు జీవ వైవిధ్యం, పర్యావరణ పరిరక్షణ, రాష్ట్ర సహజ వారసత్వ సంపద సంరక్షణ పట్ల కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది.

## ఆగస్టు 17 తర్వాత భోగాపురం నుంచే విమానాలు

- అప్పటినుంచి విశాఖ ఎయిర్‌పోర్టు బంద్
- అంతర్జాతీయ ట్రావెల్ కోడ్ 'వీటీజెడ్' బదిలీ
- కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ

అమరావతి(చైతన్యరథం): విజయ నగరం జిల్లా భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఆగస్టు 17 అర్ధరాత్రి 00:01 గంటల నుంచి విమాన రాకపోకలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విశాఖపట్నం విమానాశ్రయం నుంచి షెడ్యూల్ విమానాలను నిలిపేస్తున్నట్లు పౌరవిమానయానశాఖ ప్రకటించింది. 30ఏళ్లపాటు విశాఖ పట్నం ఎయిర్‌పోర్ట్ (ఐఎన్ఎస్ డేగ) సివిల్ ఎన్‌క్లేవ్ నుంచి షెడ్యూల్డ్ కమర్షియల్ విమానాల రాకపోకలను నిలిపేస్తున్నట్లు తెలిపింది. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ఈ నిబంధనకు మిన హాయింపు ఉంటుందని పేర్కొంది. భారతీయ వాయుసేన, సాయుధ దళాలు, పోలీసు విమానాలు, ప్రభుత్వ అతిథులు రాకపోకలు సాగించే విమానాలు, లీజ్, వీఐపీ ఎయిర్ క్రాఫ్ట ఇక్కడి నుంచి నడుస్తాయని.. నాన్ షెడ్యూల్డ్ వాణిజ్య కార్యకలా పాలూ కొనసాగుతాయని పేర్కొంది. ఇప్పటివరకు విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు ఉన్న అంతర్జాతీయ ట్రావెల్ కోడ్ 'వీటీజెడ్' ఆగస్టు 17 అర్ధరాత్రి 00:01 గంటల నుంచి అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి బదిలీ అవుతుందని కేంద్రం తెలిపింది. జీఎంఆర్ సంస్థ పీపీపీ విధానంలో నిర్మించిన భోగా పురానికి విమానాశ్రయానికి 'అల్లూరి సీతారామ రాజు అంతర్జా తీయ విమానాశ్రయం'గా నామకరణం చేస్తున్నట్లు పౌర విమానయానశాఖ మంగళవారం గెజిట్ నోటిఫికేషన్ వెలువరించింది. ఈ విమానాశ్రయానికి అల్లూరి సీతారామ రాజు పేరు పెట్టాలని 2024 సెప్టెంబర్ 18న సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. ఇప్పుడు కేంద్రం దాన్ని అధికారికంగా గుర్తిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది.

## పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలి

- ఉల్లంగిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవు
- వైసీపీ నేతలతో వేదికలు పంచుకోవద్దు
- అధినేత ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్



అమరావతి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ నియమావళి, సిద్ధాంతాలు, పార్టీ విధానాలకు ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త కట్టుబడి ఉండాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ స్పష్టం చేశారు. బుధవారం మంగళగిరిలో టీడీపీ కేంద్రకార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీకి సంబంధించిన అంశాలపై మాట్లాడేట ప్పుడు లేదా ఎక్కడైనా ప్రస్తావించేట ప్పుడు పార్టీకి ఇబ్బంది కలగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఇదే సమయంలో వైసీపీ నాయకులతో ఎట్టి పరిస్థితుల్లోనూ వేదికలు పంచుకోవద్దని పార్టీ జాతీయ అధ్యక్షుడి ఆదేశాలు ప్రతిఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అయితే వ్యక్తిగత కారణాలు లేదా అనివార్య పరిస్థితుల్లో, ఉదాహ రణకు నివాళులర్పించాల్సిన సందర్భాల్లో హాజరుకావాల్సి వస్తే పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించి పార్టీకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు.

**బోండా ఉమ వివరణపై అధిష్టానం సంతృప్తి**

విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు ఇచ్చిన వివరణపై పార్టీ అధిష్టానం సంతృప్తి వ్యక్తం చేసిందని తెలిపారు. పార్టీ లైన్ దాటబోమని, జాతీయ అధ్యక్షుల ఆదేశాలే తమకు శిరోధార్యమని ఆయన స్పష్టం చేశారని, దీంతో ఆ అంశం ముగిసినట్టేనని చెప్పారు. ఇకపై ఏ నాయకుడైనా మాట్లాడే మాటలు కార్యకర్తల్లో అభద్రతా భావం లేదా గందరగోళాన్ని సృష్టించేవిధంగా ఉండ కూడదన్నారు. నాయకుల వ్యాఖ్యల ప్రభావం నేరుగా క్యాడర్‌పై ఉంటుం దని, అందువల్ల కార్యకర్తల్లో అయోమ యం కలిగించే పరిస్థితులు రాకుండా ప్రతినాయకుడు బాధ్యతతో వ్యవహరిం చాలని సూచించారు. పార్టీ ఎవరినీ ఉపేక్షించదని, ప్రతి అంశాన్ని నిశితం గా పరిశీలిస్తోందని స్పష్టం చేశారు. నాయకుల ప్రవర్తన, వ్యాఖ్యలు, జరుగు తున్న పరిణామాల ఆధారంగా అవసర మైతే వివరణ కోరుతున్నామని తెలి పారు. తెలియక కొందరు తప్పులు చేస్తున్నా, ఇకపై అలాంటి పరిస్థితులు పునరా వృతం కాకూడదన్నారు. వ్యక్తుల కంటే పార్టీముఖ్యమని, పార్టీ సిద్ధాంతాలే అత్యంత ప్రధానమని ప్రతి నాయకుడు గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రజల్లోనూ, పార్టీ క్యాడర్‌లోనూ అపోహలు సృష్టించే వ్యాఖ్యలు ఎవరూ చేయరాదన్నారు. పార్టీ నిర్దేశించిన లైన్‌లోనే ప్రతిఒక్కరూ నడవాలని, పార్టీకి లేదా కూటమికి విఘాతం కలిగించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. ప్రస్తుతం పార్టీ కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నందున కూటమి ధర్మాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని స్పష్టం చేశారు.

చైతన్యరథం

# ఉత్తరాంధ్రను నాశనం చేసిన జగన్‌రెడ్డి

- భూములు దోచేశారు.. పరిశ్రమలు వెళ్లగొట్టారు
- ఆ ప్రాంతం గురించి మాట్లాడే అర్హత లేదు
- కూటమి ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి
- మంత్రి కొలుసు పార్థసారథి

అమరావతి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో తిరుపతి నుంచి అమరావతి, విశాఖ, ఇచ్ఛాపురం ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశా రు. ఒకప్పుడు ఉత్తరాంధ్ర వలసలకు చిరునామాగా ఉంటే..నేడు దేశంలోని అన్ని ప్రాంతాల యువతకు పెద్దపెద్ద కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగాలు ఇచ్చే కేంద్రంగా మారింది. వైసీపీ ఐదేళ్ల పరిపాలన ఉత్తరాంధ్ర అభివృద్ధిని 10-20ఏళ్లు వెనక్కి నెట్టేసిందని మండిపడ్డారు. జగన్‌రెడ్డి ఉత్తరాంధ్రను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే ప్రాంతంగానే చూశారు. ఉత్తరాంధ్ర ప్రాంతం లోని కొన్ని కొన్ని భూముల సమస్యలు, రెవెన్యూ సమస్యలను ఆధారంగా చేసుకుని వేలాది ఎకరాలను వైసీపీ నేతలు చెరబ ట్టారు. అమాయక ప్రజలను మోసం చేసి, అధికారాన్ని అడ్డుపెట్టుకుని బెదిరించి పేదవారి భూములను లాక్కున్నారు. వైసీపీ పాలనలో యువతకు ఉపాధి కల్పించడం, వలసలు అరి కట్టడం కోసం ఏ చర్యలు తీసుకోలేదు. జీవో 596ను అడ్డుపె ట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా 20 వేల ఎకరాలకు పైగా అసైన్డ్ భూము లను వైసీపీ నేతలు దోచేసుకున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో భూదోపిడీలు అధికారంగా జరిగాయని ధ్వజమెత్తారు.




## కంపెనీలను తరిమేశారు..

2014-19 మధ్య కాలంలో చంద్రబాబు విశాఖలో ఐటీ హిల్స్ ఏర్పాటు చేసి ప్రముఖ ఐటీ దిగ్గజ కంపెనీలు తెచ్చారు. జగన్ సీఎం అయ్యాక చంద్రబాబుగారు తెచ్చిన ఐటీ కంపెనీలను వేధించి, రాష్ట్రం నుంచి తరిమేశారు. చంద్రబాబు ఉత్తరాంధ్రను ఐటీ హబ్‌గా చేయాలని, ఐటీ సెజ్ చేయాలని చేసిన ప్రయత్నాలు జగన్ పాలనలో కొనసాగి ఉంటే ఏపీకి గ్రోత్ ఇంజిన్‌గా, రెవెన్యూ సమకూర్చే ప్రాంతంగా, ఉపాధికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచేదని తెలిపారు. చంద్రబాబు ఉత్తరాంధ్రను వెనుకబడిన ప్రాంతంగా కాకుండా అత్యంత అభివృద్ధి చెందిన జిల్లాలుగా చేయాలని పరి తపిస్తున్నారు. జగన్ మూడు రాజధానుల పేరుతో ఉత్తరాంధ్రలో కనీసం రూ.500 కోట్లు అయినా ఖర్చు పెట్టి మౌలికవసతులు ఏర్పాటు చేయలేదు. రుషికొండకు బోడిగుండు కొట్టి రూ.500 కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారని ధ్వజమెత్తారు.

## భోగాపురం విమానాశ్రయంపై క్రెడిట్ చోరీ

జగన్‌రెడ్డి, వైసీపీ నేతలు సిగ్గులేకుండా భోగాపురం విమానా శ్రయం వాళ్లే కట్టామని చెప్పుకుంటున్నారు. గూగుల్ డేటా సెంటర్ ను వాళ్లే తీసుకొస్తే, భూములు ఇస్తే ఎందుకు కనీస పనులు ప్రారంభం కాలేదో జగన్ సమాధానం చెప్పగలరా? హైదరాబాద్‌లో ప్రారంభించిన డేటా సెంటర్లు ఏపీలో ఎందుకు ప్రారంభించలేదో జగన్ రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పే దమ్ము ఉందా? అని ప్రశ్నించారు. డేటా సెంటర్లు ఏపీని వదిలి ఎందుకు పారిపోయాయో జగన్ సమాధానం చెప్పగలరా? జగన్ సీఎంగా ఉన్నప్పుడు ఎర్రబస్సు కూడా రాని భోగాపురానికి విమానాశ్రయం ఎందుకు అని చేసిన వ్యాఖ్యలు జగన్‌కి గుర్తున్నాయా? అని ప్రశ్నించారు. భోగాపురం విమానాశ్రయం గ్లోబల్ ఆంధ్రాకు గేట్ వే గా నిలవబోతుందని తెలిపారు.

## టూరిజం హబ్‌గా ఉత్తరాంధ్ర

ఉత్తరాంధ్ర ప్రాంతం టూరిజం హబ్‌గా కూడా నిలవబోతుంది. ఏవియేషన్‌కి సంబంధించిన అనేక కార్యక్రమాలకు ఉత్తరాంధ్ర అనువైన ప్రాంతంగా ఉంది. ఉత్తరాంధ్రలో ఏవియేషన్ యూని వర్శిటీ రాబోతుంది. ఉత్తరాంధ్ర ప్రాంతం యువతకు ఆ ప్రాంతంలోని పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన నైపుణ్యాలు పెంచడం కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు కాబోతుంది. సెమీకండక్టర్ ప్రాజెక్టు రూ.2,388కోట్ల పెట్టుబడితో ప్రత్యక్షంగా వెయ్యి మందికి, పరోక్షంగా మరికొంత మందికి ఉపాధి అవ కాశాలు రాబోతున్నాయి. రూ.17,912కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పనులకు కూడా ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేస్తారు. కొన్ని పనులను జాతికి అంకితం చేస్తారని తెలిపారు.

## నేరస్తులకు అండగా జగన్‌రెడ్డి

జగన్మోహన్ రెడ్డి నేరస్తులు, హంతకులకు అండగా నిలవడమే అజెండాగా ప్రవర్తిస్తున్నారు. హత్యలు చేసి న వారిని, గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను మాత్రమే జగన్ పరామర్శిస్తున్నారు తప్ప, బాధిత కుటుంబాలను ఎందుకు పరామర్శించడం లేదు? పలాసలో గొర్రెల కాపరిని మాజీ మంత్రి అప్పలరాజు కుమారుడు యాక్సిడెంట్ చేస్తే కేసును తప్పుదోవ పట్టించేందుకు అప్పలరాజు ప్రయత్నించారు. చట్టాన్ని తప్పుదోవ పట్టించాలని ప్రయత్నించిన వ్యక్తిని కూడా జగన్ పరామర్శించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని దుయ్యబట్టారు.

# పొగాకు రైతుకు ఊరట

- కిలోకు రూ.20 వంతున బోనస్
- లో గ్రేడ్‌కు రూ.188 కోట్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం
- 94 మిలియన్ కిలోలకు లోటు భర్తీ
- అన్ని రకాల గ్రేడ్‌లకు బేస్ ధరలు
- వేలం కేంద్రాల వారీగా పర్యవేక్షణా కమిటీలు
- కీలకంగా వ్యవహరించిన మంత్రులు డోలా, గొట్టిపాటి

ఒంగోలు(చైతన్యరథం): పొగాకు రైతులను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కదిలాయి. ధరల లోటు భర్తీ పేరుతో లోగ్రేడ్ పంటకు కిలోకు రూ.20 వంతున ఇవ్వాలని నిర్ణయించాయి. అలాంటిపొగాకు రాష్ట్రంలో 94 మిలియన్ కిలోలు ఉన్నట్లు సమాచారం. ఆ మొత్తం పంట ద్వారా దాదాపు రూ.188 కోట్ల మేర రైతులకు దక్కనుంది. అలాగే మేలు, మీడియం, లోగ్రేడ్ వంటి అన్ని రకాలకు బేస్ ధరలను కూడా నిర్ణయించారు. అలా రైతులకు మేలు చేకూరేలా చేయడంలో జిల్లా ప్రజాప్రతినిధుల కృషి ఎంతో ఉంది. మొత్తం వ్యవహారంలో జిల్లాకు చెందిన మంత్రులు స్వామి, రవికుమార్ కీలకంగా వ్యవహరించారు. సమస్య తన వద్దకు వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టారు.

## కేంద్ర మంత్రుల దృష్టికి సమస్య

పొగాకు సమస్యపై దాదాపు 40 రోజు ల క్రితం స్వయంగా సీఎం చంద్రబాబు ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఆ సంద ర్భంగా ఆయన పలు ఆదేశాలు ఇచ్చిన ప్పటికీ ఆశించిన స్థాయిలో అవి అమలు లోకి రాలేదు. దీంతో కేంద్రమంత్రుల దృష్టికి ఈ విష యాన్ని తీసుకెళ్లారు. ఈ అంశంపై రాష్ట్ర మంత్రుల బృందాన్ని ఢిల్లీకి పంపారు. ఆసమయంలో రైతుల ఇక్కట్లను, మార్కెట్ సంక్షోభాన్ని కేంద్ర మంత్రులకు వివరించి వారు సాను కూలంగా స్పందించేలా చేయడంలో జిల్లాకు చెందిన మంత్రులు సఫలీ కృతు లయ్యారు. తదనుగుణంగా కేంద్రప్రభుత్వ వాణిజ్య ఉన్నతాధికారులు ఐదు రోజుల క్రితం రాష్ట్రానికి వచ్చి సీఎంను కలిశారు. ఆ సమయంలో మరోసారి విస్తృత చర్చ సాగింది. పంట ఉత్పత్తి అధికంగా ఉండటం, విదేశీ మార్కెట్ సానుకూ లంగా లేకపోవడంతో మెరుగైన ధరలు ఇచ్చి కొనేందుకు వ్యాపా రులు ముందుకు వచ్చే పరిస్థితి లేదని ప్రభుత్వాలు గుర్తించాయి.

## ధర లోటు భర్తీకి బోనస్

ధరల లోటు భర్తీ కోసం బోనస్, వడ్డీ లేని రుణాలు, ఇతరత్రా అంశాలను పరి శీలనలోకి తీసుకున్నారు. అదే సమయం లో ఇక నుంచి అయినా గ్రేడ్‌లో బేస్ ధర (అంతకన్నా తక్కువకు కొనకుండా) నిర్ణ యించి ధర లోటుకు బోనస్ ఇవ్వాలని ఆ సంద ర్భంగా జిల్లాకు చెందిన మంత్రులు డాక్టర్ స్వామి, గొట్టిపాటి పట్టుబట్టారు. ఈనేపథ్యంలో మేలురకం కిలో రూ.240, మీడి యం గ్రేడ్‌కు రూ.190, లోగ్రేడ్‌కు రూ.110ను బేస్‌ధరలుగా నిర్ణయించారు. లోగ్రేడ్ కొంత మెరుగ్గా ఉండే స్లైమ్‌రకా నికి కిలో రూ.160 తగ్గకుండా కూడా నిర్ణయించినట్లు సమాచారం. అదేసమ యంలో రైతుల వద్ద నిల్వ ఉన్న పంటలో లోగ్రేడ్‌కు ధరలోటు కిందకిలోకు రూ.20 ఇవ్వాలని ప్రభుత్వాలు నిర్ణయించాయి. రాష్ట్రంలో 240 మిలియన్ కిలోల పంట ఉత్పత్తి కాగా ఇప్పటి వరకూ వ్యాపారులు సుమారు 40మిలియన్ కిలోలు కొనుగో లు చేశారు. మిగిలిన పంటలో 94 మిలి యన్ కిలోలు లోగ్రేడ్, 60 మిలియన్ కిలోలకుపైగా మేలు రకం, మరో 45 మిలియన్ కిలోలకు పైన మీడియం గ్రేడ్ ఉంటుందని అంచనా వేశారు.

## వేలం కేంద్రాల వారీ కమిటీలు

మొత్తం 94మిలియన్ కిలోల లోగ్రేడ్ కు కిలో రూ.20వంతున రూ.188 కోట్లు బోనస్ ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే బేస్ ధరల పరిశీలన, గ్రేడ్‌ల మార్పు చేయకుండా పర్యవేక్షణకు వేలం కేంద్రాల వారీ కమిటీలు నియమించనున్నారు. వీటిలో పొగాకు బోర్డు అధికారులతో పాటు వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులు, రైతు, వ్యాపార ప్రతినిధులు ఉండనున్నారు.



## ప్రధాని పర్యటనను
# విజయవంతం చేయాలి




- ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టాలి
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి

విశాఖపట్నం(చైతన్యరథం): విశాఖ పట్నంలో ప్రధాని పర్యటన కార్యక్రమా న్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో విజయవంతం చేయా లని జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పిలుపునిచ్చారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకుఎలాంటి అసౌకర్యం కలగకుండా రవాణా, ట్రాఫిక్ నియం త్రణ, తాగునీరు, వైద్య సేవలు, భద్రత తదితర అంశాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఉత్తరాంధ్ర ప్రజల ఎన్నో ఏళ్ల ఆకాంక్షకు ప్రతి రూపంగా రూపుదిద్దుకున్న అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమా నాశ్రయం ప్రారంభోత్సవం ఈ ప్రాంత అభివృద్ధి చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ఆగస్టు 1న భారత ప్రధానమంత్రి చేతుల మీదుగా జరగనున్న ఈ మహా కార్యక్ర మంలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షలో అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలు సూచనలు చేశారు. రాకపోకలు, తాగునీరు, ఆహా రం, వైద్య సేవలు, భద్రత తదితర అంశాల్లో పకడ్బందీ ఏర్పాట్లు ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి బస్సుల రాకపోకలను సమర్థవంతంగా నిర్వ హించాలని సూచించారు. అన్ని బస్సు లు ఉదయం 9గంటలకల్లా భోగాపురం చేరుకునేలా, ఆయా ప్రాంతాల దూరం మరియు రహదారి పరిస్థితులను బట్టి ఉదయం 6 గంటల నుంచే దశలవారీ గా బయలుదేరేలా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. గ్రామం, మండలం, రూట్ వారీగా బాధ్యతలను స్పష్టంగా కేటాయించి అధికారులు, ప్రజాప్రతి నిధులు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమా వేశంలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్ రాజు, కార్పొరేషన్ చైర్మన్లు సీతంరాజు సుధాకర్, గండి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

## లోకేష్ ఎదుగుదలను చూసి ఓర్వలేక

# మెగా డీఎస్సీపై జగన్‌రెడ్డి అబద్ధాలు

- ఆధారాలు ఉంటే చూపించు.. లేకుంటే నోరు మూసుకో
- లోకేష్ సవాల్ స్వీకరించి ఓపెన్ డిబేట్‌కు రావాలి
- అసూయ, ఈర్ష్య, ద్వేషాలతో ఆరోపణలు చేస్తున్నారు
- బ్రిడ్జ్ అనే గేమ్ కేంద్రం సూచించిన 65 క్రీడల్లో ఒకటి
- కొడాలి ఆడించే క్యాసినోలో మూడు ముక్కలాట కాదు
- ఏ హోదా లేని పేర్ని నాని వంటి వ్యక్తులతో కాదు
- ఆడుదాం ఆంధ్రాలో అవినీతి రోజమ్మకు ముందుంది
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య



మంగళగిరి(చైతన్యరథం): గత ఐదేళ్ల తన పాలనలో ఒక్క అంటే ఒక్క డీఎస్సీ ఉద్యోగం కూడా ఇవ్వని జగన్‌కి 'మెగా డీఎస్సీ' గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమం త్రి చంద్రబాబు మెగా డీఎస్సీ ద్వారా 16,347 మందికి ఉద్యో గాలు ఇచ్చి నిరుద్యోగుల ఇళ్లల్లో వెలుగులు నింపితే..జగన్‌రెడ్డి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను నట్టేట ముంచారని ధ్వజమెత్తారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవా రం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నీట్ పరీక్ష పేపర్ లీక్ అంశానికి, అక్కడ కేంద్ర మంత్రి రాజీనా మా చేశారు. రాష్ట్రంలో పారదర్శకంగా జరిగిన డీఎస్సీపై లేనిపో ని ఆరోపణలు చేస్తూ ఇక్కడ లోకేష్ రాజీనామా చేయాలనడం జగన్ పిచ్చి మాటలు, అవగాహన రాహిత్యానికి నిదర్శనం. అవాకులు చెవాకులు పేలడం ఆయనకు అలవాటుగా మారిందని మండిపడ్డారు.

### జగన్‌రెడ్డికి తెలిసింది పేకాట ఒక్కటే

మెగా డీఎస్సీలో దాదాపు 3.5 లక్షల మంది అభ్యర్థులు ఎంతో ఆశతో పరీక్ష రాశారు. పారదర్శకంగా 16,347 మంది ఎంపిక య్యారు. ఎలాంటి ఆధారాలు లేకుండా, సాక్ష్యాలు లేకుండా మాట్లాడటాన్ని 'వాగడం' కాక ఇంకేమంటారు? స్పోర్ట్స్ కోటాలో, బ్రిడ్జ్ గేమ్‌లో అవకతవకలు జరిగాయంటూ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అసలు ఆయనకి తెలిసింది పేకాట ఒక్కటే. అందుకే ప్రతీ దాన్నీ దాంతో పోలుస్తున్నారు. ఎంతో అనుభవం ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారులు కోనా శశిధర్, అజయ్ జైన్, శాప్ ఎండీ ఎంతో నిష్పాక్షికంగా ఈ ప్రక్రియను నిర్వహించారు. వారి సమర్థతను, ఐఏఎస్ అధికారుల కష్టాన్ని శంకించేలా జగన్ మాట్లాడటం అత్యంత శోచనీయం. సాక్ష్యాధారాలు లేకుండా పిచ్చి మాటలు మాట్లాడటం మానుకోవాలి. మెగా డీఎస్సీ గురించి నీకేం తెలుసని మాట్లాడుతున్నావ్? ఆధారాలు ఉంటే చూపించు, లేదంటే నోరు మూసుకోవాలని ఘాటుగా హెచ్చరించారు. బ్రిడ్జ్ గేమ్‌లో ఒక్క అప్లికేషనూ రాలేదు.. ఆధారాల్లేకుండా మాట్లాడటం జగన్‌కే చెల్లిందని మండిపడ్డారు.

### స్పోర్ట్స్ కోటాపై ఆరోపణలు చిల్లర ప్రచారమే

మెగా డీఎస్సీ స్పోర్ట్స్ కోటాపై మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలన్నీ కేవలం ఆధారాలు లేని అసత్యాలే. రాజకీయ కక్షతో చేస్తున్న చిల్లర ప్రచారమేనని తీవ్రంగా మండిపడ్డారు. స్పోర్ట్స్ కోటా పర్యవేక్షణ బాధ్యతల్లో ఉన్న ఐఏఎస్ అధికారులు భరణి, ఇతర అధికారులు ఏకంగా నాలుగు దఫాలుగా సమావేశమై ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి స్పష్టంగా చెప్పారు. 'రూల్స్ విరుద్ధంగా ఒక్కరంటే ఒక్కరికి కూడా ఉద్యోగం ఇవ్వలేదు' అని ఆధారాలతో చూపించారు. అయినా జగన్ సిగ్గు లేకుండా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. నేను స్వయంగా అరగంట క్రితమే అధికారిణి భరణితో మాట్లాడాను. 'బ్రిడ్జ్ గేమ్‌లో నేను నిపుణుడిని, నాకు స్పోర్ట్స్ కోటా కింద డీఎస్సీ ఉద్యోగం ఇవ్వండి' అని ఒక్కడంటే ఒక్కడు కూడా అప్లికేషన్ పెట్టలేదు. అసలు అప్లికేషనే రానప్పుడు, ఉద్యోగం ఎవరికి ఇచ్చారని జగన్ వాగుతు న్నారు? మిస్టర్ జగన్ నీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉన్నాయా? 'ఫలానా వర్ల రామయ్య బ్రిడ్జ్ సర్టిఫికెట్ పెట్టి ఉద్యోగం అడిగాడు' అని నిరూపించే ధైర్యం నీకు ఉందా? ఒక్క సాక్ష్యం లేని నీ ఆరోప ణల్లో ఏమైనా పస ఉందా? విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ పారదర్శకంగా, రికార్డు స్థాయిలో మెగా డీఎస్సీ నిర్వహించి 16, 347 మందికి ఉద్యోగాలు ఇస్తుంటే... ఆయనకు వస్తున్న ప్రజా దరణను, ఎదుగుదలను చూసి తట్టుకోలేకనే రాజీనామాలు కోరు తున్నారు. సాక్ష్యాధారాలు లేకుండా నోటికొచ్చినట్లు వాగడం ఆయనకే చెల్లింది. నీ మాటల్లో నిజాయితీ ఉంటే ఒక ఆధారమైనా ముందు పెట్టు.. లేకపోతే నిరుద్యోగులతో మైండ్ గేమ్ ఆడి మోసం చేయడం ఆపు ఘాటుగా హెచ్చరించారు.

### జగన్‌రెడ్డి చర్చకు ఎప్పుడొస్తావు..ఇదే సవాల్

మొన్న అసలు ఎమ్మెల్యేగా పోటీ కూడా చేయని ఆ మాజీ ఎమ్మెల్యే ఎక్కడికి వస్తాడు? ఆయనకు ఏం అర్హత ఉందని వస్తా డు? జగన్ అసెంబ్లీ రికార్డుల ప్రకారం కేవలం ఒక సాధారణ శాసనసభ్యుడు మాత్రమే. ఆయనకు కనీసం ప్రతిపక్ష నాయకుడి హోదా లేదా క్యాబినెట్ ర్యాంక్ గానీ లేవు. కౌన్సిల్ అపోజిషన్ లీడర్‌గా బొత్స సత్యనారాయణకి క్యాబినెట్ హోదా ఉందేమో గానీ, జగన్‌కు మాత్రం ఎలాంటి హోదా లేదు. తాడు బొంగరం లేని వ్యక్తులు, హోదా లేని జగన్‌రెడ్డి క్యాబినెట్ మంత్రి హోదాలో ఉన్న లోకేష్‌కి సరిపోరు. మా నాయ కుడు నారా లోకేష్ మెగా డీఎస్సీలో ఎలాంటి అవకతవకలూ జర గలేదని నిరూపించడానికి సిద్ధంగా ఉన్నారు. మరి జగన్.. మీరు ఏ రోజు వస్తారో సమయం చెబితే లోకేష్‌ని సిద్ధంగా ఉంచుతానని సవాల్ విసిరారు.

### బ్రిడ్జ్ గేమ్‌కి, పేకాటకి తేడా తెలియని అజ్ఞానులు జగన్, కొడాలి, పేర్ని నాని

మెగా డీఎస్సీలో స్పోర్ట్స్ కోటాపై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్న వైసీపీ జగన్‌రెడ్డి, ఆయన అనుచరులైన కొడాలి నాని, పేర్ని నానిల అజ్ఞానాన్ని ఎండగడుతూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. గుడివాడలో గతంలో క్యాసినోలు నడిపి, మూడుముక్కలాటలతో ఎన్నో పేద కుటుంబాల జీవితాలను, మహిళల పుస్తెలను తగల బెట్టిన చరిత్ర కొడాలి నాని, పేర్ని నానిలది. గుడివాడ క్యాసినోపై నాడు నిజనిర్ధారణ కమిటీ ఛైర్మన్‌గా నేనే స్వయంగా వెళితే నన్ను అడ్డుకున్నారు. వారికి తెలిసింది కేవలం జూదం, మూడు ముక్కలాట మాత్రమే. బ్రిడ్జ్ గేమ్ అంటే కూడా అదే అనుకుని అవాకులు చెవాకులు పేలుతున్నారు. బ్రిడ్జ్ గేమ్ అనేది పేకాట కాదు. అది తెలివితేటలతో ఆడే 'స్కిల్ గేమ్' అని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు స్వయంగా తీర్పు ఇచ్చింది. అంతే కాదు కేంద్ర ప్రభుత్వానికి చెందిన పర్సనల్ అండ్ ట్రైనింగ్ శాఖ అధికారికంగా గుర్తించిన 65 క్రీడాంశాల జాబితాలో 'బ్రిడ్జ్ గేమ్' కూడా ఉంది. ఈ కనీస జ్ఞానం కూడా లేకుండా జగన్, ఆయన బ్యాచ్ మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని పేర్కొన్నారు.

### బ్రిడ్జ్ గేమ్‌కు ఒక్క దరఖాస్తు లేదు.. అన్యాయం ఎక్కడ?

అసలు బ్రిడ్జ్ గేమ్‌కు సంబంధించి డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో ఒక్కరంటే ఒక్కరు కూడా అప్లికేషన్ పెట్టుకోలేదు. ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. అసలు అప్లికేషనే రానప్పుడు ఏ అక్రమం జరిగింది? సీనియర్ ఐఏఎస్ అధికారులు ముగ్గురు కూర్చొని నాలుగుసార్లు ప్రెస్ మీట్ పెట్టి క్లారిటీ ఇచ్చినా ఇంకా సిగ్గు ఎగ్గు లేకుండా మాట్లాడటం మీకే చెల్లింది. మెగా డీఎస్సీని అడ్డుకోవడా నికి హైకోర్టులో ఏకంగా 241 రిట్ పిటిషన్లు వేయించారు. కానీ హైకోర్టు ఆ పిటిషన్లన్నింటినీ కొట్టేసింది. ప్రతిఒక్క విషయం, ఆన్సర్ కీలతో సహా పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉంది. పారదర్శకంగా ఉద్యోగాలు సాధించుకున్న 16,347 మంది నిరు ద్యోగుల పొట్టకొట్టే యత్నాలు మానుకోండి. సాధారణ ఎమ్మెల్యే హోదా మాత్రమే ఉన్న జగన్, మాజీ ఎమ్మెల్యే అయిన పేర్ని నానికి క్యాబి నెట్ మంత్రి హోదాలో ఉన్న లోకేష్‌ని ప్రశ్నించే అర్హత లేదు. ధైర్యం ఉంటే సుప్రీంకోర్టుకు వెళ్లి ఆధారాలు చూపించాలని హితవుపలికారు. ఉద్యోగాలు రాని కొందరి పేర్లను (దాదాపు 16-17 పేర్లు) అధికారులకు ఇచ్చి ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేదని జగన్‌రెడ్డి అడిగారు. మా అధికారులు ప్రతిఒక్కరి పేరును పరిశీ లించి చట్టప్రకారం జగన్‌రెడ్డికి రాదు, సజ్జల రామకృష్ణారెడ్డికి రాదు, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి రాదు, వైవి సుబ్బారెడ్డికి రాదు, విజయసాయి రెడ్డికి రాదు, ధనుంజయ రెడ్డికి రాదు, కృష్ణమోహన్ రెడ్డికి రాదు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి లేదా ఆయన కొడుక్కి రాదు అని స్పష్టంగా సమాధానమిచ్చారు. విధివిధానాలకు విరుద్ధంగా ఉద్యోగాలు ఇవ్వలేమని చెప్పాక ఏ ధైర్యం ఉండి అబద్ధాలు మాట్లాడుతున్నావ్? అని ప్రశ్నించారు.

### 'బ్రిడ్జ్ గేమ్' కేంద్ర జాబితాలో ఉంది

కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక 65 క్రీడల జాబితాలో 40వ స్థానంలో 'బ్రిడ్జ్ గేమ్' ఉంది. ఇది చంద్రబాబు, నారా లోకేష్, వర్ల రామయ్య తయారు చేసిన లిస్టు కాదు. స్పోర్ట్స్ కోటా కింద 3% హరిజాంటల్ రిజర్వేష న్ ఇచ్చేటప్పుడు ఈ 65 ఆటల సర్టిఫికెట్లను పరిగణించాలనేది కేంద్ర ప్రభుత్వ నిబంధన. బ్రిడ్జ్ అంటే గుడివాడ కొడాలి నాని ఆడించిన మూడుముక్కలాట, మీ క్యాసినోల వ్యవహారం కాదు. ఏప్రిల్ 19, 2025న ప్రభుత్వం జారీ చేసిన జీవో 4 (స్పోర్ట్స్ పాలసీ) ప్రకారం అభ్యర్థుల సర్టిఫికె ట్లను స్క్రీనింగ్ చేయడానికి రెండు అత్యున్నత కమిటీలను ఏర్పాటు చేశాం. శాప్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఇద్దరు సీనియర్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, ట్రైబల్ స్పోర్ట్స్ ఆఫీసర్, సీనియర్ కోచ్/అసిస్టెంట్ డైరెక్టర్ (టెక్నికల్) (ఈ కమిటీ సర్టిఫికెట్ జెన్యూన్‌నెస్, డేట్ ఆఫ్ బర్త్, మెడల్స్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేసి మెరిట్ లిస్ట్ తీస్తుంది) రాష్ట్రస్థాయి కమిటీలో అత్యున్నత స్థాయి ఆఫీసర్లు ఉంటారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ / ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయి అధికారి, సర్వీసెస్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, సంబంధిత రిక్రూటింగ్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ, శాప్ వైస్ ఛైర్మన్/మేనేజింగ్ డైరెక్టర్ ఇన్ని వడపోతల తర్వాత, ఐఏఎస్ అధికారుల సమక్షంలో పారదర్శకంగా జాబితా తయారైతే ఇందులో అవకతవకలు ఎక్కడ జరిగాయి? అని ప్రశ్నించారు.

### నీట్‌కి, నిట్‌కి తేడా తెలియని అజ్ఞాని జగన్

లోకేష్‌కు బ్రహ్మరథం చూసి జగన్‌కు, ఆ బందర్ పిచ్చోడికి (పేర్ని నాని) కడుపుమంటగా ఉంది. నిన్న పునాదిపాడులో లోకేష్ పర్యట నకు నాడు ఎన్టీఆర్ 'చైతన్య రథం' రోజులను గుర్తుకు తెచ్చేలా జనం పోటెత్తారు. ఆ ప్రజాదరణను తట్టుకోలేకే ఈ బురదజల్లే రాజకీయాలు. జగన్‌రెడ్డి ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకుని మెగా డీఎస్సీపై నోరు ఎత్తడం మానుకోండి. లేదు ఇంకా మాట్లాడుతాను అంటే ధైర్యం ఉంటే పేపర్లు పట్టుకుని సెక్రటేరియట్‌కు రా.. మా నాయకుడు లోకేష్ నీ సవాల్‌ను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నారు. మధ్యలో ఆ బోడిది పూసుకునే బ్యాచ్, ఎంట్రీ పాస్ కూడా లేని ఆ మాజీలు 'నేనొస్తా నేనొస్తా' అని ఎగరడం ఆపాలి అని హితవుపలికారు. జగన్ మీడియా ముందుకు వచ్చి 'కేంద్రం లో నీట్‌లో తప్పు జరిగితే మంత్రి రాజీనామా చేశారు' అని మాట్లాడుతున్నారు. అది 'నిట్' కాదురా బాబు.. 'నీట్'. తన సొంత చెత్త పత్రిక, చెత్త ఛానల్‌ను నమ్ముకుని రోజుకో అబద్ధాన్ని కుంభ కోణంలా చిత్రీకరించాలని చూస్తున్నారు. ప్రజలకు మీ చెత్త వార్త లు చదివే ఓపిక లేదు..మీ అబద్ధాలు వినే ఆలోచనా లేదు. మీ మాటలు విని కొరివితో తల గొక్కుకోవడానికి ప్రజలు మళ్లీ సిద్ధంగా లేరని జగన్ గ్రహించాలి. ఇంకా నీకు మెగా డీఎస్సీ మీద ఏమైనా అనుమానాలు ఉంటే... మంత్రి నారా లోకేష్ గారి ఛాంబర్‌కి వస్తావో, లేక తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి వస్తావో నీ ఇష్టం. ఏ రోజు వస్తావో టైమ్ చెప్పు, నీ డౌట్లు అన్నీ తీర్చడానికి లోకేష్ బాబు గారు సిద్ధంగా ఉంటారని సవాల్ విసిరారు.

### రోజమ్మ కొంచెం ఓపిక పట్టు.. విజిలెన్స్ రిపోర్ట్ సిద్ధమైంది

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో 'ఆడుదాం ఆంధ్రా' పేరిట క్రీడాశాఖలో విచ్చలవిడిగా సాగిన అవినీతి పైనా మాట్లాడారు.రోజా నోటికొచ్చినట్టు మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు. గత ప్రభుత్వంలో 'ఆడుదాం ఆంధ్రా'కార్యక్రమంలో ప్రతి విషయంలోనూ భారీ అవకతవకలు జరిగాయి. చివరికి షర్టులకు పెట్టుకునే గుండుసూదులు, పిన్నింగ్ మెషిన్లలో వాడే పిన్స్ కొనుగోళ్ల పేరుతోనూ కోట్లాది రూపాయలు కాజేశారంటే వీళ్ల దోపిడీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. లోపల వేసే పిన్స్ కోసం కూడా రూ.కోటి ఖర్చు చూపించిన ఘనత మీది కాదా? గతంలోమేము రూ.100కోట్ల అవినీతి అనుకున్నాం... కానీ విజిలెన్స్ రిపోర్ట్ చూస్తుంటే రూ. 120కోట్ల కుంభకోణం అని తేలుతోంది. ఇందులో క్రీడల కోసం ఖర్చు పెట్టింది కేవలం రూ.20 కోట్లు కూడా లేదు. మరి మిగతా రూ.100కోట్లు ఎక్కడికి పోయాయి రోజమ్మ? విజిలెన్స్ ప్రాథమిక నివేదిక వచ్చింది. అందులో ప్రధానాంశాలు, ఘోరాలు స్వయంగా చూశాను. తొందరపడకు..ముందుంది ముసళ్ల పండగ. 'ఆడుదాం ఆంధ్రా'దోపిడీ లెక్కలన్నీ విజిలెన్స్ రిపోర్టుతో బయటపడబోతున్నాయి. చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు.

# ఆస్తి కోసం కన్నతల్లినే మోసగించారు

- కుమార్తెపై ప్రజావినతుల్లో బాధితురాలి గోడు
- చట్టబద్ధంగా కొన్నా ఆన్‌లైన్‌లో హక్కులు గల్లంతు
- దొంగ పాస్ పుస్తకాలతో భూమి ఆక్రమణ
- నమ్మి సంతకం పెడితే భూమిని మాయం చేశారు
- అర్జీలు స్వీకరించిన పరుచూరి అశోక్‌బాబు, నెట్టెం



మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో ప్రజలు సమస్యలపై అర్జీలు అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ,టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబు, కృష్ణా జిల్లా డీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురామ్ అర్జీలు స్వీకరించారు. మార్కాపురం జిల్లా చంద్రశేఖ రపురం మండలం ఒబ్బిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన తిరుపతమ్మ సమస్యను వివరిస్తూ తన భర్త పెదకొండయ్యకు నలుగురు అన్నదమ్ములతో కలిసి వచ్చిన భాగాన్ని దాదాపు 40సంవత్సరాలుగా భాగపంపకాల ద్వారా సాగు చేసుకుంటున్నాం. సుమారు 35ఏళ్ల క్రితం భర్త చనిపోవడంతో పెద్ద కుమార్తె పోకా రత్తమ్మ, అల్లుడు తిరుపతయ్యలకు ఇంట్లో ఆశ్రయం కల్పించాం. పెద్ద కుమార్తె రత్తమ్మ 8 ఎకరాల 37 సెంట్ల పొలాన్ని మోసపూరితంగా తన పేరు మీద (ఖాతా నెం.139, 1బీ అడంగల్, పట్టాదారు పాసు పుస్తకాలు) మార్చుకుంది. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించింది.

### భూమిని తగ్గించి నమోదు చేశారు

నంద్యాల జిల్లా రుద్రవరం మండలం ఆలమూరు గ్రామానికి చెందిన రామలక్ష్మమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలోని సర్వే నంబర్ 505లో 4.30 ఎకరాల (సెంట్ల) భూమిని 01-12-2018 తేదీన చట్టబద్ధంగా రిజిస్టర్డ్ దస్తావేజు ద్వారా కొనుగోలు చేశాను. అయితే ప్రభుత్వ ఆన్‌లైన్ రికార్డులలో తనకు చెందిన 4.30 ఎకరాల భూమికిగాను 2.30 ఎకరాలు తగ్గించి కేవలం 2.00 ఎకరాలు మాత్రమే తన పేరు మీద ఆన్‌లైన్ (1బీ/అడంగల్) చేశారు. తగ్గించిన సదరు 2.30 ఎకరాల భూమిని పక్కన ఉన్న 'యాతం. చిన్న బాలయ్య' అనే వ్యక్తి పేరు మీద ఆయనకు ఉండాల్సిన విస్తీర్ణం కంటే అదనంగా ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

### భూమిని నకిలీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు

మార్కాపురంజిల్లా కొనకనమిట్ల మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన తిరుపతయ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. సిద్ధవరం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 265, 213, 262లలో ఉన్న భూమి తమ తాతముత్తాతల కాలం నుంచి మా ఆధీనంలోనే ఉంది. తాము లేని సమయంలో ఉబ్బలసూర్యపాడు గ్రామానికి చెందిన మెట్ట వెంకటరెడ్డి, చైతన్య డెమోలిషర్స్ వారు మరికొందరితో కలిసి దొంగ పాస్ పుస్తకాలు, నకిలీ రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### నమ్మకంగా సంతకం చేయించుకుని భూమి ఆక్రమణ

పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం పుచ్చనూతల గ్రామానికి చెందిన అనంత లక్ష్మీ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. విను కొండలోని బాలాజీ నర్సింగ్ హోమ్ డాక్టర్ బొప్పూడి నాగేశ్వర రావు తమ పేదరికం, అవసరాలను ఆసరాగా చేసుకున్నారు. వైద్య సహాయం, ఆర్థిక సహాయం చేస్తున్నామని నమ్మించి హామీ సంతకాల పేరుతో తమ వద్ద నుంచి సంతకాలు తీసుకున్నారు. ఆ కొందరు అధికారులతో చేతులు కలిపి తమకు చెందిన భూమిని మోసపూరితంగా ఆక్రమించుకుని తమ ఆధీనంలోకి తెచ్చుకు న్నారు. 2021లో ఈ విషయమై ప్రశ్నించగా నష్టపరిహారం చెల్లిస్తానని చెప్పి దాదాపు ఆరేళ్లు గడిచినా ఇప్పటివరకు ఎలాంటి పరిహారం ఇవ్వకుండా, భూమిని తిరిగి అప్పగించకుండా వేధిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

### అక్రమంగా పట్టాదారు పాసుపుస్తకాలు

నంద్యాల జిల్లా రుద్రవరం మండలం నరసాపురం గ్రామానికి చెందిన గుర్రం శంకరయ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..సుమారు 40 సంవత్సరాల క్రితం ప్రభుత్వం తమ గ్రామ పొలంలోని సర్వే నంబర్లు 782-2 (7.73 ఎకరాలు), 783-2 (4.80 ఎకరాలు) మొత్తం 12.53 ఎకరాల ల్యాండ్ సీలింగ్ భూమిని గ్రామానికి చెందిన 9 మంది ఎస్సీ నిరుపేదలకు పట్టాలుగా కేటాయించింది. కొన్ని సంవత్సరాల క్రితం వర్షాభావ పరిస్థితుల వల్ల భూమిని తాత్కాలికంగా బీడుగా ఉంచాల్సి వచ్చిం ది. కొందరు అక్రమార్కులు అధికారులను మభ్యపెట్టి దొంగ తనంగా తమ పేర్ల మీద పట్టాదారు పాసు పుస్తకాలను రాయించుకుని పొలంలోకి అక్రమంగా ప్రవేశిం చారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

ప్రకాశం జిల్లా అద్దంకికి చెందిన కుమ్మితి వెంకటసుబ్బారెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ ఎక్స్-సర్వీస్ మ్యాన్ అయిన తనకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 300చదరపు గజాల(6 సెంట్లు) ఇంటి స్థలం పొందే అర్హత ఉంది. నిబంధనల ప్రకారం జనవరి 27, 2026న జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీస్ ద్వారా అద్దంకి మండల తహశీల్దారు కార్యాలయానికి అర్జీ పంపడం జరిగింది. నెలల తరబడి తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా సరైన సమాధానం ఇవ్వడం లేదు. జగనన్న కాలనీ, వేలమూరిపాడు, ధేనువకొండ పునరావాస కాలనీ, రాజీవ్ కాలనీలలో స్థలం ఇచ్చేం దుకు కుదరదని అధికారులు సాకులు చెప్పారు. చివరకు శింగరకొండ స్టేడియం వద్ద కేవలం 150 చదరపు గజాల స్థలం మాత్రమే ఇస్తామని అద్దంకి ఆర్ఐ తెలిపారు. నిబంధ నల ప్రకారం రావాల్సిన 300 చ॥గజాల స్థలాన్ని తగ్గించడంపై ప్రశ్నిస్తే సరిగా స్పందించలేదు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

# కూటమి ప్రభుత్వంలో ఆలయాలకు పూర్వవైభవం

- రెండేళ్లలో సందర్శించే భక్తులు 70% పెరిగారు
- 692 ప్రాచీన ఆలయాల అభివృద్ధికి సీజీఎఫ్ నిధులు
- 10 దేవాదాయ శాఖ హామీలు నెరవేర్చాం
- టీడీపీ నాయకుడు వేమూరి ఆనంద్ సూర్య



మంగళగిరి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయక త్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ఆలయాలు పూర్వవైభవం సంతరించుకున్నాయని టీడీపీ నాయకులు వేమూరి ఆనంద సూర్య పేర్కొన్నారు. సామా న్య భక్తులకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన అనేక మార్పులతో పల్లెల నుంచి పట్టణాల వరకు రాష్ట్రమంతటా రోజూ పండుగ వాతావరణంతో ఆధ్యాత్మికత వెల్లివిరుస్తోందన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 111 ప్రధాన దేవాలయాల్లో ప్రస్తుతం ముఖ్యమైన 65 ఆలయాల్లో భక్తులకు ఎంతో పవిత్రంగా,పరిశుభ్రమైన వాతావరణంలో అన్నప్రసాద వితరణ జరుగుతోంది.ప్రతిరోజూ సుమారు 80,000 మంది భక్తులకు కడుపునిండా ఆకలితీర్చేలా అన్నదాన ప్రక్రియ నిరంతరం కొనసాగుతోంది. భక్తులకు పెట్టే అన్నదానంలో, ఆలయాల పారిశుధ్యంలో ఎక్కడా రాజీ పడకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు సంవత్సరానికి ఏకంగా రూ.84 కోట్ల భారీ నిధులను కేటాయించి ఖర్చు చేస్తున్నారు. త్వరలోనే మరొక 59 ప్రధాన దేవాలయాల్లో కూడా ఈ నిత్య అన్నదాన ప్రక్రియను ప్రారంభించడానికి పనులు వేగవంతం చేశాం. ఆలయ అధికారులు, అర్చకులు ఎంతో సుహృద్భావ వాతావరణంలో పనిచేస్తూ భక్తులకు అవసరమైన సేవలు, పూజా కార్యక్రమాలు క్రమశిక్షణతో అందిస్తున్నారు. క్యూలైన్లలో క్రమశిక్షణ, నాణ్యమైన ప్రసాదం, మెరుగైన పారిశుధ్యంపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భక్తులందరూ తీవ్ర సంతృప్తిని, ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

### జగన్‌రెడ్డి హయాంలో ఆలయాల్లో అపచారాలు

2024 వరకు అధికారంలో ఉన్న జగన్‌రెడ్డి నాయకత్వంలోని వైసీపీ ఒక 'గొడ్డలి పార్టీ'లా వ్యవహరించిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి శ్రీకాకుళం వరకు అనేక జిల్లాల్లోని ప్రముఖ దేవాలయాల్లోని దేవతామూర్తుల విగ్రహాలను పడగొట్టడం, విరగగొట్టడం వంటి అపచారాలకు పాల్పడ్డారు. ఆలయాలను, అక్కడ పనిచేసే అర్చకులను, సిబ్బందిని నిత్యం హింసించిన ఘనత ఆనాటి వైసీపీ ప్రభుత్వానికే దక్కు తుందని మండిపడ్డారు.

### రెండేళ్లలో వచ్చిన మార్పులు

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కేవలం 16.36 లక్షల మంది మాత్రమే దేవాలయాలను దర్శించుకోగా, కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్ల కాలంలోనే భక్తుల సంఖ్య ఏకంగా 70% పెరిగి 24.75 లక్షలకు చేరిందని వెల్లడించారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి, కోటప్పకొండ, విజయవాడ ఇంద్రకీలాద్రి వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో దసరా ఉత్సవాల సందర్భంగా భక్తుల రాక సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. 13 ప్రాచీన దేవాల యాల్లో జరిగే ముఖ్యమైన వేడుకలను 'రాష్ట్ర పండుగలు'గా ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేం దుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయిస్తోందని తెలిపారు.

### ఆలయాల రూపురేఖలు మార్చేందుకు మాస్టర్ ప్లాన్

భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆలయాల రూపురేఖలను మార్చేందుకు చంద్రబాబు దిశానిర్దేశంలో 'మాస్టర్ ప్లాన్' రూపొందిస్తున్నారు. ఇప్పటికే 7 ప్రధాన ఆలయాల ప్లాన్లకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అడవులు, కొండ ప్రాంతాల్లో ఉన్న ఆలయాలకు భక్తులు సునాయసంగా చేరుకోవడానికి దేవా దాయ, అటవీ, పర్యాటక (టూరిజం), రవాణా (ట్రాన్స్‌పోర్ట్) శాఖలతో కలిపి ఒక ప్రత్యేక సమన్వయ కమిటీని ఏర్పాటు చేయబోతున్నాం. తమ పిల్లల చదువుదైవ సన్నిధిలో ప్రారంభం కావా లని కోరుకునే తల్లిదండ్రుల కోసం 2026 ఉగాది నుంచి ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాం. ఇప్పటికే పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన దాదాపు 50,000 మంది చిన్నారులకు ఉచితంగా అక్షరాభ్యాసం నిర్వహిం చడం జరిగింది.

### ధూప దీప నైవేద్య నిధులు పెంపు

చిన్న ఆలయాల్లో నిత్య పూజలు, ధూప దీప నైవేద్యాలు ఆగిపోకుండా ఉండేందుకు గతంలో ఇస్తున్న రూ.5,000 భత్యాన్ని కూటమి ప్రభుత్వం రూ.10,000లకు పెంచింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 6,137 దేవాలయాల కోసం అదనంగా రూ.73కోట్ల నిధులను వెచ్చించి ధార్మిక వ్యవస్థ గౌరవాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. గత 'గొడ్డలి పార్టీ'పాలనలో పట్టించుకోని 692ప్రాచీన ఆలయాల అభివృద్ధికి కామన్ గుడ్ ఫ్రంట్ ద్వారా చరిత్రలోనే మొదటిసారిగా రూ.813కోట్లు కేటాయించి పనులు చేపట్టాం. పల్లెల్లో ఆధ్యాత్మిక వాతావరణం, ఆధ్యాత్మిక భావన పెంచడానికి రాష్ట్రవ్యాప్తంగా 5,000 భజన మందిరాల నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో భాగంగా మొదటి విడతలో 1,270 భజన మందిరాల నిర్మాణం కోసం రూ.267 కోట్ల నిధులను ఇప్పటికే ప్రభుత్వం విడుదల చేసిందని వివరించారు.

### ధర్మకర్తల మండలి నియామకంలో మార్పులు

చంద్రబాబు చొరవతో ఆలయ ధర్మకర్తల మండలుల (ట్రస్ట్ బోర్డులు) నియామక చట్టంలో విప్లవాత్మక మార్పులు తీసుకొ చ్చాం. ప్రతి ఆలయ ట్రస్ట్ బోర్డులో ఖచ్చితంగా ఒక బ్రాహ్మణ సభ్యుడు, ఒక నాయి బ్రాహ్మణ సభ్యుడికి స్థానం కల్పిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నాం. నిరుద్యోగ వేద పండితులకు ఉద్యోగంవచ్చే వరకునెలకు రూ.3,000 చొప్పున గౌరవసంభావన అందిస్తున్నాం.రూ.50,000 కంటే ఎక్కువ ఆదాయం ఉన్న ఆలయాల్లో పనిచేసే అర్చకుల వేతనాన్ని రూ.10 వేల నుంచి రూ.15 వేలకు పెంచాం. అర్చకులకు కనీసం రూ.25,000 ఆదాయం అందేలా చర్యలు తీసుకుంటున్నాం.

అర్చక స్వాముల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతి ఏటా రూ.9 కోట్ల అదనపు భారాన్ని సంతోషంగా భరిస్తోంది. అర్చకుల ఆరోగ్యం, కుటుంబ అవసరాల కోసం 'అర్చక సంక్షేమ నిధి' ద్వారా పూర్తి చేయూత నిస్తున్నాం. ఎన్నికల సమయంలో దేవాదాయ శాఖకు సంబంధించి ఇచ్చిన 11 ప్రధాన హామీలలో ఏకంగా 10 హామీలను స్వల్ప కాలంలోనే నెరవేర్చిన ఘనత కూటమి ప్రభు త్వానిదే. క్యూలైన్లలో గంటల తరబడి వేచి చూడాల్సిన పనిలేకుండా సామాన్య భక్తులకు సైతం వేగవంతంగా, సులభంగా వేడివేడి అన్న ప్రసాదం, సౌకర్యవంతమైన దర్శనం లభించేలా ప్రతి ఆలయంలో మార్పులుచేశాం. 2019-2024 మధ్య జరిగిన అరాచకాల నుంచి ఆలయ వ్యవస్థను నిలబెట్టి భక్తులలో నమ్మకాన్ని నింపిన ఘనత చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ప్రశంసించారు.

# నెరవేరిన నిరుద్యోగుల ఆశలు

## మెగా డీఎస్సీతో విద్యా వ్యవస్థలో నవశకం ◆ 148 రోజుల్లోనే రికార్డు నియామకాలు

## ఓర్వలేకే కూటమి ప్రభుత్వంపై 'గొడ్డలి' పార్టీ విష ప్రచారం

నిరుద్యోగ యువత ఆకాంక్షలను గుండెల్లో పెట్టుకున్న కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీలో రికార్డుస్థాయిలో పోస్టులు భర్తీ చేసి విద్యా రంగంలో నవశకానికి నాంది పలికింది. కేవలం ఎన్నికల హామీగా కాకుండా అధికారంలోకి వచ్చినవెంటనే ఉపాధ్యాయ నియామకాల ఫైలుపై ముఖ్యమంత్రి మొదటి సంతకం చేయడం నిరుద్యోగుల పట్ల ప్రభుత్వానికి ఉన్న అంకితభావానికి నిదర్శనం. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు భర్తీ చెయ్యటం కేవలం ఒక నియామక ప్రక్రియ మాత్రమే కాదు... గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నిర్వీర్యమైన విద్యా వ్యవస్థను మళ్లీ గాడిలో పెట్టే ఒక బృహత్తర యజ్ఞం.

గొడ్డలి పార్టీ తన ఐదేళ్ల పాలనలో నోటిఫికేషన్ల పేరుతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడింది. చివరకు అరకొర పోస్టులతో కంటితుడుపు చర్యగా డీఎస్సీని మార్చేసి నిరుద్యోగులను నట్టేటముంచింది. ఆనాడు క్యాలెండర్లపేరిట కాలక్షేపంచేస్తూ యువతను వంచించిన జగన్‌రెడ్డి ముఠా నేడుకూటమి ప్రభుత్వం సాధించిన ఈచారిత్రాత్మక విజయాన్నిచూసి ఓర్వలేక అవాస్తవాలతో బురద జల్లడానికి ప్రయత్నించడం హేయమైన చర్య. తమ హయాంలో ఒక్కటంటే ఒక్క డీఎస్సీని కూడా పద్ధతిగా నిర్వహించలేని వారు కూటమి ప్రభుత్వం కేవలం 148 రోజుల్లోనే రికార్డు స్థాయిలో నియామకాలు పూర్తిచేస్తే అనవసరపు అపవాదులు వేస్తూ సంకుచిత మనస్తత్వాన్ని బయట పెట్టుకుంటున్నారు. ఇప్పటికే ఎంపికైన అభ్యర్థులు ప్రశాంతంగా ఉద్యోగాల్లో చేరి విధులను నిర్వర్తిస్తున్న తరుణంలో వారి ఆనందాన్ని చూసి ఓర్వలేక విష ప్రచారానికి తెరలేపడం, గొడ్డలి పార్టీకి యువతకు ఉద్యోగాలు రావటం ఇష్టం లేదనే దానికి నిదర్శనం.

### అడ్డంకులను అధిగమించి...

ప్రభుత్వ పాఠశాలల బలోపేతాన్ని బాధ్యతగా తీసుకున్న కూటమి ప్రభుత్వం వేలాది మంది ఉపాధ్యాయుల నియామకం ద్వారా ప్రభుత్వ విద్యకు పూర్వవైభవం తెస్తోంది. మెగా డీఎస్సీ వేలాది నిరుద్యోగ కుటుంబాలకు ఆర్థిక భరోసాతో పాటు లక్షలాది మంది పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది వేసింది. నిరుద్యోగులకు ఎలాగైనా ఉద్యోగాలు రాకూడదనే దుర్బుద్ధితో నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి కోర్టుల్లో ఏకంగా 240 కేసులు వేసి అడ్డుకోవాలని చూశారు. గౌరవ న్యాయస్థానాలు ప్రభుత్వ విధానాలకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో గొడ్డలి పార్టీకి కోర్టుల్లోనే గట్టి చెంపదెబ్బ తగిలింది.

### సాంకేతిక భద్రతతో ప్రశ్నపత్రాల గోప్యత

మెగా డీఎస్సీ ప్రక్రియ అంతా నిబంధనల ప్రకారం అత్యంత పారదర్శకంగా సాగింది. ప్రశ్నపత్రాల తయారీ, భద్రత, అప్‌లోడ్ ప్రక్రియలను పూర్తి గోప్యంగా ఉంచారు. ఎస్‌సీఈఆర్టీ నిపుణులు ప్రత్యేక భద్రతా గదిలో 42వేల ప్రశ్నలను రూపొందించగా పాస్‌వర్డ్‌లను ప్రతిరోజూ మార్చుకుంటూ భద్రతను పటిష్టం చేశారు. అవుట్ సోర్సింగ్ లేదా కాంట్రాక్టు ఉద్యోగులకు ఎలాంటి యాక్సెస్ ఇవ్వకుండా ప్రశ్నల అప్‌లోడ్‌ను కేవలం ఇద్దరు రెగ్యులర్ ఉద్యోగులే ఎన్‌క్రిప్టెడ్ పద్ధతిలో నిర్వహించారు. ప్రతి సెషన్‌లో ప్రశ్నలు ర్యాండమైజేషన్ ద్వారా రావడంతో లీకేజీకి అస్సలు అవకాశమే లేకుండా చేశారు. అభ్యర్థుల అభ్యంతరాలు, టెట్ వెయిటేజీ, సర్టిఫికెట్ వెరిఫికేషన్, రిజర్వేషన్ల అమలు వంటి అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే తుది ఎంపిక జాబితా రూపొందించారు తప్ప మెరిట్ లిస్టు ఎక్కడా రద్దు కాలేదు.

### సామాజిక న్యాయం-గ్రీవెన్స్ వ్యవస్థకు పెద్దపీట

తుది ఎంపిక జాబితాలను అధికారిక వెబ్‌సైట్‌లో ప్రచురించడంతో పాటు అభ్యర్థుల వ్యక్తిగత లాగిన్‌లలో ఉంచారు, వారి సెల్‌ఫోన్లకు సైతం మెసేజ్‌ల ద్వారా సమాచారం పంపారు. స్కోర్లు పంపించలేదనడం పూర్తిగా దుష్ప్రచారమే. రాష్ట్ర చరిత్రలోనే మొదటిసారిగా ఎస్సీ వర్గీకరణతో పాటు మహిళ, దివ్యాంగులు, క్రీడా కోటాలకు సంబంధించిన హారిజాంటల్ రిజర్వేషన్లను పక్కాగా అమలు చేస్తూ ప్రతిఅంశాన్నీ ఆన్‌లైన్‌లో పెట్టారు. వెయిటింగ్ లిస్టుల గందరగోళం లేకుండా ఒక పోస్టుకు ఒకరు చొప్పున 1:1 నిష్పత్తిలోనే అభ్యర్థులను పిలిచారు. సర్టిఫికెట్ల పరిశీలనలో ఎవరైనా విఫలమైతే ఆ కింద ఉన్న తదుపరి అర్హులైన అభ్యర్థులకు మాత్రమే నిబంధనల ప్రకారం అవకాశం కల్పించారు. అభ్యర్థుల సమస్యల పరిష్కారం కోసం జోనల్, రాష్ట్ర, ఫైనల్ అప్పీలేట్ అథారిటీలతో కూడిన మూడు స్థాయిల గ్రీవెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేసి 33,830 ఫిర్యాదుల ను నిబంధనల ప్రకారం పరిష్కరించి ప్రతి ఒక్కరికీ న్యాయం చేశారు.



**కరెంట్ అనాలిసిస్**

తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం

స్వరూప, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

### నిబంధనల ప్రకారమే ఎంపిక

ఈ ఎంపికలు కేవలం మెరిట్ ర్యాంకు ఆధారంగా మాత్రమే జరగవు. అభ్యర్థి కేటగిరీ, రోస్టర్ విధానం, హారిజాంటల్ రిజర్వేషన్లు, మహిళలు, దివ్యాంగులు, క్రీడాకారులు, మాజీ సైనికులకు వర్తించే నిబంధనల ఆధారంగా తుది ఎంపికలు జరుగుతాయి. అందుకే కొందరు అభ్యర్థులకు మంచి ర్యాంకులు వచ్చినప్పటికీ... వారి కేటగిరీలో ఉన్న పోస్టుల సంఖ్య, రిజర్వేషన్ పరిమితుల కారణంగా ఎంపిక సాధ్యం కాలేదనే వాస్తవాన్ని గ్రహించాలి.

### స్పోర్ట్స్ కోటా

కూటమి ప్రభుత్వం 2024 డిసెంబరులోనే పారదర్శకమైన స్పోర్ట్స్‌పాలసీని తెచ్చింది.తొలిసారి స్పోర్ట్స్ కోటాలో 3శాతం రిజర్వేషన్ పెంపుతో 431పోస్టులు కేటాయించగా 3,600 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 382 మంది ఎంపిక రాష్ట్ర స్థాయి కమిటీ నిబంధనల ప్రకారం జరిగింది. క్రీడల స్థాయి, సాధించిన పతకాల ఆధారంగా జీవోల ప్రకారం అధికారుల సమక్షంలో ఒకటికి రెండుసార్లు స్క్రూటినీ జరిగాకే అర్హులను ఎంపిక చేశారు. 2011 నుంచి స్పోర్ట్స్ సర్టిఫికెట్లను జారీ చేసేది ఫెడరేషన్లు, యూనివర్సిటీలే తప్ప క్రీడలశాఖో లేదా 'శాప్'కాదనే కనీస జ్ఞానం ప్రతిపక్షానికి లేదు. కేంద్ర ప్రభుత్వం గెజెట్ నోటిఫికేషన్ ద్వారా దేశవ్యాప్త ఉద్యోగాల కోసం ఆమోదించిన 65 ఆటల జాబితానే పోర్టల్‌లో ఉంచారు తప్ప ఇందులో కూటమి ప్రభుత్వం సొంతంగా చేర్చిన ఆట ఒక్కటి కూడా లేదు.

### బ్రిడ్జ్ క్రీడపై ప్రతిపక్ష అజ్ఞానం

చెస్ లాగానే బ్రిడ్జ్ కూడా ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఏషియా, అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ గుర్తించిన ఒక వ్యూహాత్మకమైన ఆట. 2018 ఆసియా క్రీడల్లో ఈ ఆటను అధికారికంగా చేర్చారు. మన దేశం అందులో మెడల్స్ కూడా సాధించింది. అంతర్జాతీయ స్థాయిలో దేశ ప్రతిష్టను పెంచిన ఒక క్రీడను వీధుల్లో ఆడే జూదం తరహా పేకాటతో పోల్చడం గొడ్డలి పార్టీ నేతలకు అంతర్జాతీయ నియమావళి పట్ల ఉన్న కనీస అవగాహన రాహిత్యాన్ని బట్టబయలు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనలను మెగా స్కామ్ అని ప్రచారం చేస్తున్న వైసీపీ నేతలకు రాజ్యాంగంపై గానీ, పరిపాలనా నియమాలపై గానీ కనీస జ్ఞానం కూడా లేదని అర్థమవుతోంది.

### బ్రిడ్జ్ గేమ్ కింద భర్తీ జరగలేదు

బ్రిడ్జ్ గేమ్ కింద మెగా డీఎస్సీలో ఎవ్వరికీ ఉద్యోగాలు ఇవ్వలేదు. ఆ సర్టిఫికెట్‌తో ఒక్కరంటే ఒక్క అభ్యర్థి కూడా ఎంపిక కాలేదు. అసలు ఆ కేటగిరీ కింద నిర్దేశిత సీనియర్ లెవెల్ మెరిట్ ఉన్న దరఖాస్తులే రాలేదు. ఇవ్వని ఉద్యోగాలను ఇచ్చినట్లు సృష్టించి ఒక ప్రతిష్టాత్మక క్రీడను బజారుకీడ్చి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూడటం వైసీపీ దిగజారుడుతనానికి పరాకాష్ట.

### జగన్మోహన్‌రెడ్డి దగా డీఎస్సీ

ఐదేళ్ల పాలనలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వలేకపోయారు. ప్రైవేట్ ఉద్యోగాలూ కల్పించలేకపోయారు. 2019 ఎన్నికల ముందు 2.30లక్షల ఉద్యోగాలు, 23వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ఇస్తానని నమ్మించి మోసం చేశారు. ఐదేళ్ల పాటు ఒక్క డీఎస్సీ ఇవ్వకుండా కాలం గడిపి చివరికి 2024 ఎన్నికలకు కేవలం రెండు నెలల ముందు 6,100 పోస్టులతో కంటితుడుపు నోటిఫికేషన్ ఇచ్చారు. టెట్, డీఎస్సీ పరీక్షలను కలిపి ఇచ్చి అభ్యర్థులను గందరగోళానికి గురిచేసి నిరుద్యోగుల జీవితాలతో ఆటలు ఆడారు. నోటిఫికేషన్ ఇచ్చిన 30 రోజుల్లోనే పరీక్షలు పెట్టాలని చూసిన అనాలోచిత నిర్ణయాలు జగన్మోహన్ రెడ్డికే చెల్లాయి. 2013లోనే రద్దు చేసిన 'అప్రెంటీస్ విధానాన్ని' జగన్ రెడ్డి మళ్లీ తెచ్చారు. అంటే డీఎస్సీ ద్వారా ఉద్యోగం సాధించినా రెండేళ్ల పాటు పూర్తి జీతం ఇవ్వకుండా కేవలం అరకొర గౌరవవేతనంతో ఉపాధ్యాయులను దగా చేయాలని ప్లాన్ చేశారు. స్కూళ్లలో టీచర్లు లేకుండా బడులను ఉద్ధరించేశానని చెప్పుకోవడం జగన్ రెడ్డి చిత్తశుద్ధికి నిదర్శనం.

### గ్రూప్-1 గోల్‌మాల్ - కారుణ్య నియామకాల స్కామ్

2018లో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రూప్-1 ప్రక్రియను ప్రారంభిస్తే... ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. ఆ పేపర్లను ఏ విధంగా దిద్దించారో చూసి ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాదు భారతదేశంలోని అఖిల భారత సర్వీస్ అధికారులు కూడా ముక్కున వేలేసుకున్నారు. అర్హత లేని వారి హ్యాండ్‌రైటింగ్స్ ఇచ్చి, ఇళ్లల్లో పనిచేసే వాళ్ళు, డ్రైవర్లు, రిక్షా తొక్కేవాళ్ళు, ఆటో నడిపే వాళ్లతో గ్రూప్-1 లాంటి అత్యున్నత పరీక్ష పేపర్లను దిద్దించారు. కోర్టు ఆదేశాల ప్రకారం వారిని నాన్-ఫోకల్ పోస్టులకు బదిలీ చేయాల్సి వచ్చింది. ఆయా కుటుంబాల్లో గందరగోళానికి కారణం జగన్మోహన్ రెడ్డే.

జగన్ ముఖ్యమంత్రిగా ఉండగానే కడప జిల్లా పరిషత్‌లో జరిగిన కారుణ్య నియామకాల్లో మరో దారుణమైన స్కామ్‌కు తెరలేపారు. ఆయా కుటుంబాల్లో ఎవరూ చనిపోకపోయినా... వైసీపీ పెద్దల అండదండలతో, అధికారుల వత్తాసుతో 15 మందికి ఫేక్ కారుణ్య నియామకాలు ఇచ్చారు. ఒక్కొక్కరి దగ్గర 10 నుంచి 20 లక్షల రూపాయల వరకు లంచాలు దండుకుని ఈ అక్రమ ఉద్యోగాలు కట్టబెట్టారు. 2024 ఎన్నికలకు కొద్దిరోజుల ముందు వైసీపీ హయాంలో విద్యా శాఖ మంత్రి, ప్రభుత్వం కలిసి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దాదాపు 2వేల మంది టీచర్ల బదిలీలకు డైరెక్ట్ ఆర్డర్లు ఇచ్చారు. వాటి వెనుక ఏకంగా 50 కోట్ల రూపాయల లంచాలు చేతులు మారాయి. కానీ అంతలోనే ఎన్నికల కోడ్ రావడంతో ఆ ఆర్డర్లు ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక దీనిపై సమగ్ర పరిశీలన జరపగా... విద్యా శాఖను ఎంతలా భ్రష్టు పట్టించారో, ఏ స్థాయిలో డబ్బులు వసూలు చేశారో ఆధారాలతో సహా దొరికిపోయారు.

### రాజశేఖర్‌రెడ్డి హయాంలో డీఎస్సీ కుంభకోణం

2004 నుంచి 2009 వరకు జగన్మోహన్‌రెడ్డి తండ్రి రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2006లో రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ పరీక్షలు నిర్వహించారు. కడప జిల్లాలో పరీక్షలు ముగిసి, ఓఎంఆర్ షీట్ల మూల్యాంకనం పూర్తయిన తర్వాత.. అభ్యర్థుల జీవితాలను నాశనం చేస్తూ జగన్ మేనమామలు, సమీప బంధువులు, రక్తసంబంధీకులు కోట్లాది రూపాయల కుంభకోణానికి తెరలేపారు. 2006 సెప్టెంబర్‌లో పరీక్షలు జరిగాక కడప నుంచి హైదరాబాద్‌కు ఓఎంఆర్ షీట్లను తరలిస్తున్న సమయంలో నాటి డిప్యూటీ డీఈవోలు ఎల్లారెడ్డి, సత్యనారాయణమూర్తి లను జగన్ బంధువులు ట్రాప్ చేసి లొంగతీసుకున్నారు. వారిని ఒక హోటల్‌కు తరలించి అక్కడ ఒక్కో ఉద్యోగానికి 5-10 లక్షల రూపాయల వరకు లంచాలు రాబట్టారు. డబ్బులు ఇచ్చిన వారికి కావలసినట్లుగా ఓఎంఆర్ షీట్లలో మార్కులు దిద్ది అర్హులైన నిరుద్యోగుల పొట్టకొట్టారు. ఈ దారుణమైన కుంభకోణంపై కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నెం.12/07 నమోదైంది. కడప జిల్లా నిరుద్యోగ ఉపాధ్యాయుల జీవితాలు రోడ్డునపడ్డాయి. సొంత జిల్లాలోనే ఇంత పెద్ద స్కామ్ చేసి నిరుద్యోగులను ముంచేసిన చరిత్ర ఉన్నది జగన్ కుటుంబానికి. 2006 డీఎస్సీ అక్రమాలు, గ్రూప్-1 పేపర్ల గోల్‌మాల్, కడప జడ్పీ స్కామ్.. ఇవన్నీ నిరుద్యోగుల జీవితాలతో జగన్ కుటుంబం ఆడుకున్న దగాకు నిదర్శనం. తండ్రీకొడుకులు ముఖ్యమంత్రులుగా ఉండి రాష్ట్ర సంపదను దోచుకుని లక్షల కోట్లు సంపాదించారు.

### లీగల్ యాక్షన్ తప్పదు

ప్రతి అంశంలో పారదర్శకత, జవాబుదారీతనానికే కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. జీవోలను దాచిపెట్టడం, సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచకుండా గోప్యంగా వ్యవహరించడం గొడ్డలి పార్టీ సంస్కృతి అయితే... ప్రజలకు సంబంధించిన ప్రతి నిర్ణయాన్ని బహిరంగంగా ఉంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. మెగా డీఎస్సీ నియామకాల ప్రక్రియకు సంబంధించిన వివరాలు, మెరిట్ లిస్టులు,ఆన్సర్ కీలు, గ్రీవెన్స్ పరిష్కార విధానం, ఎంపిక ప్రక్రియ వరకు అన్ని వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచి కూటమి ప్రభుత్వం తన నిజాయితీని నిరూపించుకుంది. విమర్శకుల ఆరోపణలను కాలగర్భంలో కలిపేస్తూ రాష్ట్ర విద్యా వ్యవస్థను దేశంలోనే ఆదర్శంగా నిలబెట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.

ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా, సాంకేతిక భద్రతా ప్రమాణాలతో, న్యాయపరమైన నిబంధనలను పూర్తిగా పాటిస్తూ రికార్డు సమయంలో పూర్తిచేసిన ఈ మెగా డీఎస్సీ నియామకాలపై ఉద్దేశపూర్వకంగా అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం, ఉద్యోగాలు సాధించి విధుల్లో చేరిన వేలాది మంది యువత ప్రతిభను కించపరచడం, ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల్లో అనవసర అనుమానాలు సృష్టించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన ప్రతి అభ్యర్థి వెనుక కష్టం ఉంది, పట్టుదల ఉంది, ప్రతిభ ఉంది. ఆ విజయాలను అవమానించడానికి చేసే కుట్రలను యువత ఎప్పటికీ అంగీకరించదు. మెగా డీఎస్సీ ద్వారా జరిగిన చారిత్రాత్మక నియామకాలపై కుట్రలు, కుతంత్రాలు, తప్పుడు ప్రచారాలు ఎంత చేసినా ప్రజలు నమ్మరు. ఉద్యోగాలు సాధించిన యువత విజయం ముందు అవన్నీ నిలబడలేవు.

# జగన్ అండతో మాజీ ఎమ్మెల్యే ముస్తఫా ఆగడాలు

- నేర చరిత్ర ఉన్న ఆయన క్లీన్‌చీట్‌కు యత్నిస్తున్నాడు
- కుమారుడు బషీర్ ఆగడాలు మితిమీరి పోయాయి
- కిడ్నాప్ చేసి డబ్బులు వసూలు చేయడం దుర్మార్గం
- ముస్తఫా కుటుంబం ప్రజారోగ్యంతో ఆటలాడింది
- వారి ఆగడాలపై జగన్‌రెడ్డి ఏ విధంగా స్పందిస్తారు
- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం.ఎస్.బేగ్

మంగళగిరి(చైతన్యరథం): గొడ్డలి పార్టీ అధినేత జగన్‌రెడ్డి తరహాలోనే వాళ్ల నాయకుల ఆగడాలు ఒక్కొక్కటీ బయటపడుతు న్నాయని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం.ఎస్.బేగ్ ధ్వజమెత్తా రు. అందుకే తాజాగా గుంటూరు వైసీపీ మాజీ ఎమ్మెల్యే ముస్తఫా కుమారుడు బాసీర్ ఉదంతమే నిదర్శనమని చెప్పుకొచ్చారు. జగన్ ప్రోద్బలంతోనే బషీర్ వ్యాపార స్థుడిని కిడ్నాప్ చేసి డబ్బులు వసూలు చేశారని మండిపడ్డారు. గతంలో వైసీపీ అధికారంలో ఉండగా ముస్తఫా కుటుంబం ప్రజా ఆరోగ్యంతో వ్యాపారం చేసిందని దుయ్యబట్టారు. హానికరమైన సబ్బులు, గుట్కాలు తయారీ చేసి లక్షల సంఖ్యలో ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీశారని ధ్వజమెత్తారు. ముస్తఫా కుమారుడిపై కిడ్నాప్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, బెది రింపు కేసులు నమోదు కావడం అత్యంత తీవ్రమైన విషయం. బషీర్ వ్యాపారస్థుడని కిడ్నాప్ చేసి బెదిరిం చడం వైసీపీ నీచ సంస్కృతి మరోసారి బట్టబయ లైంది. నూజివీడుకు చెందిన పొగాకు వ్యాపారస్థుడని కిడ్నాప్ చేసి నడి రోడ్డుపై బెదిరింపులకు దిగాడంటే వారి ఆగడాలు ఏ రూపంలో ఉన్నాయో అర్థం చేసు కోవచ్చు. ముస్తఫా కుటుంబం గతంలో అనేక అక్ర మాలు, ప్రజారోగ్యంతో వ్యాపారం చేశారు. హెర్బల్ సోప్ ఫ్యాక్టరీ, పొగాకు ఫ్యాక్టరీల పేరుతో ముస్తఫా తన కుటుంబం ఒక పెద్ద స్కామ్ చేసింది. ఒక మాఫి యా సామ్రాజ్యంలా కుటుంబం మొత్తం స్కామ్ చేశారు. ప్రజలు ఉపయోగించే సోప్‌లో హానికరమైన సింథటిక్ రసాయనాలు వాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని



దెబ్బతీశారు. గతంలో ఈ కంపెనీ లపై పెద్దఎత్తున ఐటీ రైడ్స్ జరిగాయి. అధికారం అండతో తప్పించుకున్నారని తెలిపారు.

### కేసుల నుంచి తప్పించుకునేందుకు కుమార్తెను తెస్తున్నారు

ముస్తఫా కేసులు నుంచి తప్పిం చుకోవడానికి తన కుమార్తెను రాజకీయాల్లోకి దించుతున్నారు. నేర చరిత్ర ఉన్న ముస్తఫా క్లీన్ చీట్ కోసం ప్రయత్నిస్తున్నాడు. తమ కుమార్తెకు గ్రీన్ కార్డు ఉండ టంతో కేసులు బయటపడితే సులువుగా విదేశాలు వెళ్లిపోవచ్చని ఆలోచనలో ఉన్నారు. వైసీపీ పార్టీ అధినేత జగన్‌రెడ్డి నీచ సంస్కృతి వాళ్ల పార్టీ నాయకులకు వచ్చింది.

ఈ కిడ్నాప్ వ్యవహారంలో మాజీ ఎమ్మెల్యే ముస్తఫా కూడా అధికారులతో ఫోన్ మాట్లాడిన కాల్ డేటా కూడ బయటకు రావాలి. ఒక కుమారుడు చేసిన తప్పుకి ముస్తఫా సమర్థించుకొంటున్నాడు. "ప్రజా ఆరోగ్యంతో చెలగాటం ఆడిన ముస్తఫా కుటుంబం ఇవాళ కిడ్నాప్‌లు, బెదిరింపులకు దిగుతుంది. దీనిపై జగన్‌రెడ్డి వెంటనే స్పందించాలి. ఈ అరాచక ముఠాలపై ఏం సమాధానం చెప్పాలి. వ్యాపారస్థులకు వెంటనే క్షమాపణ చెప్పాలి. వ్యాపారస్థులు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునేలా ఇలాంటి వారి నుంచి ప్రభుత్వం రక్షణ కల్పించాలి. చట్టాలను తమ ఆధీనంలోకి తెచ్చుకునే బషీర్ లాంటి వాళ్లను అరెస్టు చేసి ప్రజల రక్షణ కల్పించాలి. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ముస్తఫా కుటుంబం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# భోగాపురంపై జగన్ క్రెడిట్ చోరీ ఏడుపులు?

ముఖ్యమంత్రి చంద్రబాబు ది క్రెడిట్ చోరీ అంటూ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలు పూర్తి గా సత్య దూరం. అసలు భోగాపురం ఎవరి హయాంలో రూప కల్పన జరిగింది? ఎవరు దాన్ని సాకారం చేశారు? అనే విషయాలను చారిత్రక క్రమం ఆధారంగా విశ్లేషిస్తే ఎవరి పాత్ర ఏమిటో సుస్పష్టమవుతుంది. ఉత్తరాంధ్ర ప్రాంతానికి అంతర్జాతీయ విమానాశ్రయం అవసరమనే ఆలోచనను 1997లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే చంద్రబాబు వెలుగులోకి తెచ్చారు. అప్పటి ఆయన ముందుచూపు ఫలితమే నేడు భోగాపురం రూపందాల్చింది. రాష్ట్ర విభజన అనంతరం 2014-19 మధ్య చంద్రబాబు సీఎంగా ఉన్న సమ యంలో ఈ ప్రాజెక్ట్‌కు అసలు శ్రీకారం చుట్టారు. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అనుమతులు సాధించడం, ప్రాజెక్ట్ కోసం సుమారు 2,700 ఎకరాల భూసేకరణ చేయడం, కేంద్ర ప్రభుత్వ పర్యావరణ అనుమతులు పొందడం, విమానాశ్రయ నిర్మాణానికి పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంలో టెండర్ పిలవడం, తర్వాత ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి 2019 ఫిబ్రవరి 14న సీఎంగా చంద్రబాబు అధికారికంగా శంకుస్థాపన చేయడం జరిగాయి. అసలు ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేసి దానికి కావలసిన మౌలిక అనుమతులు సాధించి, పునాదిరాయి వేసింది చంద్ర బాబే. 2024లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయించి నాణ్యతా ప్రమాణాలతో తొలి దశను ప్రారంభ దశకు తెచ్చారు. భోగాపురం ఎయిర్‌పోర్టుకు రూపకల్పన చేసి, దానికి జీవం పోసి పునాది వేసిన నాయకుడిది క్రెడిట్ చోరీ అనడం హాస్యాస్పదం. ప్రతిపక్షంలో వున్నప్పుడు వ్యతిరేకించిన భోగాపురాన్ని తర్వాత దాన్ని తమ ఖాతాలో వేసుకోవాలని చూడటం జగన్‌రెడ్డి నీచ రాజకీయానికి నిదర్శనం. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన భోగాపురం ఎయిర్‌పోర్ట్ అనేది చంద్రబాబు దార్శనికతకు నిలువెత్తు నిదర్శనమే తప్ప ఎవరికో దక్కాల్సిన క్రెడిట్ కాదు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణ నిజమైన శిల్పి ఎవరో ఉత్తరాంధ్ర ప్రజలకు బాగా తెలుసు.

### క్రెడిట్ కావాలంటే మీ కాంట్రిబ్యూషన్ ఎక్కడ జగన్ రెడ్డీ

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలక మైలురాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ ఆ మైలురాయిని చూపించి పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డి రాజకీయ క్రెడిట్ కొట్టేయాలను కోవడం మాత్రం సాధ్యం కాదు. భోగాపురం ప్రాధాన్యతను గుర్తించడం ఒక విషయం అయితే దానిని నేల మీదకు తీసుకురావడం మరో విషయం. ప్రాజెక్టు అవసరాన్ని చెప్పడం కాదు... ఆ ప్రాజెక్టును కార్యరూపంలోకి తీసుకురావడానికి రాజ కీయ సంకల్పం అవసరం. భోగాపురం ఎయిర్‌పోర్టు విషయంలో తాను చేసిన కృషి ఏమిటో చెప్పుకోవడా నికి అవకాశంలేకపోయినా జగన్‌రెడ్డి ఇప్పుడు ఎయిర్ పోర్టు ప్రారంభం వేళ దాని క్రెడిట్‌లో వాటా కోరు కోవడం అత్యాశే అవుతుంది. క్రెడిట్ చోరీ అంటూ జగన్ చేస్తున్న ప్రకటనలను ప్రజలు చూడరు ప్రాజెక్టు పురోగతిని చూస్తారు. ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కలను ఎవరు ఎంతకాలం మాట్లాడారన్నది కాదు. ఎవరు దాన్ని సాకారం చేసే దిశగా ముందుకు నడి పారన్నదే ప్రజలు చెప్పుకొంటారు. భోగాపురంలో మీకు క్రెడిట్ కావాలంటే మీ కాంట్రిబ్యూషన్ ఎక్కడ జగన్‌రెడ్డీ అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలకమని ఇప్పుడు చెప్పడం తేలికే. కానీ ప్రజలకు కావాల్సింది విమానాశ్రయం పూర్తయి విమానాలు ఎగరడం.భోగా పురం విషయంలో భూసేకరణ, అనుమతులు, నిర్మా ణం, పెట్టుబడులు, పనుల పురోగతి వంటి అంశాల్లో ఎవరి హయాంలో ఏం జరిగిందో ప్రజలకు కావాలి. భోగాపురం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలకం అని చెప్పడంలో తప్పులేదు. ఈ ప్రాజెక్టు నిర్మాణ క్రెడిట్ అడిగే ముందు దాని కోసం తమ ప్రభుత్వం చేసిన కాంట్రిబ్యూషన్ ఏమిటో జగన్‌రెడ్డి ప్రజలకు చెప్పాలి.

### భోగాపురంలో ఏరో సిటీ నిర్మాణం ఆర్థికంగా లాభదాయకం కాదన్న జగన్

భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధం కాగానే ఇదంతా తన క్రెడిట్ అంటూ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు. నిజంగా జగన్‌కు చిత్తశు ద్ధి ఉంటే భోగాపురం విమానాశ్రయం ఎప్పుడో పూర్తయ్యేది. 2019 ఫిబ్రవరిలో చంద్రబాబు భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన చేశారు. దాంతో పాటు ఏరో సిటీ, విమానాల నిర్వహణ, రిపేర్లు, ఓవర్ హాలింగ్, విమాన అనుబంధ యూనిట్లు, పైలట్ శిక్షణ, పరిశోధన కేంద్రం ఏర్పాటు వంటి వాటికి ఒప్పందం జరిగింది. ఈ ఎయిర్‌పోర్టును ఒక లాజిస్టిక్స్ హబ్‌గా మార్చాలని నిర్ణయించారు. ఆ సమయంలో ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్‌రెడ్డి ఎర్ర బస్సు కూడా రాని భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మిస్తారా అంటూ ఎగతాళి చేశారు. భోగాపురం బదులు విశాఖలోని విమానాశ్రయాన్ని విస్తరించాలని పనికిమాలిన సలహా ఇచ్చారు. అంతేకాదు భోగాపురంలో రైతులు భూములు ఇవ్వకుండా సొంత పార్టీ నేతలతో కోర్టుల్లో కేసులు వేయించి అడ్డుకున్న జగన్‌కు నేడు క్రెడిట్ చోరీ అనడానికి సిగ్గు అనిపించడం లేదా? 2019లో జగన్ అధికారంలోకి రాగానే భోగాపురం విమానాశ్రయం ఒప్పందాలన్నీ తిరగదోడారు. తెర వెనుక చీకటి ఒప్పందాలు చేసుకున్నారు. భోగాపురంలో ఏరో సిటీ నిర్మాణం ఆర్థికంగా లాభదాయకం కాదని... అంతర్జా తీయ విమానాశ్రయం సరిపోతుందని నివేదికలు తయారు చేయించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జీఎంఆర్‌కు భోగాపురంలో ఇచ్చిన 2,703ఎకరాల్లో 500 ఎకరాలు వెనక్కి తీసుకున్నారు. ఆ భూములను తమ బినామీ కంపెనీలకు ఇచ్చే ప్రయత్నం చేశారు. అసలు విమానాశ్రయం పనులను పట్టించుకోలేదు. తన అధికారం ముగిసే ముందు 2023లో మళ్లీ భోగాపురం విమానాశ్రయానికి జగన్ శంకుస్థాపన చేశారు. భోగాపురంలో పనులు ప్రారంభించకుండానే విశాఖలో విమానాశ్రయం మూసేయాలంటూ తన ఎంపీలతో ఢిల్లీలో లేఖలు ఇప్పించి అయోమయం సృష్టించారు. శంకుస్థాపన సమయంలో తప్ప ఏనాడూ వైసీపీ మంత్రులు, నాయకులు భోగాపురం విమానాశ్రయం ముఖం చూడలేదు. 2024లో కూటమి అధికారంలోకి వచ్చాకనే పనుల్లో వేగం పెరిగింది.

### చంద్రబాబు దార్శనికతకు నిలువెత్తు నిదర్శనం

ఎవరి పాలనలో కదిలింది? ఎవరి హయాంలో నిర్మాణం వేగం పుంజుకుంది? అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన అవసరం వుంది. జగన్ రెడ్డికి క్రెడిట్ కావాలి... కానీ కంట్రిబ్యూషన్ అక్కర్లేదా అంటున్నారు ప్రజలు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణ వేగం పెరిగిందన్న విషయాన్ని కేవలం రాజకీయ నాయకుల మాటలతోనే కాదు. ప్రాజెక్టు నిర్మాణ సంస్థ స్వయంగా విడుదల చేసిన గణాంకాలు తెలుసుకోవాలి. GMR వివరాల ప్రకారం 2025 జూన్ నాటికి ప్రాజెక్టు భౌతిక పురోగతి సుమారు 80 శాతానికి చేరింది.

ఎయిర్‌సైడ్ పనులు 95శాతం, టెర్మినల్ భవనం 72శాతం, ATC టవర్ 87శాతం పూర్తయ్యాయి. 2025 డిసెంబరు నాటికి మొత్తం భౌతిక పురోగతి సుమారు 95.8 శాతానికి చేరింది. ఎయిర్‌సైడ్ పనులు దాదాపు పూర్తయ్యాయి. టెర్మినల్ భవనం 95.5 శాతం, ATC టవర్ 94శాతం పూర్తయ్యాయని GMR వెల్లడించింది.

2024 జూన్ నాటికి 29.7శాతం ఉన్న పని 2025 డిసెంబరు నాటికి 95.8 శాతానికి చేరడం అంటే ఎవరి హయాంలో ఈ ప్రాజెక్టు పురోగతి సాధించిందో తెలుసుకోవాలి. చంద్రబాబుది క్రెడిట్ చోరీ అంటూ జగన్ ఆరోపణలు చెయ్యడం ఆయన అజ్ఞానానికి నిదర్శనం. క్రెడిట్ అనేది తీసుకొంటే వచ్చేది కాదు. ఐదేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్‌ను అరాచక పాలనతో అగాధంలోకి నెట్టి ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, నిర్మాణాలు పూర్తయి ప్రారంభోత్సవాలు చేసుకుంటున్న ప్రాజెక్టులను చూసి ఓర్వలేక జగన్‌రెడ్డి క్రెడిట్ చోరీ అంటూ చేస్తున్న వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు వుంది. ఒక పరిశ్రమ రావాలన్నా, ఒక ప్రాజెక్టు పూర్తి చెయ్యాలన్నా దశాబ్దాల దార్శనికత ఉండాలి. ఇతరుల కష్టాన్ని, మేధస్సును తమ ఖాతాలో వేసుకోవాలని చూడడం మేధో చోరీ అవుతుంది. సీఎం చంద్రబాబుపై చేస్తున్న క్రెడిట్ చోరీ ఆరోపణలను చూస్తుంటే దొంగే దొంగ అన్నట్టు ఉన్న సామెత గుర్తుకొస్తోంది. కావున భోగాపురం ఎయిర్‌పోర్ట్ అనేది చంద్రబాబు దార్శనికతకు నిలువెత్తు నిదర్శనమే తప్ప ఎవరికో దక్కాల్సిన క్రెడిట్ కాదు. దాని నిజమైన శిల్పి ఎవరో ఉత్తరాంధ్ర ప్రజలకు బాగా తెలుసు.

- నీరుకొండ ప్రసాద్

# ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవ సభను విజయవంతం చేయాలి

**●బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు**



పాలకొండ (చైతన్యరథం): ఆగస్టు 1న భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభం కానున్న "భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం" ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాలకొండ నియోజకవర్గ పరిశీలకులుగా స్థానిక టీడీపీ ఇన్‌ఛార్జ్ పడాల భూదేవితో కలిసి తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జులు మరియు బూత్ ఇన్‌చార్జులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విమానాశ్రయ ప్రారంభోత్సవ సభ ఏర్పాట్లపై కూలంకషంగా చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు మాట్లాడుతూ... "ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధికి, రాష్ట్ర ఆర్థిక రంగానికి భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఒక కీలక మైలురాయిగా నిలవబోతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టి, కృషి ఫలితంగానే ఈ బృహత్తర ప్రాజెక్టు కల నెరవేరుతోంది. ఆగస్టు 1న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్న ఈ చారిత్రాత్మక రికార్డు సభకు పాలకొండ నియోజకవర్గం నుండి పార్టీ శ్రేణులు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. బూత్ స్థాయి నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాలకొండ నియోజకవర్గ టీడీపీ ముఖ్య నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, క్లస్టర్, బూత్ ఇన్‌ఛార్జ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ మరియు కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే విజయ చంద్ర బుధవారం పార్వతీపురం మండలం గొచక్క, లిడికివలస గ్రామంలోని విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృది కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అలాగే సూపర్ సిక్స్ హామీల అమలు, మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు, వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు ఇంటింటికీ చేరవేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలతో నిరంతరం మమేకమవుతూ వారి సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఎమ్మెల్యే విజయ్ చంద్రకి ఘన స్వాగతం పలికి, తమ ప్రాంత అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మన్యం ప్రజలకు ఊరట... గుచ్చిమిలో ఎలిఫెంట్ హోల్డింగ్ ఏరియా ప్రారంభం

**● డిప్యూటీ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ఎమ్మెల్యే తోయక**



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లాలో అటవీ ప్రాంతాల్లో మనుషులు-ఏనుగుల మధ్య జరుగుతున్న ఘర్షణలను తగ్గించడం, ప్రజల ప్రాణాలు, పంటలను రక్షించడం, ఏనుగుల సంచారాన్ని సమర్థవంతంగా నియంత్రించడం లక్ష్యంగా గుచ్చిమి గ్రామంలో ఏర్పాటు చేసిన ఎలిఫెంట్ హోల్డింగ్ ఏరియాను బుధవారం నాడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా, శిశు మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ... మన్యం జిల్లాలో అడవి ఏనుగుల సంచారం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా పంట పొలాలు నాశనం అవుతున్న నేపథ్యంలో ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మన్యం జిల్లాకు రెండు కుంకి ఏనుగులను పంపించారని పేర్కొన్నారు. ఈ కుంకి ఏనుగుల సాయంతో అడవి ఏనుగులను అదుపులోకి తీసుకురావడంతో పాటు, మానవ--ఏనుగు ఘర్షణలను తగ్గించేందుకు వీలు కలుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. గుచ్చిమిలో ఏర్పాటు చేసిన ఎలిఫెంట్ హోల్డింగ్ ఏరియా ద్వారా ఏనుగుల కదలికలను పర్యవేక్షించడం, ప్రజలకు ముందస్తు హెచ్చరికలు అందించడం, పంటలు మరియు ఆస్తులను రక్షించడం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు. కార్యక్రమం అనంతరం కూటమి నాయకులు, కార్యకర్తలు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధికారులు, జిల్లా అటవీ శాఖ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేద్దాం



ఎస్.కోట (చైతన్యరథం): విజయనగరం జిల్లా శృంగవరపుకోట నియోజకవర్గంలోని లక్కవరపు కోట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆగస్టు 1వ తేదీన జరగనున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విచ్చేయనున్న సందర్భంగా జన సమీకరణ, బస్సుల ఏర్పాటు, కార్యకర్తల భాగస్వామ్యం తదితర అంశాలపై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, కోవూరు ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లపై నాయకులు, పార్టీ శ్రేణులకు , సంబంధిత అధికారులతో దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి భోగాపురం ఎయిర్‌పోర్టు ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనను విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి భారీ సంఖ్యలో ప్రజలను తరలించాలని పిలుపునిచ్చారు.

# ప్రధాని పర్యటన ఏర్పాట్లును పరిశీలించిన మంత్రుల బృందం

**● సభా ఏర్పాట్లు, జనసమీకరణపై స్థానిక ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మీ గజపతితో ప్రత్యేక సమావేశం...**



విజయనగరం (చైతన్యరథం): భోగాపురంలో కూటమి ప్రభుత్వం నూతనంగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఆగస్టు 1వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతులు మీదుగా ప్రారంభిస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంత్రుల బృందం బుధవారం జిల్లాలో పర్యటించింది. ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, గొట్టిపాటి రవి, పార్టీ జోనల్ ఇన్‌ఛార్జ్ అరిమిల్లి రాధాకృష్ణ, పార్టీ పరిశీలకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఏర్పాట్లు, జన సమీకరణ వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ మాట్లాడుతూ... భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభ కార్యక్రమం విజయవంతం చేసేలా ఏర్పాట్లు విషయమై చర్చిండమైనదని, కార్యక్రమానికి భారీ సంఖ్యలో వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. విజయనగరం కార్పొరేషన్‌కు సంబంధించిన అభివృద్ధి పనులపై సమీక్ష చేయడం జరిగిందని, ఎమ్మెల్యే స్థానికంగా రహదారులు, కాలువలు మరియు సెంటర్లు అభివృద్ధి చేయాలని కోరారని, వీఎంఆర్‌డీఏ నుంచి మరో రూ.21 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గతంలో మంజూరు చేసిన రూ.15 కోట్లు నిధులతో ప్రస్తుతం అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మంత్రి నారాయణ తెలిపారు.

**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి మాట్లాడుతూ...** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కార్యక్రమం గురించి చర్చించడంతో పాటు స్థానికంగా విద్యుత్ శాఖకు సంబందించిన సమస్యల గురించి ఎమ్మెల్యేతో మాట్లాడటం జరిగిందని, విద్యుత్ శాఖలో సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలు చేయడం జరిగిందని అన్నారు. ఇటీవల శంకుస్థాపన చేసిన 220 కెవి సబ్ స్టేషన్ పనులు జరుగుచున్నవని, నిర్మాణం పూర్తి చేసి త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు.

# ప్రధాని మోడీ పర్యటన విజయవంతం చేయాలి

**● శ్రేణులకు విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు చోడే పట్టాభిరాం పిలుపు**

విశాఖపట్నం (చైతన్యరథం): ఆగష్టు ఒకటో తేదిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రమ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని ఆ ప్రారంభోత్సవంలో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పాల్గొంటారని ఈ కార్యక్రమాన్ని టీడీపీ శ్రేణులు విజయవంతం చేయాలని విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరాం కోరారు. బుధవారం పార్లమెంటరీ కమిటీ సమావేశంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఆయన... ప్రధాని మోదీ పర్యటనపై ప్రత్యేకంగా చర్చించారు. భోగాపురం విమానాశ్రయ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర కల నెరవేరబోతుందని, రాబోయే రోజుల్లో ఉత్తరాంధ్రకి మరెన్నో ప్రాజెక్టులు రానున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుకు చూపుతో ఉత్తరాంధ్ర భవిష్యత్తు వేగంగా మారుతుందని, ఒక వైపు ఐటీ పరిశ్రమ, ఫార్మా రంగాలతో పాటు పెద్దఎత్తున పరిశ్రమలు తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. కూటమి రెండేళ్ల పాలనలో ప్రజలకు అందుతున్న సంక్షేమాన్ని అభివృద్ధిని ఇంటింటికి వెళ్లి వివరించాలని పట్టాభిరాం ఈ సందర్భంగా నాయకులకు సూచించారు.

# ప్రతి ఇంటికీ కూటమి సుపరిపాలన : ఎమ్మెల్యే కిమిడి



చీపురుపల్లి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపరి పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారని మాజీ మంత్రి, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అన్నారు. చీపురుపల్లి మండలం పర్ల గ్రామంలో ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యే ఆరా తీశారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో విజయవంతమైన పాలన, అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు. గడిచిన రెండేళ్లలో కూటమి ప్రభుత్వం కేవలం పథకాలు ఇవ్వడమే కాకుండా, అందరి కష్టసుఖాల్లో తోడుండటమే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది

**●వేమగిరి, జక్కంపూడి నగర్ నందు "రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి-సంక్షేమం" డోర్ టు డోర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని, ప్రజలు మెచ్చే విధంగా రాష్ట్రంలో చంద్రన్న పాలన కొనసాగుతుందని, రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. బుధవారం కడియం మండలం వేమగిరి గ్రామం జక్కంపూడి నగర్ నందు రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం డోర్ టు డోర్ కార్యక్రమానికి హాజరై ఇంటింటికి వెళ్లి, ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామం నందు ప్రజలు గోరంట్లకు ఘన స్వాగతం పలికి, రెండేళ్ల పరిపాలనపై హర్షం వ్యక్తం చేస్తూ నీరాజనాలతో సంతృప్తిని తెలిపారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, వేమగిరి పంచాయతీ నందు కోట్లాది రూపాయలతో అనేక రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేసామని, అలాగే మరికొన్ని పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే, అభివృద్ధిలో కూడా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నామని, 4 వేల రూపాయల నుండి 15 వేల రూపాయల వరకు అనేక రకాల పింఛన్లు పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇస్తుందని, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అందించామని, అలాగే తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉన్న అంతమందికి కూడా ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు తల్లుల ఖాతాలకు జమ చేసి, మిగతా 2000 రూపాయలు స్కూల్స్ నందు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు వినియోగిస్తున్నారని అన్నారు. రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైతుకు 20వేల రూపాయలు చొప్పున అందిస్తున్నామని, అలాగే మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని కూడా అమలు చేస్తున్నామని తెలిపారు.

# నిడదవోలు ఇంటింటి ప్రచారంలో బూరుగుపల్లి



నిడదవోలు (చైతన్యరథం): నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం సూర్యారావుపాలెం గ్రామంలో "2 ఏళ్ల నమ్మకం - సంక్షేమం, అభివృద్ధి" ఇంటింటికి తెలుగుదేశం ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకుని గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, ప్రభుత్వ విజయాలను తెలియజేశారు. పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేసిన ఆయన కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల, గ్రామ,వార్డు నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్న కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



అమృతలూరు: సంక్షేమ పథకాల ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. 'రెండేళ్ల నమ్మకం -అభివృద్ధి, సంక్షేమం'ఇంటింటి ప్రచారంలో భాగంగా మూడో రోజు బుధవారం ఆయన కొల్లూరు మండలం చిన్నపులివర్రు గ్రామంలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గత రెండేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన తల్లికి వందనం, మహిళా శక్తి, అన్నదాత సుఖీభవ, దీపం-2, ఎన్టీఆర్ భరోసా, సూపర్ సిక్స్ తదితర సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల సమస్యలు, సూచనలను నేరుగా తెలుసుకుని మై టీడీపీ యాప్ ద్వారా నమోదు చేశారు.

**రూ.27 లక్షలతో అభివృద్ధి పనులు**

చిన్నపులివర్రు గ్రామంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం, రూ.10 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణం, రూ.7 లక్షలతో బరియల్ గ్రౌండ్స్ కల్వర్టు నిర్మాణం పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తున్నాయన్నారు.

# అభివృద్ధి, సంక్షేమంతో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

**●విజయవాడలో ఇంటింటికి తెలుగుదేశం ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిన ఎమ్మెల్యే బొండా ఉమా**



విజయవాడ (చైతన్యరథం): సెంట్రల్ నియోజకవర్గం 26వ డివిజన్ చుట్టుగుంట అల్లూరి సీతారామరాజు వంతెన వద్ద నుండి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న "రెండేళ్ల నమ్మకం -- సంక్షేమం, అభివృద్ధి" కార్యక్రమంలో భాగంగా "ఇంటింటికి తెలుగుదేశం" ప్రచార కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ప్రారంభించి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి నెలలోనే సామాజిక పింఛన్‌ను రూ.3,000 నుంచి రూ.4,000కు పెంచి ఎన్నికల హామీని నిలబెట్టుకుందని, "తల్లికి వందనం" పథకం ద్వారా ప్రతి అర్హత కలిగిన విద్యార్థికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ప్రతి మహిళకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని తెలిపారు. అలాగే అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, మహిళల ఉపాధి కోసం కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాల ఏర్పాటు వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. త్వరలో మహిళల ఆర్థిక సాధికారత కోసం "స్త్రీనిధి" పథకాన్ని ప్రవేశపెట్టి అర్హులైన మహిళలకు ఏడాదికి రూ.18,000 చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్లు వెల్లడించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో గత రెండేళ్లలో రూ.550 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టామని, అందులో రూ.350 కోట్లతో రోడ్లు, డ్రెయిన్లు, తాగునీటి ప్రాజెక్టులు, కమ్యూనిటీ హాళ్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాల భవనాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

# ఆపద్బాంధవుడు చంద్రన్న : వీరంకి వెంకట గురుమూర్తి



తోట్లవల్లూరు (చైతన్యరథం): మండల కేంద్రమైన తోట్ల వల్లూరులో మంగళవారం సాయంత్రం పామర్రు నియోజకవర్గం శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా కృషితో పామర్రు కార్యాలయానికి వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తోట్లవల్లూరు గ్రామస్తులకు కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి ఆధ్వర్యంలో గ్రామంలోని 9 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు మరియు రెండు ఎల్ ఓ సి పత్రాలను ఇళ్లకు వెళ్లి అందజేశారు. రూ.5.40 లక్షల చెక్కులను నేరుగా లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ... వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రి పాలై వైద్యారోగ్యం పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కూటమి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతుందని ప్రజా అవసరాలను తీర్చడంలో ఎప్పటికప్పుడే ముందుండి ఆయా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని గురుమూర్తి చెప్పారు. పామర్రు నియోజకవర్గంలో శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఎన్నడూ లేని విధంగా 1352 మందికి 10 కోట్లు ఆర్థిక సహాయం అందించారని గుర్తు చేశారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ఆపద్బాంధవుడులా సీఎంఆర్ఎఫ్ కింద నిధులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి గురుమూర్తి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల ముంగిటకు కూటమి ప్రభుత్వ సంక్షేమ విజయాలు

**●అభివృద్ధి-సంక్షేమానికి రెండేళ్ల నమ్మకం.. ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



నందిగామ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరిస్తూ రూపొందించిన 'అభివృద్ధి-సంక్షేమానికి రెండేళ్ల నమ్మకం.. కూటమి ప్రభుత్వం' కరపత్రాలను నందిగామ పట్టణం పెద్ద మసీదు సెంటర్, కుమ్మరి బజార్ ప్రాంతాల్లో బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజలను నేరుగా కలుసుకుని కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.గత ప్రభుత్వ పాలనలో నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలకు తిరిగి ప్రాధాన్యత కల్పిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు జరుగుతోందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. 'ప్రజలే కుటుంబం.. ప్రజా సంక్షేమమే లక్ష్యం' అనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, రాబోయే రోజుల్లో నందిగామ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని తంగిరాల సౌమ్య తెలిపారు.

# కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటోంది

గండేపల్లి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ప్రజల మన్ననలను పొందుతోందని గండేపల్లి వైస్ ఎంపీపీ కుంచో రాజా అన్నారు. మండలంలోని సూరంపాలెం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉండడంతో ఎన్నో ప్రమాదాలు జరిగేవని, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు రోడ్లు వేయడంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందని అన్నారు. గత ప్రభుత్వం అమ్మఒడి పేరిట కుటుంబంలో ఒక్కరికే ఇస్తే, కూటమి ప్రభుత్వం కుటుంబంలో ఎంత మంది చిన్నారులు చదువుతుంటే అంతమందికి నగదు జమ చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

# నెలరోజుల్లోనే గన్నవరంలో రూ.100 కోట్ల అభివృద్ధి పనులు

**● గన్నవరం, రామవరప్పాడులో త్వరలో అన్న క్యాంటీన్లు ప్రారంభం: యార్లగడ్డ వెంకట్రావు**



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు గ్రామంలో బుధవారం నిర్వహించిన '2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి సంక్షేమం' కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. అనంతరం రూ.31 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1976 నుంచి కట్ట ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు దాదాపు 50 ఏళ్ల తర్వాత సీసీ రోడ్డు సౌకర్యం కల్పించడం ఆనందంగా ఉందన్నారు. కట్ట ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని, పటేల్‌నగర్‌లో రూ.2.50 కోట్లతో పాటు పలు అభివృద్ధి పనులకు అనుమతులు ఇచ్చామని తెలిపారు. ప్రసాదంపాడులో ఇప్పటివరకు రూ.3.73 కోట్లతో సిమెంట్ రోడ్లు నిర్మించగా, ప్రసాదంపాడు--కానూరు కనెక్టింగ్ రోడ్డుకు రూ.2.52 కోట్లతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. గతంలో రైల్వే శాఖ అనుమతులు లభించక కొన్ని రోడ్ల పనులు నిలిచిపోయినా వాటికి ప్రత్యామ్నాయంగా ఇతర పనులు చేపట్టామని వివరించారు. విజయవాడ రూరల్ మండలంలోని తొమ్మిది గ్రామాలు దశాబ్దాలుగా తాగునీరు, పారిశుధ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాయని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని గ్రామాల్లో టిడిఎస్ స్థాయిలు అధికంగా ఉండటంతో ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం విజయవాడ రూరల్ పరిధిలోని తొమ్మిది గ్రామాలను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయడమేనని స్పష్టం చేశారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారని, జనాభా లెక్కల ప్రక్రియ అనంతరం ఈ అంశంపై నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పోలవరం కుడి కాలువ--ఏలూరు కాలువ అనుసంధానం, ఎనికేపాడు అండర్‌టన్నెల్ విస్తరణ వంటి పనులకు నిధులు సాధించామని ఎమ్మెల్యే చెప్పారు. ఎనికేపాడు అండర్‌టన్నెల్ పనులకు రూ.35 కోట్లు, ఏలూరు కాలువ రెగ్యులేటర్ అభివృద్ధికి రూ.36 కోట్లు మంజూరయ్యాయని, ఇవి పూర్తయితే వేలాది ఎకరాలకు సాగునీటి ప్రయోజనం కలుగుతుందని వివరించారు. ఆత్కూరు వద్ద హై లెవెల్ బ్రిడ్జి, భూసేకరణకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ గత నెల రోజుల వ్యవధిలోనే గన్నవరం నియోజకవర్గానికి రూ.100 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల సాగునీటి అవసరాల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ సహకారంతో పలు కీలక ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయని చెప్పారు. గన్నవరం పట్టణంలో త్వరలో అన్న క్యాంటీన్ ప్రారంభించనున్నట్లు, రామవరప్పాడులో మరో అన్న క్యాంటీన్‌కు కూడా ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఎమ్మెల్యే వెల్లడించారు.

# విద్యార్థుల ప్రతిభకు నగదు ప్రోత్సాహం

**●ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదు : ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు**



మైలవరం (చైతన్యరథం): ప్రతిభకు పేదరికం ఎన్నటికీ అడ్డంకి కాకూడదని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మైలవరం ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు పిలుపునిచ్చారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని, విద్యారంగానికి కూటమి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు అటవీశాఖ నగరవనంలో బుధవారం నిర్వహించిన "బ్రేక్‌ఫాస్ట్ విత్ ఎమ్మెల్యే" కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గంలోని 35 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న 118 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ.6.20 లక్షల నగదు ప్రోత్సాహకాలను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావు, వారి కుటుంబ సభ్యులు కూడా పాల్గొని విద్యార్థులతో సరదాగా గడిపారు. ఆహ్లాదకరమైన ప్రకృతి వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మాట్లాడుతూ... విద్యార్థులు ఏకాగ్రతతో, పట్టుదలతో చదువుకొని తమ కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. విద్యకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు గణనీయంగా పెరిగాయని, "నో వేకెన్సీ" బోర్డులు పెట్టే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలు చేరుకోవడం విద్యారంగంలో వచ్చిన సానుకూల మార్పులకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లు, తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రతి ఏడాది ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని వెల్లడించారు.

# ప్రజల సమస్యలు తెలుసుకుని రెండు రోజుల్లో పరిష్కరిస్తాం

**●సమస్య ఉన్న చోటికే వెళ్లి పరిష్కారం చూపించడమే మా విధానం: ఎమ్మెల్యే రాము**



గుడివాడ (చైతన్యరథం): ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తున్నామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గ్రామాలు, వార్డుల్లో ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నామని ఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు తెలుగుదేశం పార్టీ చేపట్టిన డోర్ టు డోర్ కార్యక్రమం బుధవారం మూడో రోజుకు చేరుకుంది. గుడివాడ 14వ వార్డు పంచవటి కాలనీలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు కూటమి శ్రేణులతో కలిసి పర్యటించారు. వార్డులో ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఎమ్మెల్యే రాము ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పలుచోట్ల సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే రాముకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. వార్డు ప్రజలు స్థానికంగా ఉన్న సమస్యలను ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా వాటర్ పైప్ లైన్, డ్రైనేజీ సమస్యలు అధికంగా వినిపించాయి. ఫ్లైఓవర్ నిర్మాణ పనుల వల్లనే స్థానికంగా నీటి సమస్య ఏర్పడిందని, రెండు రోజుల్లో పైప్ లైన్ కనెక్షన్లు ఇచ్చి నీటి సమస్యను పరిష్కరిస్తామని స్థానికులకు భరోసా ఇచ్చారు. వార్డుల్లో ప్రజల సమస్యల పరిష్కారంలో సచివాలయ ఉద్యోగులతో పాటు కూటమి నాయకత్వం కూడా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే రాము సూచించారు.

# డీఎస్సీపై లోకేశ్ సవాల్‌ను స్పందించే దమ్ముందా జగన్

**●ఉద్యోగాలు పొందిన టీచర్ల జీవితాలతో చెలగాటం : ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో సైకో పార్టీ మెగా డీఎస్సీపై దుష్ప్రచారం చేస్తోందని, వైసీపీ పుట్టుకే అబద్ధమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ విమర్శించారు. స్థానిక తూర్పు కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో ఒక్క డీఎస్సీ కూడా అమలు చేయలేని జగన్, గుట్కా బ్యాచ్‌తో ఆరోపణలు చేయడం దారుణమన్నారు. పరదర్శకంగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు పొందిన వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తినేస్తే ఏవిధంగా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వైయస్సార్సీపి పుట్టకే ఒక అబద్ధమని విమర్శించారు. ఇసుక మద్యం అక్రమ దందా కొనసాగిస్తూ సైకోలను వాళ్ళింటిలుగా నియమించుకున్నారని విమర్శించారు. ఐదేళ్లలో డీఎస్సీ గురించి పట్టించుకోవడం వైసీపీకి చేతకాకపోతే అధికారం చేపట్టిన కేవలం 148 రోజుల్లోనే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 13 వేలకుపైగా డీఎస్సీ నియామకాలు పూర్తి చేసి చరిత్ర సృష్టించారన్నారు. డీఎస్సీ అంటేనే తెలుగుదేశం పార్టీ అని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయుల్లో 80 శాతం మంది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనే ఉద్యోగాలు సాధించారని చెప్పారు. డీఎస్సీపై అడ్డగోలు ఆరోపణలు చేస్తోన్న వైసీపీకి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సవాల్ కు స్పందించే దమ్ము లేదా అని ప్రశ్నించారు. మంత్రి నారా లోకేశ్ పెద్దపెద్ద కంపెనీలను రాష్ట్రానికి తెప్పించి ప్రైవేటు ఉద్యోగాలతోపాటు ప్రభుత్వపరంగా నియామకాలు చేపడుతున్నారని తెలిపారు. అధికారంలో ఉండగా కారుణ్య నియామకాల పోస్టులు సైతం అమ్ముకున్న నీచ చరిత్ర వైసీపీదని విమర్శించారు. వైసీపీ తరపున డీఎస్సీపై కోర్టుకు వెళ్లిన లాయర్లు సైతం క్షమాపణలు చెప్పి బయటకు వచ్చారని గుర్తు చేశారు. డీఎస్సీపై రాష్ట్రంలో గందరగోళం సృష్టించి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవద్దని వైసీపీకి హితవు పలికారు. ఒకవైపు డ్రగ్ మాఫియా మరోవైపు అపహరణ వంటి నాయకులను పక్కన పెట్టుకున్న జగన్ ది సైకో పార్టీ అన్నారు. మాజీ ఎమ్మెల్యే ముస్తఫాకు ఒక వ్యక్తి డబ్బులు ఇవ్వల్సి ఉంటే అతని లారీ తీసుకొచ్చి ఇష్టానురీతిన చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని తెలిపారు. అధికారం కోల్పోయాక కూడా నిస్సిగ్గుగా అదే తీరుగా ఉన్నారని విమర్శించారు. గతంలో ఎవరైతే అపహరణ కేసులో ఉన్నారో వారే డ్రగ్ కేసుల్లోనూ ఉన్నారని తెలిపారు. పార్టీ ఆఫీసులు, ప్రతిపక్ష నాయకుల ఇళ్ల మీద దాడులు చేసిన వారే విద్యార్థి నాయకులుగా వైసీపీలో చలామణి అవుతున్నారన్నారు. వైసీపీని భూస్థాపితం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

# ఎల్ నినో దృష్ట్యా రైతాంగం సాగులో నూతన విధానాలు చేపట్టాలి

**●డ్రిప్, స్ప్రింక్లర్ విధానాలతో తక్కువ నీటితో ఎక్కువ ఉత్పత్తులు సాధించడంపై దృష్టి పెట్టాలి**

**● కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, ప్రోత్సాహకాల్ని సద్వినియోగం చేసుకోవాలి**

**●యడ్లపాడు బీసీ కాలనీలో టీడీపీ ఇంటింటి ప్రచారంలో ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): ఎల్ నినో ప్రభావం దృష్ట్యా రైతులు తక్కువ నీటితో ఎక్కువ ఫలితాలు సాధించడంపై దృష్టి పెట్టాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాల్ని సద్వినియోగం చేసుకోవాలని, డ్రిప్.. స్ప్రింక్లర్ విధానం వైపు మొగ్గ చూపాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. బుధవారం ఆయన యడ్లపాడు మండల కేంద్రంలోని బీసీ కాలనీలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సబ్సిడీతో ఒక రైతు పొందిన ట్రాక్టర్ ను ప్రారంభించి, దానిపై ముందుకు సాగుతూ ప్రజలకు అభివాదం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనతో ఎల్ నినో ప్రభావంపై అధికార యంత్రాంగం రైతుల్ని చైతన్యవంతం చేయాలని, సరికొత్త సాగు విధానాలపై వారిని సన్నద్ధం చేయడానికి ఇదే మంచి సమయమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. తెలుగుదేశంలో బీసీలకు ప్రత్యేక స్థానముంటుందని, చంద్రబాబు బలహీనవర్గాల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి అనేక పథకాలు ప్రవేశ పెట్టారని ప్రత్తిపాటి చెప్పారు. నేతన్నలు, మత్స్యకారులు, కల్లుగీత కార్మికులు, విశ్వ, నాయీ బ్రాహ్మణులు ఇలా ప్రతి వర్గం సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక పథకాలు ప్రవేశపెడుతున్న నాయకుడు చంద్రబాబేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.



# భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేద్దాం

## గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

గిద్దలూరు (చైతన్యరథం): విజయనగరం జిల్లా శృంగవరపుకోట నియోజకవర్గంలోని లక్కవరపు కోట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆగస్టు 1 వ తేదీన జరగనున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విచ్చేయనున్న సందర్భంగా జన సమీకరణ, బస్సుల ఏర్పాటు, కార్యకర్తల భాగస్వామ్యం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే లలిత కుమారి, కోవూరు ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లపై నాయకులు, పార్టీ శ్రేణులకు, సంబంధిత అధికారులతో దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి భోగాపురం ఎయిర్‌పోర్టు ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని , ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనను విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి భారీ సంఖ్యలో ప్రజలను తరలించాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా ఇంటింటికీ తెలుగుదేశం



ఒంగోలు (చైతన్యరథం): ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనిగిరి నియోజకవర్గం శాసనసభ్యుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గం లో జరుగుతున్న (డోర్ టు డోర్) ఇంటింటికి తెలుగుదేశం ప్రచార కార్యక్రమం లో భాగంగా ఫోకస్ బూత్ నెంబర్: 248 లో పాల్గొని ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రచారం చేస్తున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి మరియు కనిగిరి నియోజకవర్గ క్లస్టర్ 11 ఇంచార్జ్ శ్రీ అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి. ఈ కార్యక్రమంలో తూమాటివారిపాలెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తూమాటి సుభాష్కరరావు, బూత్ ఇంచార్జ్ వేమూరి నవీన్ , చెన్నుపల్లి రమణయ్య, కొమ్మాలపాటి వెంకటేశ్వర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గండబాయిగూడంలో ఘనంగా "ఇంటింటి తెలుగుదేశం"

## జోరుగా హుషారుగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు

ఎర్రగొండాపాలెం (చైతన్యరథం): పుల్లలచెరువు మండలం ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు, బూత్ నంబర్ 107 పరిధిలోని గండబాయిగూడంలో ఈరోజు ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమాన్ని మూడో రోజు విజయవంతంగా నిర్వహించాం. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై అవగాహన కల్పించారు. గిరిజనులకు అందుబాటులో ఉన్న ప్రత్యేక పథకాల గురించి వివరించి, ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పోట్ల గోవిందు, రాష్ట్ర రైతు కార్యదర్శి కాకర్ల కోటయ్య, మండల ప్రధాన కార్యదర్శి శనగా వెంకటేశ్వరరెడ్డి, మిల్లు వెంకటేశ్వర్లు, పావులూరి మన్నయ్య, గద్దే మల్లయ్య, సురాభత్తిని రాముడు, నల్లపాటి ఏడుగొండలు, 107 బూత్ ఇన్‌చార్జి బొజ్జా సురేష్, పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





తెలుగుదేశం పార్టీ డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీజీబీసీ చైర్మన్ తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ, తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకురాలు బట్టే వెంకట కీర్తి . ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షురాలు ప్రధాన కార్యదర్శి రజని, యూనిట్ ఇంచార్జి సుబ్బారావు, మీనమ్మ, సాగర్మా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



కూటమి ప్రభుత్వంలో రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి సంక్షేమం పై సత్యవేడు నియోజకవర్గం నారాయణవనం, నగిలేరు గ్రామాలలో స్థానిక మండలఅధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్లతో కలిసి కరపత్రాలు ఇచ్చి కూటమి ప్రభుత్వ విధానాలు, పథకాల గురించి మహిళలకు వివరించిన సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ప్రోగ్రామ్స్ కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి



# దోర్నాలలో ఇంటింటికీ తెలుగుదేశం

## ప్రజలతో మమేకమైన గూడూరి

దోర్నాల (చైతన్యరథం): మండలంలోని పెద్దా మంతనాల గ్రామంలో నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా కలుసుకుని, పార్టీ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ ప్రజలకు వివరించి, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి హామీ ఇచ్చారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు గ్రామంలో ఉన్న పెద్దా మంతనాలమ్మ తల్లి దేవాలయం లో గ్రామ సంక్షేమం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన గ్రామ సమావేశంలో గత రెండేళ్లుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో యర్రగొండపాలెం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు, అమలవుతున్న సంక్షేమ పథకాలు, తల్లికివందనం, స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ, దీపం గురించి ప్రజలకు వివరించారు. పెద్దా మంతనాల గ్రామానికి గిరిజన ప్రజలకు విద్యుత్ సరఫరా విద్యుత్ సోలార్, దీపం పథకం ద్వారా గిరిజన మహిళలకు ఉచిత గ్యాస్ అందించినందుకు పెద్దమంతనాల గ్రామ ప్రజలు గిరిజన మహిళలు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ కి యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుకి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో దోర్నాల మండల టీడీపీ అధ్యక్షులు షేక్. మహబూబ్ సాహెబ్ గారు, మండల కూటమి నాయకులు, కొర్రప్రోలు, పెద్దా మంతనాల గ్రామ పంచాయతీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కదిరిలో డోర్ టూ డోర్ టీడీపీ

## పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



కదిరి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా కదిరి మున్సిపల్ 29వ వార్డు నందు నిర్వహించిన డోర్ టు డోర్ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా కలిసి, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, సమర్థ నాయకత్వంతో రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, సంక్షేమ కార్యక్రమాలు సమన్వయంతో అమలవుతున్నాయని అన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి గారు,కూటమి నాయకులు,టీడీపి నాయకులు,కార్యకర్తలు కూటమి నాయకులు ,వార్డు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

చిత్తూరు (చైతన్యరథం): జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నాలుగో బుధవారం పార్టీ కేడర్ సమావేశానికి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెక్కుడుకుప్పం షణ్ముగం రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ నియోజకవర్గాల నాయకులు హాజరయ్యారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన "నమ్మకం, అభివృద్ధి సంక్షేమం" విజయాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేస్తూ, "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్లి విజయవంతం చేయాలని తీర్మానించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, ప్రజల్లో ప్రభుత్వంపై మరింత విశ్వాసం పెంపొందించేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల్లో భాగంగా మామిడి రైతులకు కిలోకు ప్రోత్సాహక సాయం అందించనున్న నిర్ణయాన్ని సమావేశం హర్షించింది. రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సమావేశం ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ తీర్మానం చేసింది. అదేవిధంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే వినతుల పరిష్కార ప్రక్రియలో జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకత్వం మధ్య సమన్వయం మరింత బలోపేతం అయ్యేలా చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "తల్లికి వందనం" పథకం ద్వారా సుమారు 67 లక్షల మంది విద్యార్థుల కోసం 42 లక్షల మంది తల్లుల బ్యాంకు ఖాతాల్లో మొత్తం ?10,210 కోట్లు జమ చేయడం పట్ల సమావేశం హర్షం వ్యక్తం చేసింది. ఈ పథకం విద్యార్థుల విద్యాభివృద్ధికి, కుటుంబాల ఆర్థిక భరోసాకు ఎంతో దోహదపడుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్ చౌదరి, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చుడా చైర్‌పర్సన్ శ్రీమతి కటారి హేమలత, రాష్ట్ర మొదలయ్యార్ కార్పొరేషన్ చైర్మన్ సీఎంటీ త్యాగరాజన్, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న, రాష్ట్ర పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సభ్యులు, మండల, నియోజకవర్గ స్థాయి నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



భోగాపురం ఎయిర్ పోర్టు ఏర్పాట్లను పరిశీలిస్తున్న నెల్లూరు, ప్రకాశం జిల్లాల టీడీపీ నాయకులు

# తిరుపతిలో ఘనంగా ఇంటింటికీ టీడీపీ

## పాల్గొన్న తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ పనబాక లక్ష్మి

తిరుపతి (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని క్లస్టర్-2, వార్డు-9లో బుధవారం "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం ప్రజల విశేష ఆదరణ మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జేబీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించగా, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ పనబాక లక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు వార్డు ప్రజలు హారతులతో ఘన స్వాగతం పలుకుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్న డాక్టర్ పనబాక లక్ష్మి గారు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ పనబాక లక్ష్మి మాట్లాడుతూ, "ప్రతి ఇంటికి, ప్రతి కుటుంబానికి ప్రభుత్వం" అనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తూ ప్రతి అర్హ కుటుంబానికి సంక్షేమ ఫలాలు చేరేలా కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల గడప వద్దకు తీసుకెళ్లడం, వారి అభిప్రాయాలను తెలుసుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజలు స్పందిస్తూ, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన, వేగవంతమైన అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ నాయకులు, వార్డు నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







ఇంటింటికీ టీడీపీ విజయవంతం కావాలని అమ్మవారికి పూజలు




## కార్మికులకు అండగా
# వెంకటరాములు

### గల్ఫ్‌లో చట్టాలపై అవగాహన కల్పిస్తున్న తెలుగు వ్యక్తి

### ప్రత్యేక పురస్కారం అందజేసిన దుబాయ్ పోలీసులు


**దుబాయ్:** ఉపాధి కోసం గల్ఫ్ దేశానికి వెళ్లిన ఓ సామాన్యుడు తన సామాజిక సేవా దృక్పథంతో అక్కడ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తెలంగాణలోని నిర్మల్ పట్టణం దివ్య నగర్‌కు చెందిన ఏనుగుల వెంకటరాములు ఉపాధి నిమిత్తం గత కొన్నేళ్లుగా దుబాయ్‌లో నివాసముంటున్నారు. ప్రస్తుతం ఆయన అక్కడ 'గుఫ్త్ అల్ షామ్స్ బిల్డింగ్ కాంట్రాక్టింగ్ ఎల్ఎల్‌సీ' కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వ్యాపార రంగంలో స్థిరపడినప్పటికీ గల్ఫ్ దేశాల్లో పనిచేసే కార్మికుల సంక్షేమంపై వెంకటరాములు ప్రత్యేక దృష్టి సారించారు. విదేశాల్లో కార్మికులకు ఉండే చట్టాలు, పని ప్రాంతాల్లో ఎదురయ్యే సమస్యలు, వాటిని అధిగమించాల్సిన తీరుపై ఆయన అక్కడ స్థానికంగా, కార్మిక శిబిరాల్లో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

కార్మికులకు చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు వెంకటరాములు చేసిన కృషిని గుర్తిస్తూ దుబాయ్‌లోని 'నైఫ్ పోలీస్ సెంటర్' ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు ఆయనకు ప్రత్యేక పురస్కారం అందజేసి అభినందించారు. కార్మికుల సంక్షేమం కోసం ఆయన అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అధికారులు కొనియాడారు.

# పాతికేళ్ల పండగ... సంప్రదాయ వేడుక

### 'సిలికానాంధ్ర' రజతోత్సవాల్లో సాంస్కృతిక సంబరాలకు ఏర్పాట్లు పూర్తి

**కాలిఫోర్నియా:** మాతృ భాష, తెలుగు సంస్కృతి, కలలు, పరంపర పరిరక్షణే ధ్యేయంగా సేవలందిస్తున్న ప్రముఖ సాంస్కృతిక సంస్థ 'సిలికానాంధ్ర' తన 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సిద్ధమైంది. ఆగస్టు 1న కాలిఫోర్నియాలోని ప్రసిద్ధ 'ఓక్‌లాండ్ ఎరీనా' వేదికగా సాంస్కృతిక సంబరాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. 'ఒకే వేదిక–అనేక సంప్రదాయాలు–అనంతమైన ఆత్మగౌరవం' నినాదంతో రూపుదిద్దుకున్న వేడుకల్లో భాగంగా రోజంతా పలు విశేష కార్యక్రమాలు నిర్వహించనున్నారు.




శోభాయాత్ర: సంప్రదాయబద్ధంగా సాగే వైభవ సమేత ఊరేగింపు

కుంభహారతి: శోభాయమానమైన దివ్య మంగళ హారతుల సమర్పణ.

సంగీతామృత వర్షిణి, లయామృత వర్షిణి: శాస్త్రీయ సంగీతం, వాద్య బృందాల స్వరతరంగాలు.

లలిత గీతామృత వర్షిణి: మధురమైన లలిత గీతాల ఆలాపన.

శతక శంఖారావం: ప్రాచీన తెలుగు శతక పద్యాల ప్రతిధ్వని.

కూచిపూడి నాట్యామృతవర్షిణి: తెలుగుదనానికి ప్రతీకగా నిలిచే సాంప్రదాయ కూచిపూడి నృత్య రూపకాలు.

వందే భారతం: దేశభక్తిని చాటిచెప్పే ప్రత్యేక ప్రదర్శనలు.

దక్ష యజ్ఞం: ఘనమైన ఇతిహాస నాటక ప్రదర్శన.

జానపద జాతర: మన గ్రామీణ జానపద కళల కోలాహలం.

అమెరికాలోని తెలుగువారందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ చారిత్రాత్మక రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని సిలికానాంధ్ర నిర్వహణ వర్గం కోరింది.



# పరిమళించిన మానవత్వం

- 'ట్రావెల్ బ్యాన్' తొలగింపు.. పక్షవాత బాధితుడికి పునర్జన్మ
- ఆర్థిక బకాయిలు చెల్లించి స్వదేశానికి పంపిన లులు గ్రూప్ చైర్మన్ యూసఫ్ అలీ
- సురక్షితంగా హైదరాబాద్ చేరుకున్న మొహమ్మద్ అబ్దుల్ అలీమ్

**జెడ్డా:** సౌదీ అరేబియాలో ఆర్థిక బకాయిల కారణంగా ట్రావెల్ బ్యాన్‌కు గురై అనంతరం పక్షవాతం బారినపడి తీవ్ర అవస్థలు పడుతున్న హైదరాబాద్‌వాసికి ఎట్టకేలకు ఉపశమనం లభించింది. లులు గ్రూప్ చైర్మన్ ఎంఏ యూసుఫ్ అలీ చూపిన చొరవ, మానవతా దృక్పథంతో ఆ ప్రవాస భారతీయుడు సురక్షితంగా స్వదేశానికి చేరుకుని తన కుటుంబ సభ్యులను కలుసుకున్నాడు.

హైదరాబాద్‌కు చెందిన మొహమ్మద్ అబ్దుల్ అలీమ్ (56) గత 15 ఏళ్లకు పైగా సౌదీ అరేబియాలో సేల్స్‌మ్యాన్‌గా పని చేశాడు. ఉద్యోగంలో ఉన్న సమయంలో వాయిదాల పద్ధతిలో ఒక వాహనం కొనుగోలు చేశాడు. అయితే చెల్లింపులు పూర్తి కాకముందే భార్య తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో అత్యవసరంగా భారత్‌కు రావాల్సి వచ్చింది. తర్వాత కొత్త వీసాతో హౌస్ డ్రైవర్‌గా సౌదీకి వెళ్లినప్పటికీ.. పాత వాహన బకాయిలు చెల్లించకపోవడంతో ఆ దేశ చట్టాల ప్రకారం అతనిపై న్యాయపరమైన చర్యలు తీసుకుని ప్రయాణ నిషేధం (ట్రావెల్ బ్యాన్) విధించారు. ఈ క్రమంలోనే అలీమ్‌కు స్ట్రోక్ రావడంతో పాక్షికంగా పక్షవాతం వచ్చింది. జెడ్డాలోని కింగ్ అబ్దుల్ అజీజ్ ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం అతడిని పరామర్శించేవారు ఎవరూ లేకపోవడంతో 'వక్ఫ్ దారకుం' ఆశ్రయ కేంద్రానికి తరలించారు. ఈ విషాద ఉదంతం గురించి తెలుసుకున్న లులు గ్రూప్ చైర్మన్ యూసుఫ్ అలీ తక్షణం స్పందించారు. అలీమ్‌పై ఉన్న వాహన బకాయిల మొత్తాన్ని చెల్లించేలా ఏర్పాట్లు చేసి అతనిపై ఉన్న ప్రయాణ నిషేధాన్ని ఎత్తివేయించారు. అంతే కాకుండా అతడు స్వదేశానికి తిరిగి వెళ్లేందుకు అవసరమైన అన్ని న్యాయపరమైన ప్రక్రియలను తన ప్రతినిధుల ద్వారా పూర్తి చేయించి, సురక్షితంగా సొంత ఊరికి పంపించారు. క్లిష్ట సమయంలో అండగా నిలిచి పునర్జన్మనిచ్చిన యూసుఫ్ అలీకి అలీమ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# న్యూజెర్సీలో ఘోర రోడ్డు ప్రమాదం

### భర్తను కారులో డ్రాప్ చేసి వస్తుండగా వెనుక నుంచి ఢీకొట్టిన కారు

### సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దీపారెడ్డి దుర్మరణం

**న్యూజెర్సీ:** అమెరికాలోని న్యూజెర్సీలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తెలుగు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ శ్రీపాతి దీపారెడ్డి (44) దుర్మరణంపాలయ్యారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా మాడ్గులకు చెందిన సూదిని పట్టాభి శేఖర్‌రెడ్డి–శశిరేఖ దంపతుల కుమార్తె దీపారెడ్డికి 20 ఏళ్ల క్రితం అదే జిల్లా ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన శ్రీపాతి రామకృష్ణారెడ్డితో వివాహమైంది. ఉపాధి నిమిత్తం 18 ఏళ్ల క్రితం న్యూజెర్సీకి వెళ్లిన ఈ దంపతులు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పని చేస్తూ అక్కడే స్థిరపడ్డారు. దీపారెడ్డి తన భర్త రామకృష్ణారెడ్డిని కారులో ఓ రైల్వేస్టేషన్ వద్ద దింపి తిరిగి ఇంటికి బయల్దేరింది. మార్గమధ్యంలో ఓ ప్రధాన కూడలి వద్ద సిగ్నల్ పడటంతో కారును నిలిపింది. అదే సమయంలో వెనుక నుంచి అత్యంత వేగంగా వచ్చిన మరో కారు దీపారెడ్డి కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా దీపారెడ్డి మృతితో ఆమె కుటుంబీకులు, బంధవులతో పాటు సహచరులు తీవ్ర విషాదంలో వున్నారు.





# ‘వందేమాతరం’ బిల్లుకు పెద్దల సభ పచ్చజెండా

## అవమానిస్తే మూడేళ్ల జైలు శిక్ష

జాతీయ గేయం ‘వందేమాతరం’ గౌరవాన్ని కాపాడేందుకు ఉద్దేశించిన కీలక బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ నెల 24వ తేదీన ఎగువ సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టగా.. నేడు (బుధవారం) సుదీర్ఘ చర్చ అనంతరం సభ ఆమోద ముద్ర వేసింది. ఇకపై వందేమాతరాన్ని అవమానించినా, లేదా ఎవరైనా ఆలపిస్తున్న సమయంలో ఉద్దేశపూర్వకంగా ఆటంకం కలిగించినా దాన్ని చట్టప్రకారం తీవ్ర నేరంగా పరిగణించేలా చట్టం చేయనున్నారు. వందేమాతరం బిల్లులో భాగంగా చరిత్రాత్మక ‘ది ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ ఆనర్ యాక్ట్-1971’ (జాతీయ గౌరవానికి భంగం కలిగించే నిరోధక చట్టం)లో కీలక సవరణలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం భారత జాతీయ గీతమైన ‘జనగణమన’కు ఎలాంటి చట్టపరమైన రక్షణలు అమల్లో ఉన్నాయో.. అవే అత్యున్నత రక్షణలను జాతీయ గేయమైన వందేమాతరానికి కూడా వర్తింపజేయడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని కేంద్రం స్పష్టం చేసింది. వందేమాతరాన్ని అవమానించడాన్ని నేరంగా పరిగణించి దోషులకు గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష విధించేలా ఈ బిల్లులో నిబంధనలు రూపొందించారు. కాగా బిల్లుపై సభలో చర్చ ప్రారంభం కాగానే ప్రతిపక్ష నేతలు భారీ ఎత్తున నినాదాలు చేశారు. ఇటీవల ఢిల్లీలో విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేశారని... దీనిపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభకు వచ్చి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చర్చలో పాల్గొనాలని సభ్యులను డిప్యూటీ చైర్మన్ హరివంశ్ పదేపదే కోరినప్పటికీ ఆందోళనలు విరమించలేదు. కేంద్ర సహాయ మంత్రి రాందాస్ అథవాలే బిల్లుపై మాట్లాడుతున్న సమయంలో ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

# స్వల్ప మరమ్మతులు మామూలే



ఈ 20 పెట్రోల్ వాడితే 2005 నుంచి 2016 మధ్య కాలంలో తయారైన బీఎస్ పాత వాహనాల్లోని రబ్బర్ భాగాలు త్వరగా పాడయ్యే ప్రమాదం ఉందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. దీనికి పరిష్కారంగా.. వాహనాల రెగ్యులర్ సర్వీసింగ్ సమయంలో కొన్ని రబ్బరు భాగాలు, గ్యాస్కెట్లు మార్చుకుంటే సరిపోతుందని తెలిపింది. ‘పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలపడం వల్ల పాత వాహనాల ఇంజిన్లు పాడవుతాయా? మైలేజీ తగ్గుతుందా?’ అని రాజ్యసభలో సీపీఐ ఎంపీ ఏఏ రహీమ్ అడిగిన ప్రశ్నకు మంత్రి నితిన్ గడ్కరీ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

# యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

## విద్యార్థుల భవిష్యత్తుకు రక్షణ: లోక్‌సభలో కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడి

పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. చర్చల అనంతరం బిల్లును మూజువాణి ఓటుతో సభ ఆమోదించింది. బిల్లులో మార్పులు చేయాలంటూ విపక్షాలు ప్రతిపాదించిన సవరణలను తిరస్కరించింది. పశ్నపత్రాల లీకేజీ, పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ఈ బిల్లులో నిబంధనలు పొందుపరిచారు. దేశవ్యాప్తంగా పోటీ పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం, అభ్యర్థుల ప్రయోజనాలను కాపాడడమే బిల్లు లక్ష్యమని ప్రభుత్వం తెలిపింది. ఈ యాంటీ పేపర్ లీక్ బిల్లు ఆమోదం అనంతరం లోక్‌సభ సమావేశాలను స్పీకర్ ఓం బిర్లా గురువారానికి వాయిదా వేశారు. కాగా పేపర్ లీక్ కేసుల్లో దోషులకు పదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా ఈ బిల్లును రూపొందించారు. ఇదివరకు 3-5 ఏళ్ల జైలు శిక్ష, రూ.10లక్షల వరకు జరిమానా ఉండేది. అదే వ్యవస్థీకృత నేరాల్లో అయితే 5-10 ఏళ్ల జైలు శిక్ష, రూ.కోటి వరకు జరిమానా ఉంది.

### విద్యార్థుల భవిష్యత్తుకు రక్షణ: కేంద్ర మంత్రి అమిత్ షా

‘పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సవరణ బిల్లు-2026’కు లోక్‌సభ ఆమోదం తెలిపిన సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ చట్టం ద్వారా పోటీ పరీక్షల్లో పారదర్శకత పెరుగుతుందని, పేపర్ లీకేజీలు, నకిలీ పరీక్షలు, ఇతర అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. నిజాయితీగా శ్రమించే విద్యార్థుల భవిష్యత్తును రక్షించడమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ‘పరీక్షల నిర్వహణలో ఎలాంటి అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవు. పేపర్ లీక్‌లు, మోసపూరిత కార్యకలాపాలు, పరీక్షల గోప్యతను భంగం చేసే వారిపై కఠిన శిక్షలు అమలు చేస్తాం. ఈ చట్టం అమల్లోకి రావడంతో పోటీ పరీక్షలపై విద్యార్థుల్లో విశ్వాసం మరింత పెరుగుతుంది. ప్రతిభ ఆధారంగా అవకాశాలు లభించే వ్యవస్థను బలోపేతం చేయడంలో ఇది కీలక మైలురాయిగా నిలుస్తుంది. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రయోజనాలను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటూ పరీక్షా వ్యవస్థను మరింత పారదర్శకంగా, విశ్వసనీయంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉంది’ అని అమిత్ షా స్పష్టం చేశారు.






# బస్సు డ్రైవర్ ఇంట్లో ....

## రూ.5.5 కోట్ల నోట్ల కట్టలు.. 15 కిలోల బంగారం..

పశ్చిమ బెంగాల్‌లో బస్సు డ్రైవర్ ఇంట్లో పెద్ద ఎత్తున నోట్ల కట్టలు, బంగారం బిస్కెట్లు బయటపడ్డాయి. ఇసుక, క్వారీ మాఫియాపై దర్యాప్తులో భాగంగా చేపట్టిన సోదాల్లో ఈ సొమ్మును పోలీసులు గుర్తించారు. ఇప్పటివరకు రూ.5.5 కోట్ల నగదు, 15 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. బీర్‌భూమ్ జిల్లాకు చెందిన మీనా మండల్ నివాసంలో పక్కా సమాచారంతో సోదాలు జరిపారు. ఈ క్రమంలో అతడి ఇంట్లో భారీగా అక్రమ నగదు బయటపడింది. స్థానికంగా ఇసుక, క్వారీ మాఫియా డాన్‌గా పేర్కొనే తులు మండల్‌కు.. మీనా మండల్ సమీప బంధువు. గతంలో బెంగాల్ ప్రభుత్వంలో బస్సు డ్రైవర్‌గా పనిచేసిన మీనా.. ఆ తర్వాత ఉద్యోగం మానేసి క్వారీ వ్యాపారం మొదలుపెట్టాడని పోలీసులు తెలిపారు. డబ్బు, బంగారంతో పాటు మీనా పేరు మీద పెద్ద ఎత్తున ఆస్తులు ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో గుర్తించారు. ఈ సంపద ఎలా వచ్చిందనేది తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆపరేషన్‌పై బెంగాల్ సీఎం సువేందు అధికారి ‘ఎక్స్’ వేదికగా స్పందించారు. పక్కా సమాచారంతో చేపట్టిన ఈ ఆపరేషన్ విజయవంతమైందని తెలిపారు. పోలీసులను అభినందించారు. ప్రజల సొమ్మును కొల్లగొట్టేవారిని ఎన్నటికీ వదిలిపెట్టబోమని, అవినీతికి వ్యతిరేకంగా తమ ప్రభుత్వం కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. కాగా బీర్‌భూమ్‌లో దాదాపు 250 క్వారీలు అక్రమంగా నడుస్తున్నాయని... అవన్నీ తులు మండల్ కనుసన్నల్లోనే పనిచేస్తున్నాయని పోలీసులు గుర్తించారు.



# ‘జెన్ జీ’లపై కంగనా వర్సెస్ సోనూసూద్



‘జెన్ జీ’లపై ప్రముఖ బాలీవుడ్ హీరోయిన్ కంగనా రనౌత్ చేసిన కామెంట్లపై నటుడు సోనూసూద్ స్పందించారు. ‘జనరేషన్ గట్టర్’ అంటూ కంగనా చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. కంగనా వ్యాఖ్యలు అవమానకరంగా ఉన్నాయని, ఆమె అలా మాట్లాడి ఉండాల్సింది కాదని సోనూసూద్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ‘ఆమె ఏం మాట్లాడిందో నేను వినలేదు. యువత వల్లే నటులకి గుర్తింపు వస్తుంది. వారే మనల్ని ఈ ఉన్నత స్థానానికి చేరుస్తారు. జనాలు మనకు మద్దతుగా నిలిచినంత కాలమే మనం ఇక్కడ రాణించగలం. వారు లేకపోతే మన మనుగడ కష్టం’ అని అన్నారు. కంగనా రనౌత్ జెన్ జీలను ‘గట్టర్’ అని సంబోధించిన విషయాన్ని రిపోర్టర్లు గుర్తు చేయగా.. ‘కంగనా నిజంగానే అలా అని ఉంటే.. ఆమె వ్యాఖ్యలు చాలా అవమానకరం. కంగనా అలా మాట్లాడి ఉండాల్సింది కాదు. మనం ఏం మాట్లాడుతున్నామో చాలా జాగ్రత్తగా ఆలోచించుకోవాలి. ఎందుకంటే ప్రజలు దేవుడితో సమానం. మీ వృత్తి ఏదైనా కావచ్చు.. ప్రజలు మీతో కనెక్ట్ అయి ఉన్నంత వరకే ఈ ప్రపంచంలో మీ ఉనికికి విలువ ఉంటుంది’ అని హితవు పలికారు.

# గల్ఫ్‌లో భారతీయుల భద్రతే మాకు ముఖ్యం

## భారత ప్రతినిధి పర్వతనేని హరీశ్ పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ఐరాసలో భారత్ ఆందోళన




పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. హర్మూజ్ జలసంధి లో వాణిజ్య నౌకలపై జరుగుతున్న దాడులను ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (ఖచీూజ)లో తీవ్రంగా ఖండించింది. హింసాత్మక ఘటనలు వెంటనే నిలిపివేసి, అంతర్జాతీయ జలమార్గాల్లో స్వేచ్ఛాయుత నౌకాయానాన్ని పునరుద్ధరించాలని స్పష్టం చేసింది. పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వం సాధించేందుకు దౌత్య మార్గమే సరైనదని భారత్ పునరుద్ఘాటించింది. ఐరాస భద్రతా మండలిలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ మాట్లాడుతూ ఈ నెల హర్మూజ్ జలసంధిలో జీఎఫ్ఎస్ గెలాక్సీ, ఎంటీ ఏఐ బహియాహ్, ఎంటీ మొంబాసా నౌకలపై దాడులు జరిగాయన్నారు. ఈ దాడుల్లో పలువురు భారతీయులు గాయపడగా, ఒకరు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. మరో వ్యక్తి గల్లంతయ్యాడని ఆందోళన వ్యక్తం చేశారు. వాణిజ్య నౌకలు, పౌర మౌలిక వసతులపై దాడులు తక్షణమే ఆగాలన్నారు. గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న భారతీయుల భద్రత తమకు అత్యంత ప్రాధాన్య అంశమన్నారు. హూతీలు సముద్ర రవాణాపై కొనసాగిస్తున్న దాడులను తీవ్రంగా ఖండించారు. బాబ్ ఎల్ మాండెబ్ జలసంధి, దక్షిణ ఎర్ర సముద్ర ప్రాంతంలో నౌకాయానాన్ని కాపాడటం ప్రపంచ దేశాల ఉమ్మడి బాధ్యత అని పేర్కొన్నారు.



# ప్రాణాలకు తెగించి..

## పదేళ్ల బాలుడిని కాపాడిన 16 ఏళ్ల లైఫ్‌గార్డ్!

సముద్రపు రాకాసి అలల మధ్య చిక్కుకుని మృత్యువుతో పోరాడుతున్న ఒక పదేళ్ల బాలుడిని 16 ఏళ్ల యువ లైఫ్‌గార్డ్ ప్రాణాలకు తెగించి కాపాడాడు. అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రం శాంటా క్రూజ్‌లో ఉన్న ప్రసిద్ధ సీబ్రైట్ స్టేట్ బీచ్‌లో ఈ రోమాంచిత సంఘటన చోటుచేసుకుంది. అప్పటివరకు ప్రశాంతంగా ఉన్న సముద్రం ఒక్కసారిగా ఉగ్రరూపం దాల్చింది. తీరం వైపు సుమారు 8 నుంచి 10 అడుగుల ఎత్తులో చండప్రచండమైన అలలు ఎగిసిపడ్డాయి. అదే సమయంలో తీరంలో ఆడుకుంటున్న పదేళ్ల బాలుడు అలల ఉధృతికి ఊహించని విధంగా నీటిలోకి కొట్టుకుపోయాడు. విధుల్లో ఉన్న 16 ఏళ్ల యువ లైఫ్‌గార్డ్ రైడర్ విలియమ్స్ ఈ ప్రమాదాన్ని వెంటనే గమనించాడు. క్షణం కూడా ఆలస్యం చేయకుండా ఉధృతంగా వస్తున్న అలలను చీల్చుకుంటూ నీటిలోకి దూకి బాలుడిని గట్టిగా పట్టుకున్నాడు. రాకాసి అలలు వారిద్దరినీ ముంచెత్తుతున్నాజజజ బాలుడిని వదలకుండా సురక్షితంగా ఒడ్డుకు చేర్చాడు. అక్కడున్న తోటి లైఫ్‌గార్డ్, పర్యాటకులు సైతం రక్షణ చర్యల్లో సహాయపడ్డారు. అత్యంత సాహసవంతమైన రెస్క్యూ దృశ్యాలను స్థానిక ఫొటోగ్రాఫర్ తన కెమెరాలో బంధించగా ఆ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రాణాపాయం నుంచి బాలుడిని కాపాడిన యువ లైఫ్‌గార్డ్ ధైర్యసాహసాలను నెటిజన్లతో పాటు పలువురు ప్రముఖులు ప్రశంసిస్తున్నారు.

# క్వాంటాస్ ఎయిర్‌లైన్స్ ప్రపంచ రికార్డు

ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ విమానయాన సంస్థ 'క్వాంటాస్ ఎయిర్‌లైన్స్' సరికొత్త ప్రపంచ చరిత్ర సృష్టించింది. ఆ సంస్థకు చెందిన బోయింగ్ ఎ350 విమానం 24 గంటల 23 నిమిషాల పాటు ఏకధాటిగా ప్రయాణించి వాణిజ్య విమానయాన రంగంలో అత్యంత సుదీర్ఘ ప్రయాణ రికార్డు నెలకొల్పింది. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ నుంచి బయల్దేరిన ఈ విమానం ఏకంగా 23,075 కిలోమీటర్లు ప్రయాణించి ఫ్రాన్స్‌లోని టౌలాస్‌కు చేరుకుంది. గతంలో అత్యధిక సమయం ప్రయాణించిన రికార్డు 'బోయింగ్ 777' (22 గంటల 42 నిమిషాలు) పేరిట ఉండేది. ఆ రికార్డును క్వాంటాస్ ఎయిర్‌లైన్స్ తిరగరాసింది.

ఫ్లైట్-ట్రాకింగ్ డేటా ప్రకారం.. ఈ విమానం జులై 27న స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 5.27 గంటలకు మెల్‌బోర్న్ నుంచి టేకాఫ్ అయింది. సుదీర్ఘ ప్రయాణం అనంతరం జులై 28న టౌలాస్‌లోని ఎయిర్‌బస్ ప్రధాన కార్యాలయంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. ఈ ప్రత్యేక ప్రయాణ సమయంలో విమానంలో 12 మంది సిబ్బంది ఉన్నారు.ఎన్నో ఏళ్లుగా క్వాంటాస్ ఎయిర్‌లైన్స్ డ్రీమ్ ప్రాజెక్ట్‌గా భావిస్తున్న 'ప్రాజెక్ట్ సన్‌రైజ్'లో ఈ ప్రయాణం ఒక కీలక మైలురాయిగా నిలిచిందని సంస్థ తెలిపింది. 2027 నుంచి ఆస్ట్రేలియా తూర్పు తీరం నుంచి లండన్, న్యూయార్క్‌లకు నేరుగా విమానాలు నడపాలని క్వాంటాస్ లక్ష్యంగా పెట్టుకుంది. అందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ విమానంలో ఒక్కో ప్రయాణంలో 238 మంది ప్రయాణించవచ్చు. సుదూర ప్రయాణాలకు అనుగుణంగా చేసిన మార్పుల అనంతరం జూన్ నుంచి పరీక్షలు నిర్వహిస్తుండగా... ఈ తాజా రికార్డ్ తమ ప్రాజెక్ట్‌కు ఎంతో బలాన్నిచ్చిందని సంస్థ సంతోషం వ్యక్తం చేసింది.



# టెలిగ్రామ్ అధినేత దురోవ్‌పై రష్యా మోస్ట్ వాంటెడ్ కేసు

ప్రముఖ మెసేజింగ్ యాప్ 'టెలిగ్రామ్' వ్యవస్థాపకుడు పావెల్ దురోవ్ ఉగ్రవాదానికి సహకరిస్తున్నారని రష్యా తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ మేరకు ఆయన్ను 'ఇంటర్నేషనల్ మోస్ట్ వాంటెడ్' జాబితాలో చేర్చినట్లు రష్యా సమాఖ్య భద్రతా సంస్థ (FSB) అధికారికంగా ప్రకటించింది. ఉక్రెయిన్ ఆధారిత ఉగ్రవాద, తీవ్రవాద సంస్థలు టెలిగ్రామ్‌లోని ఛానెళ్లు, చాట్‌లను విధ్వంసకర చర్యలకు ఉపయోగిస్తున్నప్పటికీ.. వాటిని తొలగించడంలో సంస్థ యాజమాన్యం తీవ్రంగా విఫలమైందని రష్యా ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే దురోవ్‌పై కేసు నమోదు చేసినట్లు వెల్లడించింది.కాగా ఈ ఏడాది ఫిబ్రవరిలో రష్యా ప్రభుత్వం తనపై విచారణ ప్రారంభించిన సమయంలో పావెల్ దురోవ్ తీవ్రంగా స్పందించారు. వ్యక్తిగత గోప్యత, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను అణిచివేయడానికి, టెలిగ్రామ్ యాప్‌ను నియంత్రించడానికే రష్యా ప్రభుత్వం తనపై తప్పుడు కేసులు బనాయిస్తోందని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి రష్యా ప్రభుత్వం ఇంటర్నెట్‌పై నియంత్రణను మరింత కఠినతరం చేసింది. ఇప్పటికే ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ వంటి ప్రముఖ సోషల్ మీడియా వేదికలను నిషేధించిన సంగతి తెలిసిందే. వీటితో పాటు వాట్సాప్, టెలిగ్రామ్‌లపై కూడా ప్రభుత్వం ఆంక్షలు విధించింది.

## ఉక్రెయిన్ ఓడరేవులో 13 మంది

# భారతీయ నావికులు దిగ్బంధం

## స్పందించిన భారత దౌత్య కార్యాలయం

యుద్ధ ప్రభావిత దేశం ఉక్రెయిన్‌లోని చోర్నోమోర్స్క్ ఓడరేవులో ఓ కార్గో నౌకలో 13 మంది భారతీయ నావికులు చిక్కుకుపోవడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనపై ఉక్రెయిన్‌లోని భారత దౌత్యకార్యాలయం తక్షణం స్పందించింది. నావికుల భద్రతకే అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, వారందరినీ సురక్షితంగా బయటకు తీసుకువచ్చేందుకు స్థానిక సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని ప్రకటించింది. మొత్తం 15 మంది సిబ్బంది ఉన్న 'ఎమ్‌వీ అమీర్-1' నౌకలో 13 మంది భారతీయులు ఉన్నారు. ప్రస్తుతం ఈ నౌక తీవ్ర యుద్ధ ప్రభావిత ప్రాంతంలో నిలిచిపోయిందని 'ఫార్వర్డ్ సీమన్స్ యూనియన్ ఆఫ్ ఇండియా' తెలిపింది. నౌక నిలిచివున్న సమీప ప్రాంతాల్లో నిరంతరం డ్రోన్, క్షిపణి దాడులు జరుగుతుండటంతో పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారిందని యూనియన్ పేర్కొంది. నౌకలోని సిబ్బంది తీవ్ర భయాందోళనల మధ్య రోజులు గడుపుతున్నారని వెల్లడించింది. పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భారత ప్రభుత్వం, నౌక యాజమాన్యం తక్షణం జోక్యం చేసుకుని నావికులను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని ఎఫ్ఎస్‌యుఐ విజ్ఞప్తి చేసింది.



# చీప్ హాలిడే ట్రిప్ పేరుతో మోసం




## థాయ్‌లాండ్‌లో ముగ్గురు భారతీయు యువకుల కిడ్నాప్

తక్కువ బడ్జెట్‌లో థాయ్‌లాండ్ పర్యటన అనగానే ఆశపడి వెళ్లిన ముగ్గురు భారతీయ యువకులకు ఆ టూర్ తీవ్ర పీడకలగా మారింది. 'చీప్ హాలిడే ప్యాకేజీ' పేరుతో ఎరవేసి ఆ ముగ్గురినీ పట్టాయాకు పిలిపించిన ఒక గ్యాంగ్ వారిని కిడ్నాప్ చేసి రూ.40 లక్షలు సమర్పించుకోవాలని వేధించింది. ఈ దారుణానికి ఒడిగట్టింది కూడా భారతీయులే కావడం విశేషం.

బ్యాంకాక్‌లో నివసిస్తున్న ఒక పాకిస్థానీ వ్యక్తితో కలిసి ఐదుగురు భారతీయులు ఒక ముఠాగా ఏర్పడ్డారు. వీరు ఆన్‌లైన్ వేదికగా "తక్కువ ఖర్చుతో వారం రోజులు థాయ్‌లాండ్ టూర్" అని ప్రకటన ఇచ్చారు. ఇది నిజమని నమ్మి భారతదేశానికి చెందిన మోహిత్ (23), ఆశిష్ (24), హిమాన్షు (20) అనే ముగ్గురు యువకులు ఆ ముఠాను సంప్రదించారు. వారందరినీ పట్టాయాకు రప్పించిన కిడ్నాపర్లు అక్కడి నుంచి ఒక నిర్మానుష్యమైన అపార్ట్‌మెంట్‌కు తరలించారు. అనంతరం వారి చేతులు, కాళ్లు కట్టేసి, నోటికి టేప్‌లు వేసి బంధించారు. కిడ్నాపర్లు ఆ యువకులపై దాడి చేస్తూ ఆ దృశ్యాలను వీడియో కాల్ ద్వారా వారి కుటుంబ సభ్యులకు చూపించారు. ఒక్కొక్కరికీ రూ.40 లక్షలు ఇస్తేనే వదిలిపెడతామని, లేకపోతే చంపేస్తామని బెదిరించారు. పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు విదేశీ నంబర్ల ద్వారా ఈ ఫోన్ కాల్స్ చేశారు.

రంగంలోకి దిగిన భారత ఎంబసీ

బాధితుల కుటుంబ సభ్యులు బ్యాంకాక్‌లోని తమ బంధువుల ద్వారా భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించారు. ఎంబసీ అధికారుల సమాచారంతో పట్టాయా పోలీసులు వెంటనే రంగంలోకి దిగి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. వీడియో కాల్స్ ఆధారంగా అపార్ట్‌మెంట్‌ను గుర్తించి దాడి చేసి తీవ్ర గాయాలతో ఉన్న ముగ్గురు యువకులను క్షేమంగా కాపాడారు. పోలీసులు వచ్చేసరికి నిందితులు అక్కడి నుంచి పరారైనప్పటికీ, వీడియో కాల్స్ ఆధారంగా బ్యాంకాక్‌లోని ఖ్లాంగ్‌తాన్ ప్రాంతంలో ఉన్న ఒక హోటల్లో దాక్కున్న ఐదుగురిని అరెస్ట్ చేశారు. నిందితులను అవతార్ సింగ్ (38), జగ్‌జీత్ సింగ్ (38), రాంబాలక్ కుమార్ (24), సుఖ్‌బీర్ సింగ్ (37), కుల్రాజ్ సింగ్ (27)గా గుర్తించారు. వీరు అప్పటికే విమానంలో పరారయ్యేందుకు ఏర్పాట్లు చేసుకుంటుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంతకుముందే మరో వ్యక్తిని కిడ్నాప్ చేసి రూ.30 లక్షలు వసూలు చేసి వదిలేసినట్టు విచారణలో తేలింది. భారత ఎంబసీ, థాయ్ పోలీసుల తక్షణ స్పందనతో ముగ్గురు భారతీయ యువకులు సురక్షితంగా బయటపడ్డారు.

# ఐపీఎల్ చరిత్రలో సరికొత్త మైలురాయి

**300 మిలియన్ డాలర్ల బ్రాండ్‌గా ఆర్సీబీ**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలోనే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు అరుదైన ఘనత సాధించింది. 300 మిలియన్ డాలర్ల బ్రాండ్ విలువ దాటిన తొలి ఐపీఎల్ ఫ్రాంచైజీగా నిలిచింది. యూఎస్‌కు చెందిన ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ 'హౌలిహాన్ లోకీ' విడుదల చేసిన '2026 ఐపీఎల్ వాల్యుయేషన్ స్టడీ' అనే నివేదిక ప్రకారం ఆర్సీబీ బ్రాండ్ విలువ 16 శాతం పెరిగి 312 మిలియన్ డాలర్లకు చేరింది. మరోవైపు ఐపీఎల్ మొత్తం వ్యాపార విలువ తొలిసారి 20.6 బిలియన్ డాలర్లకు చేరి మరో మైలురాయి అందుకుంది. 2026 సీజన్‌లో ఐపీఎల్‌తో పాటు మహిళల ప్రీమియర్ లీగ్ టైటిళ్లను గెలవడం, భారీగా అభిమానులు, బలమైన వాణిజ్య ఒప్పందాలు ఆర్సీబీ విలువ పెరగడానికి ప్రధాన కారణాలుగా నివేదిక పేర్కొంది. ఈ జాబితాలో ముంబయి ఇండియన్స్ 264 మిలియన్ డాలర్లతో రెండో స్థానంలో ఉండగా కోల్‌కతా నైట్‌రైడర్స్ 245 మిలియన్ డాలర్లతో మూడో స్థానంలో నిలిచింది. ధోనీ లేకపోవడం, ఈ సీజన్లో వరుస పరాజయాలు చవిచూడటంతో చెన్నై సూపర్ కింగ్స్ 244 మిలియన్ డాలర్లతో నాలుగో స్థానానికి పరిమితమైంది. ఎస్ఆర్‌హెచ్, ఆర్ఆర్, జీటీ, ఢిల్లీ క్యాపిటల్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. నివేదిక ప్రకారం




2023లో 15.4 బిలియన్ డాలర్లుగా ఉన్న ఐపీఎల్ బ్రాండ్ విలువ.. 2024లో 16.4 బిలియన్ డాలర్లు, 2025లో 18.5 బిలియన్ డాలర్లకు పెరిగి ఇప్పుడు 20.6 బిలియన్ డాలర్లను చేరుకుంది. మీడియా హక్కులు, స్పాన్సర్‌షిప్‌లు, టికెట్ విక్రయాలతో కలిపి 2026 సీజన్ ఆదాయం 1.8 బిలియన్ డాలర్లను దాటే అవకాశం ఉందని అంచనా వేసింది. 2028 నుంచి అమల్లోకి వచ్చే కొత్త మీడియా హక్కుల ఒప్పందం ద్వారా ఐపీఎల్ విలువ మరింత పెరిగే అవకాశముందని నివేదిక స్పష్టం చేసింది.

# సెమీస్‌కు బాక్సర్లు సాక్షి, అరుంధతి

**కామన్వెల్త్‌లో భారత్‌కు మరో రెండు పతకాలు ఖాయం!**

కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత బాక్సర్లు మరోసారి సత్తా చాటారు. మహిళల 51 కేజీల విభాగంలో సాక్షి చౌదరి, 66 కేజీల విభాగంలో అరుంధతి చౌదరి సెమీ ఫైనల్‌కు అర్హత సాధించారు. భారత్‌కు మరో రెండు పతకాలు ఖాయం చేశారు. ఇప్పటికే లవ్లీనా బోర్గొహైన్ (75 కేజీలు), ప్రియా ఘంఘాస్ (60 కేజీలు), ప్రీతి పవార్ (54 కేజీలు), జాదుమణి సింగ్ (55 కేజీలు) కూడా సెమీస్‌కు చేరడంతో భారత్‌కు పతకాల పంట పండింది. బాక్సింగ్‌లో భారత్‌కు ఐదు పతకాలు రావడం లాంఛనమైంది. క్వార్టర్ ఫైనల్లో సాక్షి



చౌదరి ఉత్తర ఐర్లాండ్‌కు చెందిన కైట్‌లిన్ ఫ్రయర్స్‌పై 5-0 తేడాతో ఘన విజయం సాధించింది. తన ఎత్తు, రీచ్‌ను సమర్థంగా వినియోగించుకున్న సాక్షి ఆరంభం నుంచే ప్రత్యర్థిపై ఆధిపత్యం చెలాయించింది. ప్రత్యర్థి దూకుడుగా ఆడినా చక్కటి ఫుట్‌వర్క్, కచ్చితమైన పంచ్‌లతో సాక్షి మ్యాచ్‌ను పూర్తిగా తన ఆధీనంలో ఉంచుకుంది. మరో క్వార్టర్ ఫైనల్లో అరుంధతి చౌదరి న్యూజిలాండ్ బాక్సర్ మోర్గాన్ హెండర్సన్‌పై 3-1తో విజయం సాధించింది. హోరాహోరీగా సాగిన ఈ పోరులో అరుంధతి చివరికి పైచేయి సాధించి సెమీస్‌కు అర్హత సాధించింది.

# గుల్వీర్ సింగ్ చరిత్ర

**- కామన్వెల్త్ గేమ్స్ 10వేల మీటర్ల పరుగులో రజత పతకం**
**- తొలి భారతీయుడిగా రికార్డు!**




గ్లాస్‌గో: భారత అథ్లెట్ గుల్వీర్ సింగ్ చరిత్ర సృష్టించాడు. కామన్వెల్త్ క్రీడల్లో మెన్స్ 10వేల మీటర్ల ఈవెంట్‌లో పతకం సాధించిన తొలి భారతీయుడిగా నిలిచాడు. ఆ ఈవెంట్‌లో గుల్వీర్ రజత పతకం కైవసం చేసుకున్నాడు. జాతీయ రికార్డు హోల్డర్ అయిన గుల్వీర్.. కామన్వెల్త్ గేమ్స్‌లో ఇండియాకు అథ్లెటిక్స్‌లో రెండో సిల్వర్ మెడల్ అందించాడు. ఇదే మెగా ఈవెంట్‌లో మెన్స్ హైజంప్ కేటగిరీలో సర్వేశ్ కుషేర్ కూడా సిల్వర్ మెడల్ గెలుచుకున్నాడు. గుల్వీర్ సింగ్ 27:49.78 సెకన్లలో పదివేల మీటర్ల పరుగును ఫినిష్ చేశాడు. మొదటి స్థానంలో ఆస్ట్రేలియా అథ్లెట్ కై రాబిన్‌సన్ ఉన్నాడు. 27:48.93 సెకండ్స్ టైంతో రాబిన్‌సన్ స్వర్ణ పతకాన్ని ఎగురేసుకుపోయాడు.

గ్లాస్‌గోలోని స్కాట్‌స్టోన్ స్టేడియంలో భారీ వర్షం మధ్య పదివేల మీటర్ల ఈవెంట్ నిర్వహించారు. ప్రతికూల వాతావరణంలోనూ భారత అథ్లెట్ గుల్వీర్ అద్భుత ప్రదర్శన ఇచ్చాడు. ఆరంభం నుంచి లీడింగ్‌లో ఉన్న 28 ఏళ్ల గుల్వీర్.. ఫినిషింగ్ ల్యాప్స్ సమయంలో అద్భుతంగా దూసుకెళ్లాడు. మెడల్ గెలవడం ఎప్పుడూ సంతోషాన్ని ఇస్తుందని, రేస్ బాగా జరిగిందని, వర్షం ఉన్నా.. మెడల్ గెలవడం వల్ల అవన్నీ మరిచిపోతామని... ఎండ, వాన, వేడి ఇవేమీ గుర్తుకు రావని, అన్నీ భగవంతుడిపైనే వదిలేశానని ఆసియా ఛాంపియన్ గుల్వీర్ అన్నారు.

# ప్లేయర్ల సంఖ్యా పెంచండి

**- ఐసీసీకి ఆస్ట్రేలియా కోచ్ మెక్‌డొనాల్డ్ వినతి**



వన్డే ప్రపంచ కప్-2027 నిర్వహణలో ఐసీసీ చేసిన మార్పులపై ఆస్ట్రేలియా కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ స్పందించాడు. జట్ల సంఖ్య పెంచినట్లే.. ఒక్కో జట్టులో ప్లేయర్ల సంఖ్య కూడా పెంచాలని ఐసీసీని కోరాడు. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న ఈ మెగా టోర్నీలో 14 జట్లు పాల్గొననున్నాయి. కొత్త ఫార్మాట్ కారణంగా ఫైనల్ చేరే జట్టు కనీసం 13 మ్యాచ్‌లు, కొన్ని పరిస్థితుల్లో 15 మ్యాచ్‌ల వరకు ఆడాల్సి వస్తుంది. 'ఇలాంటి పరిస్థితుల్లో ప్రస్తుతం అమల్లో ఉన్న 15 మంది సభ్యుల జట్టు సరిపోదు. ఎక్కువ మ్యాచ్‌లు, భిన్నమైన వాతావరణ పరిస్థితులు, గాయాల సమస్యలను దృష్టిలో ఉంచుకుని కనీసం 17 మంది సభ్యులతో కూడిన జట్టుకు ఐసీసీ అనుమతి ఇవ్వాలి. 2023 ప్రపంచ కప్‌లో ట్రావిస్ హెడ్ గాయపడటంతో ఆస్ట్రేలియా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. ఐసీసీ నిబంధనల కారణంగా అతడిని జట్టు నుంచి తొలగించలేకపోయాం. దాంతో తొలి మ్యాచ్‌ల్లో పూర్తి స్థాయి జట్టుతో బరిలోకి దిగే అవకాశం లేకుండా పోయింది. న్యూజిలాండ్ కూడా ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొంది' అని మెక్‌డొనాల్డ్ వెల్లడించాడు.

**ఫిఫాలో కూడా..**

'రానున్న ప్రపంచ కప్‌కు ముందు ఆస్ట్రేలియా 14 నెలల్లో 20కుపైగా టెస్టులు ఆడాల్సి ఉంది. భారత్, ఇంగ్లండ్ పర్యటనలు కూడా ఉండటంతో ఆటగాళ్లపై పని భారం మరింత పెరుగుతుంది. కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్ వంటి కీలక బౌలర్లు ఇప్పటికే గాయాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల జరిగిన ఫిఫా ప్రపంచ కప్‌లో నిర్వాహకులు 26 మంది సభ్యులతో జట్టుకు అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. ప్రపంచ కప్ వంటి మెగా టోర్నీల్లో అత్యుత్తమ ఆటగాళ్లు అందుబాటులో ఉండాలంటే ఐసీసీ కూడా జట్ల పరిమాణాన్ని పెంచే అంశంపై సానుకూలంగా ఆలోచించాలి' అని మెక్‌డొనాల్డ్ ఐసీసీకి విజ్ఞప్తి చేశాడు.

# జాతీయ జట్టుకు వీడ్కోలు

**బ్రెజిల్ దిగ్గజ క్రీడాకారుడు నెయ్‌మార్ ప్రకటన**

ఫుట్‌బాల్ బ్రెజిల్ జాతీయ జట్టుకు వీడ్కోలు పలుకుతున్నట్లు దిగ్గజ క్రీడాకారుడు నెయ్‌మార్ (34) జూనియర్ తెలిపాడు. 16 ఏళ్ల కెరీర్ నుంచి రిటైర్ అవుతున్నట్లు ఆయన బుధవారం అధికారికంగా వెల్లడించాడు. బ్రెజిల్ తరఫున అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా అతడు రికార్డు నెలకొల్పాడు. ఫిఫా వరల్డ్ కప్-2026లో లీగ్ దశలో బ్రెజిల్ నార్వే చేతిలో 2-1 తేడాతో ఓడిపోయింది. దీంతో వరల్డ్ కప్ నుంచి బ్రెజిల్ నిష్క్రమించింది. అప్పుడు జాతీయ జట్టుకు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. దేశం తరఫున చెమటోడ్చాను, పసుపు రంగు జెర్సీ వేసుకుని పోరాడాను. ఇక ఆ జెర్సీని ధరించను అని అన్నాడు. ఫుట్‌బాల్ ప్రపంచకప్, కోపా అమెరికా, ఒలింపిక్స్‌లలో ఆడాడు. కోపా సుందామెరికానా టోర్నీలో శాంటోస్ క్లబ్ తరఫున ఆడగా 4-2 తేడాతో యూనివర్సిడాడ్ సెంట్రల్ జట్టు ఓడిపోయింది. ఈ సమయంలో డ్రెస్సింగ్ రూమ్‌లో సహచర యువ ఆటగాళ్లను వెక్కిరించి బెదిరించాడని వచ్చిన వార్తలను అతడు ఖండించిన సందర్భంగా జాతీయ జట్టుకు రిటైర్‌మెంట్ ప్రకటించాడు.




# టాపర్లు మనోళ్లే!

**ఐసీసీ ర్యాంకుల్లో ఇషాన్, గిల్ హవా**
**టాప్-50లో వైభవ్ సూర్యవంశీ**

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో భారత క్రికెటర్లు సత్తా చాటారు. ముఖ్యంగా టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తన ర్యాంకుల వేటను ఘనంగా మొదలుపెట్టాడు. ఇంగ్లాండ్‌పై అరంగేట్రం చేసిన అతడు టీ20 సిరీస్‌లో పెద్దగా ప్రభావం చూపించకపోయినా జింబాబ్వేపై వన్డేల్లో విజృంభించాడు. మూడు వన్డేల్లో 151 పరుగులు సాధించి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచాడు. ఈ ప్రదర్శనతో ఏకంగా 230 స్థానాలు ఎగబాకి టాప్-50లో అడుగుపెట్టాడు. ప్రస్తుతం 596 రేటింగ్ పాయింట్లతో 48వ స్థానంలో కొనసాగుతున్నాడు.

**టీ20ల్లో అగ్రస్థానంలో ఇషాన్ కిషన్**

టీ20 బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ ఆటగాడు ఇషాన్ కిషన్ 910 పాయింట్లతో అగ్రస్థానంలో (నెం.1) కొనసాగుతున్నాడు. అయితే ఇంగ్లాండ్‌పై పర్వాలేదనిపించిన యువ ఓపెనర్ అభిషేక్ శర్మ, జింబాబ్వేపై తేలిపోవడంతో తన ర్యాంక్‌ను చేజార్చుకున్నాడు. ఒక స్థానం కోల్పోయి 819 పాయింట్లతో మూడో ర్యాంకుకు పడిపోయాడు. పాకిస్థాన్ ఆటగాడు సాహిబ్జాదా ఫర్హాన్ (848) రెండో ర్యాంకుకు చేరుకోగా, తెలుగోడు తిలక్ వర్మ (750) రెండు స్థానాలు ఎగబాకి ఆరో ర్యాంక్‌లో నిలిచాడు. టీ20 బౌలింగ్ విభాగం టాప్-10లో భారత్ నుంచి మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (669) మాత్రమే ఉన్నాడు. అతడు మూడు స్థానాలు కోల్పోయి 9వ ర్యాంకులో ఉండగా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఐదు స్థానాలు దిగజారి 17వ ర్యాంకుకు పడిపోయాడు.

**వన్డేల్లో శుభమన్ గిల్ టాప్ ప్లేస్**

వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత కెప్టెన్ శుభమన్ గిల్ అగ్రస్థానానికి చేరుకున్నాడు. గిల్ ఖాతాలో ప్రస్తుతం 801 పాయింట్లు ఉన్నాయి. ఇప్పటివరకు ఆ స్థానంలో ఉన్న కివీస్ ఆటగాడు డారిల్ మిచెల్ (794) రెండో స్థానానికి పడిపోయాడు. సీనియర్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ (767), రోహిత్ శర్మ (758) వరుసగా మూడు, నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నారు. వన్డే బౌలింగ్ టాప్-10లో భారత్ నుంచి ఒక్కరూ లేకపోవడం గమనార్హం. కుల్దీప్ యాదవ్ (596) 11వ స్థానంతో సరిపెట్టుకున్నాడు.

**జట్ల పరంగా భారత్‌దే హవా..**

టీమ్ ర్యాంకింగ్స్ పరంగా చూస్తే... వన్డే, టీ20 ఫార్మాట్లలో టీమిండియా అగ్రస్థానంలో (నెం.1) నిలిచింది. టెస్టుల్లో మాత్రం నాలుగో ర్యాంకులో కొనసాగుతోంది. టీ20ల్లో 268 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్న భారత్‌కు అన్నే పాయింట్లు (268) సాధించిన ఇంగ్లాండ్ నుంచి తీవ్ర పోటీ ఎదురవుతోంది.

# సర్జరీ విజయవంతం


**కోయంబత్తూరులో అయ్యప్పకు రామ్‌చరణ్ దంపతుల ప్రత్యేక పూజలు**



మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ తన సతీమణి ఉపాసన కొణిదెలతో కలిసి కోయంబత్తూరులోని ప్రసిద్ధ అయ్యప్ప స్వామి ఆలయాన్ని సందర్శించారు. కోయంబత్తూరులోని ప్రముఖ గంగా హాస్పిటల్‌లో తన మణికట్టుకు విజయ వంతంగా సర్జరీ ముగిసి డిశ్చార్జ్ అయిన వెంటనే ఆయన నేరుగా ఆలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దంపతులు ఇద్దరూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్తిగా నలుపు రంగు దుస్తుల్లో కనిపిస్తూ రామ్ చరణ్ తన కుడి చేతికి కట్టుతో ఆలయానికి వెళ్లారు. ఈ విజిట్‌లో భాగంగా ఉపాసన ఆవుకు అరటిపండ్లు తినిపిస్తూ కనిపించగా...దీనికి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్.రాజ శేఖరన్ నేతృత్వంలో సర్జరీ విజయ వంతమైంది. గాయం తీవ్రత దృష్ట్యా మయామికి చెందిన ప్రసిద్ధ హ్యాండ్ అండ్ రిస్ట్‌స్పెషలిస్ట్ డాక్టర్ అలెజాండ్రో బాడియా కూడా ఈ శస్త్ర చికిత్స నిపుణుల బృందంలో భాగమయ్యారు. ప్రస్తుతం రామ్‌చరణ్ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. అయితే పూర్తిగా కోలుకోవడానికి సుమారు ఎనిమిది వారాలపాటు విశ్రాంతిఅవసరమని సూచించారు.వైద్యులనుంచి పూర్తి క్లియరెన్స్ వచ్చినతర్వాతే ఆయన మళ్లీ షూటింగ్‌ల్లో పాల్గొనే అవకాశం ఉంది.

# రెండు భాగాలుగా అల్లు అర్జున్ 'రాకా'!



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్-వరల్డ్ ప్రాజెక్ట్ 'రాకా' సినిమాకు సంబంధించి ఓ సరికొత్త వార్త ఫిలింనగర్ సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. అనౌన్స్‌మెంట్‌తోనే భారీ అంచనాలను రేకెత్తించిన ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక క్రేజీ అప్డేట్ బయటకు వచ్చింది. మీడియా కథనాల ప్రకారం... 'రాకా' చిత్రాన్ని మేకర్స్‌సింగిల్ పార్ట్‌గా కాకుండా రెండు భారీ భాగాలుగా తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. రెండిటినీ కలిపి ఏకంగా రూ.1,000 కోట్ల భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నట్లు సమాచారం. రెండు భాగాల్లో ఇద్దరు స్టార్ హీరోయిన్లు అలరించనున్నారు. ఒక భాగంలో అల్లు అర్జున్ సరసన బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణె నటిస్తుండగా, మరో భాగంలో టాలెంటెడ్ నటి మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రలో కనిపించబోతున్నట్టు సమాచారం. కథాంశం విషయానికొస్తే... అట్లీ ఈ చిత్రాన్ని అత్యంత వైవిధ్యంగా ప్లాన్ చేశారు.

ఒక పార్ట్‌ను పూర్తిగా హిస్టా రికల్ బ్యాక్‌డ్రాప్, ఫాంటసీ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిస్తుండగా, మరో పార్ట్‌ను పూర్తిగా భిన్నమైన ఫ్యూచరిస్టిక్ ప్రపంచంలో నడిచేలా రూపొందిస్తున్నారట. ఇందులో హిస్టారికల్ నేపథ్యంలో వచ్చే భాగంలో దీపిక నటిస్తుందని తెలుస్తోంది. బాలీవుడ్ బాద్షా షారుఖ్‌ఖాన్ ఒక ప్రత్యేక అతిథి పాత్రలో కనిపించనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది.

# 'లెనిన్'లో ఐటెం సాంగ్ కోసం రష్మికని అనుకున్నారా...!



అక్కినేని అఖిల్ కెరీర్‌లో ఎంతోకాలం తర్వాత భారీ విజయాన్ని అందించిన చిత్రం 'లెనిన్'. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయాన్ని సంగీత దర్శకుడు థమన్ వెల్లడించారు. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... 'సినిమా కోసం ఓ స్పెషల్ సాంగ్‌ను ప్లాన్ చేశాం. కానీ అది కథనం ప్రవాహానికి సరిపోవడం లేదని మేకర్స్ భావించారు. షూటింగ్ ప్రారంభం కాకముందే ఆ పాటను పూర్తిగా తొలగించాలని నిర్ణయించారు. కథకు అవసరం లేని అంశాన్ని బలవంతంగా జోడిస్తే ప్రేక్షకుల నుంచి అనవసర విమర్శలు వచ్చే అవకాశం ఉందని భావించాం' అని తెలిపారు. ఆ పాట చిత్రీకరణకు ముందే ఇంటర్నల్ వాట్సాప్ గ్రూపుల్లో విస్తృతంగా షేర్ కావడం తనను నిరాశకు గురి చేసిందని థమన్ వెల్లడించారు. ఆ విషయం తెలిసిన తర్వాత తాను తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ ఆ గ్రూపుల నుంచి బయటకు వచ్చినట్లు తెలిపారు. సినిమా విడుదలకు ముందే ఇలాంటి విషయాలు బయటకు రావడం సరైన పద్ధతి కాదని ఆయన అభిప్రాయపడ్డారు. థమన్ వెల్లడించిన మరో విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ స్పెషల్ సాంగ్ కోసం మొదట పలువురు స్టార్ హీరోయిన్ల పేర్లను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. రష్మిక మందన్న, పూజా హెగ్డే, కయాదు లోహర్, ప్రీతి ముఖుందన్ పేర్లు పరిశీలనలోకి వచ్చినప్పటికీ... చివరికి ఆ పాటనే పూర్తిగా రద్దు చేయడంతో ఆ ఆలోచన అక్కడితో ముగిసిపోయిందని చెప్పారు.

# వెంకటేష్-త్రివిక్రమ్ 'ఆదర్శ కుటుంబం'

**జెన్‌జీ కూతురు పాత్రను పరిచయం చేసిన మేకర్స్**




విక్టరీ వెంకటేష్ దగ్గుబాటి, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం.47' నుంచి చిత్ర బృందం మరో ఆసక్తికర గ్లింప్స్‌ను విడుదల చేసింది. రోజుకో కొత్త వీడియోతో సినిమా ప్రచారాన్ని వేగవంతం చేస్తున్న మేకర్స్... తాజాగా ఈ చిత్రంలో వెంకటేష్ కూతురిగా, చిట్టిబాబు గారాలపట్టిగా నటిస్తున్న సంపూర్ణ (యువినా పార్థవి) పాత్రను పరిచయం చేశారు.

పరిచయమైన ప్రతి ఒక్కరితో ప్రేమలో పడే జెన్‌జీ కూతురి పాత్రలో సంపూర్ణ కనిపించబోతోంది. ఇక త్రివిక్రమ్ మార్క్ సంభాషణలు, వినోదా త్మక ఘట్టాలతో నిండిన ఈ వీడియో సోషల్ మీడియాలో సినీ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్న ఈ భారీ చిత్రంలో నారా రోహిత్, నివేతా పేతురాజ్, రావు రమేష్, వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని అక్టోబరు 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

## 'కాంతార' రిషబ్ శెట్టికి

# అంతర్జాతీయ గౌరవం!

**ఆస్ట్రేలియా 'IFFM 2026'లో 'లీడర్‌షిప్ ఇన్ సినిమా' అవార్డుకు ఎంపిక**



'కాంతార' చిత్రంతో దేశవ్యాప్తంగా విశేష గుర్తింపు తెచ్చుకున్న కన్నడ నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టిని అంతర్జాతీయ వేదికపై అరుదైన గౌరవం వరించింది. ఆస్ట్రేలియాలో జరిగే ప్రతిష్టాత్మక 'ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్' (IFFM) 2026 వేడుకల్లో ఆయనకు 'లీడర్‌షిప్ ఇన్ సినిమా' అవార్డు అందజేయనున్నట్టు నిర్వాహకులు ప్రకటించారు. ఆగస్టు 13న మెల్‌బోర్న్‌లో ఘనంగా నిర్వహించనున్న ఈ వేడుకకు రిషబ్ శెట్టి ముఖ్య అతిథిగా హాజరై ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, స్థానిక మూలాలను ప్రతిబింబించే కథలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడంలో రిషబ్ చూపిస్తున్న ప్రతిభకు గుర్తింపుగా ఐఎఫ్ఎఫ్ఎమ్ ఈ అవార్డుకు ఆయన్ను ఎంపిక చేసింది.

### సంస్కృతిని చాటడానికే నా ప్రాధాన్యం: రిషబ్ శెట్టి

ఈ అరుదైన పురస్కారం దక్కడంపై రిషబ్ శెట్టి హర్షం వ్యక్తం చేశారు. "ఈ అవార్డుకు ఎంపిక కావడాన్ని ఎంతో గర్వంగా భావిస్తున్నాను. మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చూపించడానికి నేను ఎప్పుడూ సినిమా కథలనే ప్రధాన మార్గంగా ఎంచుకుంటాను.

మన మూలాలకు సంబంధించిన కథలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు చేరడం నాకు ఎంతో సంతోషాన్నిస్తోంది. మెల్‌బోర్న్ వేడుకల్లో తోటి సినీ ప్రముఖులు, ప్రేక్షకులతో కలిసి పాల్గొనేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అన్నారు.

## వెండితెరపై 'శ్రీమద్భాగవతం'

# ఏడు భాగాలుగా భారీ ప్రాజెక్ట్




హిందూ సంస్కృతిలో అత్యంత పవిత్రమైన గ్రంథం 'భాగవత మహా పురాణం' త్వరలోనే వెండితెరపైకి రానుంది. గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ 'సాగర్ పిక్చర్స్ ఎంటర్టైన్మెంట్' ఈ భారీ ప్రాజెక్టును అధికారికంగా ప్రకటించింది. 'శ్రీమద్భాగవతం' పేరుతో లైవ్ యాక్షన్ ఫిల్మ్ సిరీస్‌గా ఈ పురాణగాథను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు సంస్థ వెల్లడించింది. శతాబ్దాలుగా వస్తున్న ఏడు రోజుల భాగవత పారాయణ సంప్రదాయం స్ఫూర్తిగా ఈ ఫిల్మ్ సిరీస్‌ను రూపొందిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు 'సప్త' అని నామకరణం చేశారు. మొత్తం ఏడు భాగాలుగా తెరకెక్కనున్న ఈ ఫ్రాంచైజీలో ప్రతీ భాగం ఒకదానికొకటి అనుసంధానమై సాగుతుందని నిర్మాణ సంస్థ తెలిపింది. ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి సంబంధించిన నటీనటులు, దర్శకుడు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని చిత్ర బృందం పేర్కొంది.